ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

23-9-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 234 పేజీలు : 10+4 వెల : 6.50

మహిళా కోటా బిల్లును వెంటనే అమలు చేయాలి: రాహుల్
ఉదయనిధి స్టాలిన్‌కు సుప్రీంకోర్టు నోటీసులు
5లో

# 70 మంది జాబితా రెడీ!

## కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీకి అందజేత



### వరుసగా మూడు రోజులపాటు స్క్రీనింగ్ కమిటీ కసరత్తు
### అక్టోబర్‌లో అభ్యర్థుల పేర్లు వెల్లడి
### రేవంత్, ఉత్తమ్ వాదనలతో వేడెక్కిన ఢిల్లీ 'వార్' రూమ్

**హైదరాబాద్, సెప్టెంబరు 22,ప్రభాతవార్త :** స్క్రీనింగ్ కమిటీ సమావేశంలోనే టికెట్ల వార్‌కు తెరలేచింది. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నల్లగొండ ఎంపి, మాజీ పిసిసి అధ్యక్షుడు ఉత్తమ్ మధ్య వాడివేడిగా చర్చ జరిగిందని కాంగ్రెస్ వర్గాలు చర్చించుకుంటున్నాయి. స్క్రీనింగ్ కమిటీ సమావేశం శుక్రవారం మూడోరోజు ఐదు గంటలపాటు న్యూఢిల్లీలో చైర్మన్ మురళీధరన్ అధ్యక్షతన సమావేశం అయింది. సుమారు 37 నుంచి 41 నియోజకవర్గాల్లో ఒకే అభ్యర్థిని ఏలాంటి వివాదాలు లేకుండా స్రీనింగ్ కమిటి అభ్యర్థులను ఎంపిక చేసింది. న్యూఢిల్లీ జిఆర్‌జి రోడ్డులోని పార్టీ వార్‌రూమ్‌లో దాదాపు 70 నియోజకవర్గాలో అభ్యర్థులపై స్పష్టత వచ్చిందని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. అక్టోబర్ తొలి వారంలో జాబితా విడుదల చేసే అవకాశం వుంది. ప్యారాచూట్‌తో ఇటీవల పార్టీలో ల్యాండ్ అయినవారి అభ్యర్థిత్వంపై వార్‌రూమ్ కాంగ్రెస్ అగ్రనాయకుల వైరుద్యాలతో వేడెక్కినట్లు తెలిసింది. ప్రతికూల వాతావర్ణంలో గత 9 ఏళ్లుగా పార్టీకోసం పనిచేసిన నాయకులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఉత్తమ్ కుమార్‌రెడ్డి అభిప్రాయం వ్యక్తీకరణ ≫2



శుక్రవారం న్యూఢిల్లీలో ప్రధాని నివాసానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆయనను సత్కరిస్తున్న మహిళలు

## కొత్త ప్రజాస్వామ్య వ్యవస్థకే మహిళాబిల్లు తెచ్చాం
### - ప్రధాని నరేంద్ర మోడీ
### పిఎంను అభినందించిన మహిళలు, ఎంపీలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 22:** మహిళా రిజర్వేషన్ బిల్లు సాధారణ బిల్లు కాదని, నవీనభారతావని కొత్త ప్రజాస్వామ్య వ్యవస్థ నిబద్ధతను స్పష్టంచేస్తోందని ప్రధానిమోడీ పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఉభయ సభల్లో ఆమోదంపొంది చట్టరూపంలోకి వస్తున్న తరుణంలో పార్లమెంటులోని మహిళా ఎంపిలందరూ ప్రధానిమోడీని కలిసి ధన్యవాదాలు తెలిపారు. బిజెపి మహిళామోర్చా ≫2

## టికెట్ల కోసం పోటాపోటీ



### ఢిల్లీలో మకాం వేసిన సీనియర్లు, జూనియర్లు

**హైదరాబాద్, సెప్టెంబరు 22,ప్రభాతవార్త :** కర్ణాటక తరహా ఎన్నికల వ్యూహంతో తెలంగాణలో అధికారంలోకి రావాలని చూస్తున్న కాంగ్రెస్‌కు అభ్యర్థుల ఎంపిక ఒక సవాల్‌గా మారింది. టికెట్ల కేటాయింపులో రాష్ట్రంలోని ప్రధాన నాయకులు ఎవరికి వారు తమవర్గం వారికి టికెట్లు ఇప్పించుకోవాలని ఢిల్లీలో పైరవీలు కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్‌లో ఇటీవల చేరిన మాజీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్క్రీనింగ్ కమిటీ సమావేశంకు ముందుగానే ముఖ్యనేతలతో సమావేశమై తుడి మేఘనారెడ్డికి వనపర్తి నియోజకవర్గం ఇవ్వాలని అంతే కాకుండా ఆరు నియోజకవర్గాలు తన వర్గం వారికే ఇవ్వాలని ప్రతిపాదించినట్లు తెలిసింది. కాంగ్రెస్ టికెట్ల వ్యవహారంలో ఎవరి వర్గం పైచేయి అయినా కాంగ్రెస్ మాత్రం సేఫ్టీవాల్వు లేని ప్రెషర్ కుక్కర్‌గా మారే అవకాశం వుంది. టికెట్లు ఆశించి భంగపడిన నాయకులు ఎన్నికల్లో పార్టీ గెలుపుకు ఏమేరకు సహకరిస్తారనే సందేహం నెలకొంది. తెలంగాణ వ్యాప్తంగా సుమారు 67 నియోజకవర్గాల్లో టికెట్టు కోసం తీవ్ర పోటీ నెలకొంది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల కమిటీ 25 నియోజకవర్గాలలో ఇద్దరిపేర్లను 50 నియోజకవర్గాలలో ముగ్గురు పేర్లను, 10 నియోజకవర్గాలో నలుగురుపేర్లను మురళీధరన్ చైర్మన్‌గావున్న స్క్రీనింగ్‌కమిటీకి సూచించారు. కామారెడ్డి ≫2

# సిఐడి కస్టడీకి చంద్రబాబు

### నేడు, రేపు ప్రశ్నించనున్న అధికారులు
### రాజమండ్రి సెంట్రల్ జైలులోనే విచారణ
### ఫోటోలు, వీడియోలు విడుదల చేయొద్దు
### సీల్డ్ కవర్‌లో నివేదిక ఇవ్వాలని ఆదేశం
### రిమాండ్ రెండు రోజులు పొడిగింపు

**విజయవాడ,సెప్టెంబరు22, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం కేసులో నేరారోపణ ఎదుర్కొంటున్న చంద్రబాబుకు ఎసిబి కోర్టు రెండు రోజుల సిఐడి కస్టడీ అనుమతిని ఇస్తూ తీర్పు చెప్పింది. నిబంధనలకు లోబడి ఆయనను రేపు, ఎల్లుండి కస్టడీకి తీసుకుని విచారించాలని ఎసిబి కోర్టు స్పష్టం చేసింది. చంద్రబాబు న్యాయవాది, సిఐడి న్యాయవాది విచారణలో ఉండాలని ఎసిబి న్యాయమూర్తి వెల్లడించారు. కేవలం రెండు రోజుల పాటు చంద్రబాబు కోర్టు ఆదేశాలకు అనుగుణంగా విచారించాలని ఆదేశించింది. ఆయనను అయిదు రోజులు కస్టడీ అప్పగించాలని సిఐడి కస్టడీ పిటిషన్‌లో కోరింది. రాజమండ్రి సెంట్రల్ జైలులోనే విచారించాలని ఎసిబి న్యాయమూర్తి ఆదేశించారు. విచారణ ఫోటోలుగాని, వీడియోలుగాని బయటకు రాకూడదని హెచ్చరించారు. విచారణంశాలను సీల్డు కవర్‌లో అప్పగించాలనిన్యాయమూర్తి ఆదేశించారు. తొలుత చంద్రబాబును సిఐడి కస్టడీకి అనుమతించిన న్యాయమూర్తి ఆయనను ఎక్కడ విచారిస్తారని ప్రశ్నించారు. ఆయన ప్రస్తుతమున్న జైలులో విచారిస్తామని సిఐడి అధికారులు తెలిపారు. సిఐడి అధికారుల వివరాలు తనకు ≫7





## క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు

### తనను కస్టడీకి అనుమతించవద్దని కోరిన బాబు

**విజయవాడ,సెప్టెంబరు22, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి విపక్షనేత చంద్రబాబుకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో చుక్కెదురయింది. ఆయన స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసింది. ఈ కేసునపై శుక్రవారం హైకోర్టు ధర్మాసనం న్యాయమూర్తి క్వాష్ పిటిషన్ డిస్మిస్డ్ అంటూ ప్రకటించారు. తన ఆసనం నుంచి లేచి వెళ్లిపోయారు. ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కేసులో చంద్రబాబు నాయుడుపై సిఐడి ఇటీవల కేసు నమోదు చేసింది. ఆయనకు విజయవాడ ఎసిబికోర్టు న్యాయమూర్తి 14రోజుల రిమాండ్ విధించారు. ≫2



శుక్రవారం రాజయ్య, కడియం

## చేతులు కలిపిన రాజయ్య, కడియం

### ఫలించిన కెటిఆర్ మంత్రాంగం!

**జనగామ, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండగా రాజకీయ సమీకరణలు మారుతూ ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికే అధికార బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థుల జాబితాను ప్రకటించి సిఎం కెసిఆర్ తొలివిడత అభ్యర్థుల జాబితాను విడుదలచేశారు. దీంతో కొన్నిచోట్ల సిట్టింగ్‌లకు అవకాశం లేకపో ≫2



## బిఆర్ఎస్‌కు మైనంపల్లి గుడ్‌బై

### నేడో, రేపో కాంగ్రెస్‌లో చేరిక!

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 22:** మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు బిఆర్‌ఎస్‌కు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఏ పార్టీలో చేరేది త్వరలో ప్రకటిస్తానని వెల్లడించారు. ఈ మేరకు తన రాజీనామా పత్రాన్ని పార్టీ అధిష్ఠానానికి పంపించారు. కొద్ది రోజులుగా అధిష్ఠానంపై మైనంపల్లి అలకబూనారు. మల్కాజిగిరి అసెంబ్లీ స్థానం అభ్యర్థిగా హన్మంతరావును ఇప్పటికే బిఆర్‌ఎస్ ప్రకటించింది. మల్కాజిగిరి సీటు తనకు కేటాయించడంతో పాటు మెదక్ నుంచి తన కుమారుడికి టికెట్ ఇవ్వాలని, లేకుంటే స్వతంత్ర్య అభ్యర్థులుగా పోటీ చేస్తామని హన్మంతరావు ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో పాటు పార్టీలో, ప్రభుత్వంలో కీలకంగా ఉన్న మంత్రి హరీశ్‌రావుపైనా ఆయన తీవ్ర విమర్శలు చేశారు. సిఎం కెసిఆర్ అభ్యర్థులజాబితా ప్రకటించడానికి కొద్ది సమయానికి ఈపరిణా ≫2

# మరో 'వందే భారత్'

### కేంద్ర ప్రభుత్వం వినాయక నవరాత్రి కానుక
### కాచిగూడ నుంచి యశ్వంత్‌పూర్‌కు రేపు ప్రారంభం
### వర్చువల్‌గా జెండా ఊపనున్న ప్రధాని మోడీ

**హైదరాబాద్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం మరో శుభవార్త అందించిందని, దేశంలో ఏ రాష్ట్రానికి లేనంతగా, తెలంగాణ నుంచి మూడో వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభించబోతుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఇప్పటికే సంక్రాంతి కానుకగా సికింద్రాబాద్-విశాఖపట్టణం వందేభారత్ రైలు, ఉగాది కానుకగా సికింద్రాబాద్ - తిరుపతి వందేభారత్ రైలును ప్రారంభించగా, ఇప్పుడు వినాయక నవరాత్రుల కానుకగా కాచిగూడ-బెంగుళూరు వందేభారత్ రైలు ప్రారంభించనున్నారు. 24వ తేదిన కాచిగూడ - యశ్వంతపూర్ మద్య వందేభారత్ రైలు పరుగులు పెట్టనుంది. మొదటి రోజు ఆదివారం మధ్యాహ్నం 12.30గంటలకు కాచిగూడలో ఈ రైలు ప్రారంభోత్సవ కార్యక్రమం జరగనుంది. ఈ రైలును ఢిల్లీ నుంచి ప్రధానమంత్రి నరేంద్రమోడి వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. గవర్నర్ తమిళి సై సౌందర్‌రాజన్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డలు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.



ప్రతిరోజు అంటే బుధవారం మినహా కాచిగూడ నుంచి ఉదయం 5.30 గంటలకు బయలుదేరుతుంది. మహబుబ్‌నగర్, కర్నూల్‌సిటీ, అనంతపూర్ స్టేషన్‌లలోఆగుతూ, యశ్వంతాపూర్‌కు మధ్యాహ్యం 2.15 గంటలకు చేరుకుంటుంది. మధ్యాహ్నం 3గంటలకు యశ్వంతాపూర్ నుంచి బయలుదేరి అనంతపూర్, కర్నూల్, మహబూబ్‌నగర్ స్టేషన్‌లలో ఆగుతూ రాత్రి11.15గంటలకు కాచిగూడాకు చేరకుంటుంది. ఆదివారం ఒక్క రోజు మధ్యాహ్నం 12.30గంటలకు బయలుదేరుతుంది. 12 జిల్లాల నుంచి ఈ రైలు ప్రయాణిస్తుండగా, సగటు వేగం గంటలకు 71.74 కిలోమీటర్లు, గతంలో 11.20గంటల సమయం పడుతుందని, ఈరైలులో 8.30గంటల సమయంమాత్రం పడుతుంది.




శుక్రవారం న్యూఢిల్లీలో అమిత్‌షా, నడ్డాతో భేటీ అయిన కుమారస్వామి

## ఎన్డీఏ కూటమిలోకి జెడిఎస్

### అమిత్‌షాను కలిసి చర్చలు జరిపిన కుమారస్వామి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 22:** కర్ణాటక రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎన్డీయే కూటమిలో జెడిఎస్ పార్టీ చేరింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డాలతో ఈ రోజు ఢిల్లీలో జెడిఎస్ అగ్రనేత, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి భేటీ అయ్యారు. వీరి సమావేశం ముగియగానే ఎన్డీయేలో చేరినట్లు కుమారస్వామి ప్రకటించారు. పార్లమెంటు ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న తరుణంలో ఎన్డీయేలో జెడిఎస్ ≫2





శుక్రవారం న్యూఢిల్లీలో 'నారీశక్తి వందన్' కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మోదీ. చిత్రంలో కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, స్మృతి ఇరాని

# 70 మంది జాబితా రెడీ!

>> చేసినట్లు తెలిసింది. ఇదిలా వుంటే ఢిల్లీలో కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ దాదాపు 60శాతం వరకు ఏకాభిప్రాయంతో అభ్యర్థులను ఖరారుచేసినట్లు ప్రకటించింది. ఈ జాబితాను కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీకి పంపిస్తామని మురళీధరన్ తెలిపారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మధుయాష్కీ బిసిలకు కేటాయించే టికెట్ల విషయం స్క్రీనింగ్ కమిటీ వేదికపై చర్చిస్తారు. 34 సీట్లను బిసిలకు కేటాయించాలని మధుయాష్కీగౌడ్ వెంకటరెడ్డి ఇద్దరు స్క్రీనింగ్ కమిటీలో పట్టుబట్టారు. సర్వేలు అభ్యర్థుల బలాబలాలు ప్రత్యర్థి అభ్యర్థులను పరిగణలోకి తీసుకొని బిఫారం ఇచ్చే వారిని నిర్ణయిస్తామని స్క్రీనింగ్ కమిటీ తన అభిప్రాయం ఖరాఖండిగా వెల్లడించింది. పార్టీ ఎన్నికల కమిటీకి కూలంకషంగా నివేదిక ఇస్తామని వారికి నిర్ణయంలో ఏలాంటి ఇబ్బంది కలుగకుండా పారదర్శకంగానే నివేదిస్తామని స్క్రీనింగ్ కమిటీ స్పష్టం చేసింది. బిసిలకు 14 సీట్లు కేటాయించేలా ఏకాభిప్రాయంకు స్క్రీనింగ్ కమిటీ వచ్చింది. ఆదిలాబాద్ నుంచి బస్సుయాత్ర చేపట్టి సోనియాగాంధీ ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లడానికి ప్రయత్నాలు చేయడం దానికి తగిని విధంగా రూట్ మ్యాప్ చేయడం కూడా ఆవేదికపై చర్చజరిగింది. స్క్రీనింగ్ కమిటీ ఛైర్మన్ మురళీధరన్ తోపాటుగా తెలంగాణ ముఖ్య నాయకులు కూడా హాజరైనారు.సామాజిక సమీకరణాలు అభ్యర్థి ఆర్థిక పరిపుష్టి, రాజకీయ అంశాలతో వడపోత చేశామని స్క్రీనింగ్ కమిటీ పేర్కొంది.




న్యూఢిల్లీలో శుక్రవారం కేంద్రీయ భండార్ అధికారులకు శిక్షణ కార్యక్రమం ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి జితేంద్ర సింగ్

# టికెట్ల కోసం పోటాపోటీ

>>జిల్లా కాంగ్రెస్ పార్టీలో ఎల్లారెడ్డి, బాన్సువాడ,జుక్కల్ నియోజకవర్గాల నుంచి బి ఫారం పొందడానికి ముగ్గురేసి బలమైన అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఇప్పటికే పూర్వాశ్రమాల బలుమార్పు క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వహించి పొత్తాపికాల సమగ్ర సమాచారం సేకరించారు. నల్లగొండ జిల్లాలో 12 నియోజకవర్గాలు వుంటే 130 మంది దరఖాస్తులు చేసుకున్నారు. సర్వే చేసిన అనంతరం ఇద్దరు, ముగ్గురు సభ్యులతో జాబితాను తయారించారు. స్క్రీనింగ్ కమిటీ సభ్యుడిగా వెంకటరెడ్డిని నియమించడంతో ఆయనను నమ్ముకున్న బీర్ల అయిలయ్యకు ఆలేరు, బత్తుల లక్ష్మారెడ్డికి మిర్యాలగూడ, జిట్టా బాలకృష్ణకు భువనగిరి, వేముల శ్రీధర్కు టికెట్టు వస్తే సీనియర్ నేత జానారెడ్డితో సహ ఇతర నాయకులు కాంగ్రెస్ గెలుపుకు ఏ మాత్రం సహకరిస్తారని అనిశ్చితి కాంగ్రెస్ నాయకుల్లో నెలకొంది. జానారెడ్డి కుటుంబంకు రెండు టికెట్లు ఇవ్వడానికి కాంగ్రెస్ సుముఖత వ్యక్తం చేసిందని ప్రచారం జరుగుతుండటంతో బత్తుల లక్ష్మారెడ్డి మిర్యాలగూడలో కాంగ్రెస్‌కు సహకరిస్తాడా అనే ప్రశ్న తలెత్తుతోంది. నల్లగొండ నియోజకవర్గం నుంచి రాష్ట్ర స్క్రీనింగ్ కమిటీ ఎక్స్ అఫీషియో సభ్యుడిగా భువనగిరి ఎంపి వెంకటరెడ్డి, కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీలో నల్లగొండ ఎంపి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఉండటంతో సీట్ల కేటాయింపులో వారివారి వర్గాలదే పై చేయి జరిగేలా వ్యూహప్రతివ్యూహాలు చేసుకుంటుడటంతో నల్లగొండ కాంగ్రెస్ సేఫ్టీవాల్వ్ లేని ప్రెషర్ కుక్కర్‌లా మారింది. మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్ సానుకూల వాతావర్ణం చూసి అనేక మంది పార్టీలోకి వచ్చారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 14 నియోజకవర్గాలు వుండగా ఇక్కడ అభ్యర్థుల ఎంపిక సవాల్‌గా మారింది. ఇతరపార్టీల నుంచి ఇక్కడ రోజుకొకరు కాంగ్రెస్‌లో చేరుతుండటంతో పాతవారి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. కొడంగల్‌లో పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పోటీలో వుంటారు. అలంపూర్‌లో ఏఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్ పోటీ చేస్తారు. మహబూబ్‌నగర్‌లో ఏడుగురు పోటీ పడుతున్నారు. తాజాగా బిజెపి నుంచి వచ్చిన ఎన్నం శ్రీనివాసరెడ్డి, సీనియర్ న్యాయవాది వెంకటేశ్ పార్టీలో చేరారు, మాజీ డిసిసి అధ్యక్షుడు ఒబేదుల్ల కోత్వాల్ మహబూబ్‌నగర్ టికెట్టు ఆశిస్తున్నారు. దేవరకద్రలో నలుగురి మధ్య తీవ్ర పోటీ వుంది. ఇక్కడ మధుసూదన్‌రెడ్డి, ప్రదీప్‌కుమార్‌గౌడ్, కొండా ప్రశాంతరెడ్డి, కొత్త అర్వింద్‌కుమార్‌రెడ్డి జడ్చర్లలో ఐదుగురు దరఖాస్తు చేసుకోగా మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్,అనిరుద్ద్‌రెడ్డి మధ్యపోటీ వుంది. నారాయణపేట నుంచి ఆరుగురు బిఫారం ఆశిస్తున్నారు.మాజీ డిసిసి అధ్యక్షుడు కుంభం శివకుమార్‌రెడ్డి, హార్షవర్ధన్‌రెడ్డ సుగప్ప మధ్య తీవ్రంగా పోటీ వుంది. అయితే ఎర్రశేఖర్‌ను నారాయణపేట నుంచి నిలపడానికి అదిష్ఠానం యోచిస్తున్నదని ప్రచారం జరగుతుంది. ఈ ముగ్గురు టికెట్టు ఆశించి భంగపడి ఆయనకు సహకరిస్తారా అనేది అనుమానం.మక్తల్‌లో ఏడుగురు దరఖాస్తు చేసుకున్నారు.కొత్తకోట సీతాదయకర్‌రెడ్డి తాజాగా కాంగ్రెస్‌లో చేరి ఆ సీటు తన కుమారుడికి ఇవ్వాలని పట్టుపడుతున్నారు. వనపర్తిలో చిన్నారెడ్డి శివసేనారెడ్డిలు పోటీ పడుతున్నారు. ఈ ఇద్దరికి కాకుండా జూపల్లి వెంట వచ్చిన మేఘారెడ్డికి టికెట్టు ఇస్తే వారు సహకరిస్తారా అని అంతా ఆసక్తిగా చూస్తున్నారు. నాగర్‌కర్నూల్ నుంచి పది మంది దరఖాస్తు చేసుకున్నారు.నాగం జనార్ధన్‌రెడ్డి ఆయన కుమారుడు శశిధర్‌రెడ్డి కోసం పట్టుపడుతున్నారు. నాగం జనార్ధన్‌రెడ్డి ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్‌రెడ్డి మధ్య టికెట్టుకోసం టగ్‌ఆఫ్‌వార్ జరుగుతోన్నది. ఆయన కూడా కొడుకు కోసం ప్రయత్నం చేస్తున్నారు. షాద్‌నగర్‌లో నలుగురు అభ్యర్థులు బిఫారం ఆశిస్తున్నారు. శంకర్ శ్రీనివాస్ మధ్య పోటీ వుంది. కొల్లాపూర్‌లో జూపల్లి కృష్ణారావు, జగదీశ్వర్‌రావు మధ్య తీవ్రంగా పోటీ వుంది. కల్వకుర్తిలో చల్లావంశీధర్‌రెడ్డితో పాటు ఇటీవలే పార్టీలో చేరిన సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి మధ్య టికెట్ వార్ నడుస్తున్నది. అచ్చంపేటలో ఐదుగురు దరఖాస్తుచేసుకోగా మాజీ ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణకు దక్కే అవకాశం వుంది. గద్వాలలో సీనియర్ నాయకులకు ఇటీవల పార్టీలో చేరిన సరితకు మధ్యహోరాహోరి పోరు నడుస్తున్నది.మహబూబ్‌నగర్ జిల్లాలో పాతనాయకులకు కొత్తగా పార్టీలో చేరినవారి మధ్య తీవ్రమైన వైరుద్యాలు నెలకొన్నాయి. ఆదిలాబాద్ కాంగ్రెస్‌లో వలసలు మరింత ఇబ్బంది పెడుతున్నాయి. ఆసిఫాబాద్ నియోజకవర్గంలో అజ్మీరా శ్యాంమ్‌నాక్, మర్సుకోల సరస్వతి, రాథోడ్ గణేష్ మధ్య తీవ్రంగా పోటీ వుంది.కొత్తగా పార్టీలో చేరిన అజ్మీరా శ్యాంనాయక్ పట్ల పాత కాంగ్రెస్ నాయకులు తమలో ఇముడ్చుకోలేక పోతున్నారు. సిర్పూర్ కాగజ్‌నగర్ నియోజకవర్గంలో కృష్ణారెడ్డి రావి శ్రీనివాస్‌ల మధ్య పోటీ వుంది. ఖానాపూర్ పాత కాంగ్రెస్ నాయకులు కొత్తవారి విషయంలో తగ్గేదేలే అన్నట్లు మొండిగా వున్నారు.గ్రామాల్లో సర్వే బృందాలు తిరుగుతున్నా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోఎవరికి వారు తామే ఆధిక్యం ప్రదర్శించుకొని టికెట్టు పట్టుకోవాలని చూస్తున్నారు.ఖమ్మం జిల్లాలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరు నియోజకవర్గాలు తనతో కాంగ్రెస్‌లో చేరినవారికి ఇవ్వాలని స్క్రీనింగ్ కమిటీ ముందు ప్రతిపాదన బలంగా పెట్టారు. ఖమ్మం, పాలేరు, సత్తుపల్లి, కొత్తగూడెం, అశ్వారావుపేట, పినపాక అదే విధంగా వనపర్తి మేఘారెడ్డికి ఇవ్వాలని ప్రతిపాదించారు. మాజీ ఎంపిలు పొన్నం ప్రభాకర్, మధుయాష్కీ గౌడ్‌లు ఎమ్మెల్యేలుగా పోటీ చేయాలనుకోవడంతో ఆ రెండు నియోజకవర్గాల్లో ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ రెండు ధృవాలుగా చీలిపోయింది. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలో టికెట్లు ఆశించే ఇరువర్గాలు వీధుల్లో బలప్రదర్శనకు తోపులాటకు దిగుతున్నారు.

2014లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపాలైన మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి స్థానికుడైన నన్ను కాదని కరీంనగర్ స్థానికుడికి ఎలా ఇస్తారనే ప్రశ్నను అధిష్ఠానంకు సంధిస్తున్నారు. ప్రవీణ్‌రెడ్డి ఇప్పటికే ఆయన ఇలాఖాలో ప్రచారంతో గోడలన్నింటిని నింపేసినాడు. హుస్నాబాద్ ఎమ్మెల్యేగా ఆ ప్రాంత అభివృద్ధికి పనిచేసిన అనుభవం వున్న ఆయన గత ఎన్నికల్లో 62వేల ఓట్లు పొంది టిఆర్‌ఎస్ అభ్యర్థి ఒడితెల సతీష్‌పై ఓటమిపాలైనారు. 2019లో కరీంనగర్ ఎంపిగా పోటీ చేసి ఓడిపోయిన పొన్నంప్రభాకర్ ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థికంటే అధికంగా ఓట్లు పొందారు. అందుకే ఈసారి ఎలాగైనా హుస్నాబాద్ నుంచి పోటీ చేయాలనే సంకల్పంతో ఆయన వున్నారు. హుస్నాబాద్ ఇద్దరు అభ్యర్థులకు కాకుండా పొత్తులో భాగంగా సిపిఐకి ఇచ్చే అవకాశం కూడా వుందని ప్రచారం జరుగుతున్నది. ఇక్కడ నుంచి పొత్తులో భాగంగా చాడావెంకటరెడ్డి (సిపిఐ) అవకాశం ఇస్తే గొడవే ఇక ఉండదు. ఎల్‌బినగర్‌లో మధుయాష్కీ పోటీ చేయాలను కోవడం కూడా వివాదం రాజేసింది. మల్‌రెడ్డి రాంరెడ్డి టికెట్టు వదులు కోవడానికి ససేమిరా అంటున్నారు. స్క్రీనింగ్ కమిటీ గాంధీ భవన్‌కు చేరుకున్న రోజునే మధుయాష్కీకి వ్యతిరేకంగా పోస్టర్లు వేశారు. మల్కాజిగిరిలో నందికంటి శ్రీధర్ గత ఐదు సంవత్సరాలుగా ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కోసం క్షేత్రస్థాయిలో పనిచేస్తూ వస్తున్నారు. బిఆర్‌ఎస్ నుంచి ప్యారాచూట్‌లాండింగ్ అయ్యే మైనంపాటి హనుమంతరావుకు ఇవ్వాలనే సంకల్పంతో కాంగ్రెస్ అగ్రనాయకత్వం వుండటంతో ఆయన అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. జూబ్లి హిల్స్ నియోజకవర్గం కోసం అటు అజరుద్దీన్ ఇటు మాజీ మంత్రి పి జనార్ధన్‌రెడ్డి కొడుకు విష్ణువర్ధన్‌రెడ్డి, అమేర్‌జావిద్‌లు పోటీ పడుతున్నారు. టికెట్లు పొందిన వారికి టికెట్టు ఆశించి భంగపడినవారు సహకారం అందిచేందుకు అదిష్ఠానం ఏమేరకు వారిని బుజ్జగిస్తుందో వేచి చూడాలి.

# కొట్టివేసిన హైకోర్టు

>> దీంతో చంద్రబాబ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేసారు. ఏపీహైకోర్టులో వాదనలు మూడు రోజుల కితం జరిగాయి.ఈ కేసులో దాదాపు అయిదుగంటల పాటు వాదనలు కొనసాగాయి.ఇరు పక్షాల వాదనలు విన్న అనంతరం తీర్పును రిజర్వు చేసినట్లు ఉన్నత న్యాయస్థానం ప్రకటించింది. రెండు రోజుల్లో తీర్పు వెల్లడించనున్నట్లు తెలిపింది.ఈ కేసులో ఇరుపక్షాల తరుపున ఐదుగురు న్యాయవాదులు వాదనలు వినిపించారు.అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఏ అసలు ఈ కేసులో అవకతవకలు జరిగిందనడానికి ఆధారాలు ఎక్కడ, డబ్బులు పోయాయని సిఐడి ఆరోపించిందని,అదే నిజమైతే డబ్బు ఎక్కడికి వెళ్ళిందో ఆధారాలు చూపకపోవడం నైపుణ్య కేంద్రాలు ఇప్పటికి తెరిచే ఉండటం.వాటిలో యువతకు శిక్షణ సైతం కొనసాగుతున్న పరిస్థితులను చంద్రబాబు తరపు న్యాయవాదులు కోర్టుకు వివరించారు.రాజకీయ కోణంలో కుట్రపూరితంగా ఈకేసులో చంద్రబాబును ఇరికించారని హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు.ఈ కేసులో ఫిర్యాదే ఓ అభూత కల్పని అని,ఎఫ్ఐఆర్ చట్టవిరుద్ధంగా ఉందంటూ చంద్రబాబు తరపు న్యాయవాదులు హరీశ్‌సాల్వే,సిద్దార్‌లూద్రా హైకోర్టు ధర్మాసనం ముందు తమ వాదనలు వినిపించారు. సిఐడి తరపున వర్చువల్‌గా సుప్రీంకోర్టు న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు విన్పించారు. పక్కా నిందితునిగా చంద్రబాబు స్కిల్ స్కామ్‌లో ఉన్నారని ముకుల్ హైకోర్టుకు వివరించారు. ఆయన క్వాష్ పిటిషన్‌కు అనర్హుడన్నారు.ఎఫ్ఐఆర్ వేసిన వెంటనే చంద్రబాబును అరెస్ట్ చేయలేదు.రెండేళ్లు అన్ని సాక్ష్యాలు సేకరించాకే అరెస్ట్ చేసారని తెలిపారు.పోలీసులకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చి చంద్రబాబు క్వాష్ పిటిషన్ కొట్టివేయలని ముకుల్ రోహిత్గీ విధించారు. సెక్షన్319 ప్రకారం చార్జీషీట్లు ఎన్ని అయినా వేయవచ్చునన్నారు. అన్ని బోగస్ కంపెనీలు కలిపి ప్రజాధనాన్ని లూటీ చేసాయన్నారు.ఫోరెన్సిక్ ఆడిట్ ద్వారా నిధులు దుర్వినియోగం జరిగిందని వాదించారు.ఈ డీల్‌కు ఆమోదం లేదని హైకోర్టు దృష్టికి తీసుకుని వెళ్లారు.చంద్రబాబు పథకం ప్రకారమే తన అనుచరులతో కలిసి బోగస్ కంపెనీల పేరుతో రూ.371 కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్నారని సిఐడి న్యాయవాదులు హైకోర్టుకు వివరించారు.ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది. ఈ పిటిషన్‌పై హైకోర్టు నేడు తీర్పు చెప్పింది, చంద్రబాబు క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసింది.ఈ కేసులో సిఐడి వాదనలు హైకోర్టు ఏకీభవించింది. చంద్రబాబు హైకోర్టులో క్వాష్ పిటిషన్‌లో ప్రతికూల తీర్పు వచ్చిన నేపథ్యంలో ఆయన తరపు న్యాయవాదులు సుప్రీం కోర్టును ఆశ్రయించే దిశలో సమాలోచనలు చేస్తున్నారు.

# ఎన్డీఏ కూటమిలోకి జెడిఎస్

>> చేరడంతో కర్ణాటక రాజకీయాలు ఏ విధంగా మారబోతాయో అనే ఆసక్తి నెలకొంది. అయితే సీట్ల షేరింగ్‌కు సంబంధించి మాత్రం ఎలాంటి వివరాలు వెల్లడి కాలేదు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా నడ్డా స్పందిస్తూ ఎన్డీయేలో భాగస్వామి కావాలని జెడిఎస్ నిర్ణయించుకోవడం సంతోషకరమని చెప్పారు. వారిని ఎన్డీయే కూటమిలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నామని అన్నారు. న్యూ ఇండియా, స్ట్రాంగ్ ఇండియా అనే ప్రధాని మోడీవిజన్‌ను ఈ చేరిక మరింత బలోపేతం చేస్తుందని అన్నారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:22/09/23

DAY - SINGAM SERIES Dr No:205
1st Prize Rs.100000/- 639214
2nd Prize Rs.7000/- 68297
3rd Prize Rs.3500/-
01540 21655 30844 34686 51295
67099 68814 75942 82702 87022
4th Prize Rs.200/-
0059 1180 1356 3306 3364 3654 6285
6353 7392 9243
5th Prize Rs.100/-
0341 1378 1455 1960 3489 3574 5292
7772 8042 9912
6th Prize Rs.50/-
0229 0980 1955 3389 4997 6421 8324
0329 0985 1967 3396 5120 6542 8615
0335 1036 2188 3576 5182 6691 8631
0397 1062 2215 3597 5330 6781 8797
0435 1097 2256 3964 5488 6862 8854
0461 1112 2323 3985 5576 6947 8878
0473 1199 2436 4018 5622 6954 9164
0535 1329 2589 4225 5671 7292 9495
0546 1417 2698 4242 5690 7394 9597
0638 1619 2821 4405 5700 7522 9782
0674 1626 2826 4499 5727 7637
0757 1671 2847 4524 5793 7748
0796 1678 2987 4613 5826 8038
0835 1719 3126 4685 6048 8142
0908 1862 3343 4814 6273 8188

DAY - KUIL SERIES Dr No:205
1st Prize Rs.100000/- 452300
2nd Prize Rs.7000/- 11468
3rd Prize Rs.3500/-
10754 12459 13978 52322 56061
58752 70787 76094 89582 99966
4th Prize Rs.200/-
0334 2920 4074 4082 4881 5369 5385
5393 5411 8181
5th Prize Rs.100/-
0146 0208 1241 3023 3891 4287 5545
8165 8857 9580
6th Prize Rs.50/-
0085 1357 2641 4285 5475 7446 9111
0302 1437 2713 4336 5544 7526 9143
0341 1464 3101 4388 5791 7529 9381
0468 1619 3204 4389 5901 7587 9541
0494 1627 3378 4641 6179 7729 9614
0575 1688 3493 4675 6230 7775 9726
0717 1706 3577 4760 6514 7785 9729
0756 1713 3612 4956 6534 7978 9931
0792 1789 3682 4984 6688 8034 9971
1160 2116 3899 5004 6777 8311 9975
1196 2154 3910 5048 6930 8336
1211 2317 4033 5307 6940 8473
1236 2396 4106 5322 7031 8893
1276 2406 4146 5436 7164 8908
1292 2530 4244 5464 7203 8918

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:22/09/23

DAY - ROSA SERIES Dr No:205
1st Prize Rs.100000/- 743125
2nd Prize Rs.7000/- 62466
3rd Prize Rs.3500/-
26784 31114 42309 53982 60779
61936 68537 77788 89383 89403
4th Prize Rs.200/-
1165 1660 2474 3664 4007 7566 8047
8335 8784 9072
5th Prize Rs.100/-
2091 2829 3465 4093 5152 5179 5770
6726 6894 8082
6th Prize Rs.50/-
0062 1396 2463 3958 5437 7110 9120
0073 1431 2794 3971 5698 7390 9172
0085 1601 2802 4052 5718 7589 9395
0205 1643 2857 4072 5745 7806 9404
0247 1683 3028 4123 5764 7995 9511
0331 1768 3083 4218 5946 8057 9538
0402 1830 3103 4441 6003 8089 9546
0682 1835 3120 4627 6034 8108 9746
0752 1924 3480 4786 6055 8349 9936
0788 1927 3536 5060 6164 8569 9941
0941 1931 3561 5177 6870 8586
1168 2188 3637 5250 6871 8822
1170 2251 3659 5384 6875 8836
1289 2267 3716 5393 7025 8938
1301 2446 3830 5421 7070 9036

DAY - DEAR SERIES Dr No:205
1st Prize Rs.100000/- 893656
2nd Prize Rs.7000/- 49600
3rd Prize Rs.3500/-
13672 23369 41873 43413 44401
47018 58306 59104 73643 93841
4th Prize Rs.200/-
2749 3537 5002 5443 6202 6492 7476
7904 8633 8718
5th Prize Rs.100/-
0804 2613 3615 3952 4003 7212 7584
8510 9264 9733
6th Prize Rs.50/-
0056 1774 3524 4676 6215 7722 9336
0303 1985 3635 4696 6270 7726 9677
0319 2076 3640 4787 6327 7965 9683
0330 2146 3719 4859 6499 8118 9698
0579 2151 3778 4948 6619 8198 9747
0669 2258 3782 4988 6932 8271 9786
0706 2309 3957 5109 7006 8552 9809
0904 2344 3966 5213 7031 8585 9836
0941 2376 4145 5389 7109 8646 9846
0975 2628 4190 5659 7126 8798 9921
1256 3017 4214 5738 7157 8810
1339 3276 4255 5781 7188 8860
1449 3285 4429 5839 7210 9049
1458 3289 4448 5881 7330 9079
1724 3388 4509 6035 7713 9176

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:22/09/23

DAY - THANGAM SERIES Dr No:205
1st Prize Rs.100000/- 795403
2nd Prize Rs.7000/- 12286
3rd Prize Rs.3500/-
10528 27264 29576 30389 47904
76286 78997 82578 84533 90521
4th Prize Rs.200/-
0126 1061 2618 2757 5737 7095 7315
7718 8193 9523
5th Prize Rs.100/-
3260 3491 3734 4179 4254 4965 5233
6073 7355 8158
6th Prize Rs.50/-
0063 1643 2765 4285 5820 7652 8742
0226 1645 2816 4391 6308 7689 8793
0266 1676 2909 4499 6319 7799 8830
0308 1711 2947 4564 6345 7838 8966
0343 1729 3174 4762 6348 7991 9242
0390 1965 3254 4967 6612 7999 9467
0830 2006 3267 5011 6961 8040 9476
1084 2040 3333 5210 7193 8111 9479
1116 2172 3353 5252 7283 8192 9705
1161 2259 3370 5375 7334 8291 9925
1308 2266 3688 5439 7431 8294
1351 2292 4025 5448 7516 8318
1568 2313 4085 5623 7524 8532
1588 2385 4239 5689 7621 8569
1620 2698 4243 5769 7650 8673

DAY - VAIRAM SERIES Dr No:64
1st Prize Rs.50000/- 218182
2nd Prize Rs.7000/- 52324
3rd Prize Rs.3500/-
11268 24547 24938 33014 48078
63761 71502 83714 89946 92932
4th Prize Rs.200/-
0108 0186 2072 2110 2131 3580 3979
7310 8808 9907
5th Prize Rs.100/-
0953 3007 3104 3508 4123 5580 6226
8400 8629 8702
6th Prize Rs.50/-
0129 1493 2964 4613 6052 7465 8941
0284 1557 3002 4649 6071 7554 9080
0294 1558 3095 4719 6119 7676 9108
0309 1648 3230 4720 6249 7694 9174
0607 1735 3651 4997 6403 7732 9198
0648 1867 3708 5175 6423 7859 9280
0652 1944 3816 5219 6610 7890 9298
0686 2103 4059 5235 6657 7894 9332
0920 2209 4068 5390 6792 7968 9511
0988 2300 4167 5439 6922 8200 9678
1059 2507 4206 5662 7064 8259
1264 2635 4220 5669 7069 8305
1309 2690 4245 5868 7130 8701
1322 2746 4462 5877 7340 8745
1415 2892 4567 5903 7364 8795

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:22/09/23

DAY - NALLANERAM SERIES Dr No:205
1st Prize Rs.50000/- 957217
2nd Prize Rs.7000/- 83580
3rd Prize Rs.3500/-
15546 16521 22000 39890 62482
63103 69506 76285 89532 90892
4th Prize Rs.200/-
0991 1088 1171 1265 2351 5635 7179
7527 9191 9323
5th Prize Rs.100/-
0739 1767 1919 3696 4643 5344 5818
6152 6526 9377
6th Prize Rs.50/-
0109 1140 2467 4079 5674 6988 9354
0162 1193 2556 4222 5834 7024 9396
0178 1222 2582 4298 5865 7282 9581
0379 1266 2730 4442 5933 7795 9612
0388 1310 2749 4625 6218 8213 9617
0473 1335 2788 4762 6269 8217 9726
0541 1478 2810 4849 6368 8222 9827
0738 1509 2970 4910 6417 8672 9830
0773 1554 3318 4927 6490 8718 9852
0846 1649 3380 4944 6558 8759 9931
0904 1782 3605 4982 6560 8829
1070 1899 3667 5201 6656 9177
1116 2012 3771 5275 6697 9255
1119 2025 3785 5288 6757 9280
1124 2162 3901 5427 6782 9334

DAY - MANI SERIES Dr No:64
1st Prize Rs.50000/- 218648
2nd Prize Rs.7000/- 75853
3rd Prize Rs.3500/-
00898 20860 31508 32111 32228
56976 63192 92923 93969 97700
4th Prize Rs.200/-
0341 1426 2005 2491 3384 5254 5287
7751 7839 7956
5th Prize Rs.100/-
0501 2813 3196 4945 5300 6879 7365
7832 9224 9704
6th Prize Rs.50/-
0099 1584 2806 4199 5669 7217 9010
0137 1656 2912 4312 5720 7271 9118
0143 1735 2973 4512 5733 7587 9129
0155 1759 3031 4621 5739 7665 9174
0210 1885 3090 4676 5954 7722 9226
0373 1960 3162 4822 6363 7825 9257
0529 1974 3212 4834 6481 7891 9289
0711 2019 3229 4856 6590 7962 9326
0800 2138 3324 4920 6678 8000 9484
1023 2205 3342 5140 6984 8007 9857
1035 2255 3713 5154 7078 8260
1104 2734 3778 5243 7098 8307
1145 2785 4066 5403 7151 8418
1210 2797 4112 5505 7198 8510
1573 2798 4147 5603 7203 8681

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:22/09/23

DAY - KUMARAN SERIES Dr No:205
1st Prize Rs.50000/- 742436
2nd Prize Rs.7000/- 29332
3rd Prize Rs.3500/-
02582 04671 06798 08817 23980
26087 55267 57833 86659 87162
4th Prize Rs.200/-
0250 0514 2084 3270 3997 4238 5798
5908 6051 8085
5th Prize Rs.100/-
2996 3035 3156 4990 5948 6562 8014
8393 9517 9627
6th Prize Rs.50/-
0047 1013 2127 3880 6808 8173 9140
0062 1030 2255 4330 6821 8220 9227
0095 1080 2391 4786 6995 8222 9385
0150 1619 2423 4791 7038 8251 9388
0158 1645 2527 4996 7096 8300 9544
0269 1679 2638 5142 7216 8436 9553
0283 1732 2890 5289 7255 8559 9586
0363 1743 2940 5292 7278 8566 9660
0388 1775 3101 5516 7356 8742 9749
0390 1814 3103 5683 7660 8798 9898
0526 1876 3392 5693 7728 8800
0575 1947 3439 5951 7738 8926
0595 1981 3485 6117 7985 8946
0756 1982 3604 6178 8095 9016
0777 2029 3698 6274 8110 9047

DAY - VISHNU SERIES Dr No:205
1st Prize Rs.50000/- 663922
2nd Prize Rs.7000/- 37140
3rd Prize Rs.3500/-
06416 09021 09791 11590 30512
54757 61880 87309 99767 99971
4th Prize Rs.200/-
0523 3010 4190 4705 5191 5551 6736
7580 8718 9118
5th Prize Rs.100/-
0201 2334 4286 4333 4678 6799 7363
8136 8687 9397
6th Prize Rs.50/-
0165 1529 3474 5599 7172 8455 9421
0203 1594 3743 5647 7210 8456 9428
0300 1636 3849 5744 7254 8504 9580
0356 1760 4027 5776 7301 8518 9637
0513 2106 4103 5784 7437 8527 9649
0618 2172 4129 5953 7854 8533 9769
0818 2346 4228 6077 7892 8586 9832
0969 2424 4231 6395 7924 8617 9844
0974 2581 4366 6465 8023 8689 9873
1243 2677 4369 6741 8095 8765 9907
1245 2799 4435 6744 8121 8810
1327 2824 4571 6900 8144 8877
1331 2979 4776 6963 8218 8915
1482 3219 4905 7102 8301 9119
1503 3231 5344 7130 8394 9214

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:22/09/23

SWARNALAXMI SERIES Dr No:205
1st Prize Rs.50000/- 187945
2nd Prize Rs.7000/- 76537
3rd Prize Rs.3500/-
19104 21218 32431 43500 54201
65833 76921 87339 98248 98845
4th Prize Rs.200/-
0761 1762 2455 2506 3768 5162 6360
7643 9236 9541
5th Prize Rs.100/-
0566 0684 1664 2570 3791 3961 6633
6887 7322 8061
6th Prize Rs.50/-
0075 1044 1867 4480 5549 7128 8566
0167 1048 1872 4522 5827 7388 8663
0227 1102 1943 4570 5828 7400 8809
0375 1123 2144 4587 5925 7591 8909
0448 1197 2154 4617 5926 7624 8967
0485 1212 2369 4670 5956 7637 9092
0561 1237 2569 4790 6040 7657 9210
0576 1246 2853 4886 6273 7662 9449
0635 1343 2963 4897 6464 7675 9457
0668 1442 3286 4937 6515 7990 9847
0672 1540 3788 5036 6597 8164
0717 1567 3828 5066 6602 8184
0800 1612 4086 5092 6744 8232
0853 1751 4207 5365 7083 8254
0891 1861 4356 5508 7123 8449

DAY - LION SERIES Dr No:64
1st Prize Rs.50000/- 564336
2nd Prize Rs.7000/- 64761
3rd Prize Rs.3500/-
18603 29289 29841 31813 42668
53452 53965 75355 86691 97511
4th Prize Rs.200/-
0453 1447 3294 4968 5346 5557 6052
6309 7693 7746
5th Prize Rs.100/-
0111 0592 4829 5175 5493 6098 7471
7792 8489 9609
6th Prize Rs.50/-
0204 1454 2828 4095 5313 7029 9301
0376 1458 2882 4254 5333 7076 9313
0455 1660 2921 4285 5471 7274 9522
0460 1778 2968 4391 5756 7646 9674
0483 1808 3100 4726 5765 7676 9746
0806 1978 3111 4791 5824 7710 9747
0889 1985 3352 4837 5964 8176 9800
0935 2039 3354 4878 6101 8291 9836
1052 2052 3659 4906 6249 8414 9856
1130 2296 3729 4926 6410 8420 9935
1312 2299 3788 5031 6604 8549
1331 2334 3802 5193 6728 8587
1379 2438 3920 5265 6784 9001
1399 2576 4031 5307 6860 9250
1442 2798 4050 5310 6913 9252

# 2న పాలమూరుకు ప్రధాని మోడీ రాక

### - బిజెపి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 22, ప్రభాత వార్త :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి దేశ ప్రధాని మోడీ రానున్నట్లు బిజెపి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి వెల్లడించారు. ఈమేరకు శుక్రవారం మహబూబ్‌నగర్‌జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలమూరులో అక్టోబర్ 2న భారీ బహిరంగ నిర్వహించనున్నట్లు తెలిపారు. పాలమూరు జిల్లా చరిత్రలో నిలిచిపోయేలా సభ నిర్వహిస్తామని చెప్పారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 14స్థానాలు కైవసంచేసుకుంటామని మోడీసభతో బిజెపి శ్రేణుల్లో మరింత ఉత్సాహం వస్తుందన్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజారెడ్డి, నాయకులు పడాకుల బాలరాజు, ఎగ్గని నర్సింహులు, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళాబిల్లు తెచ్చాం

>> ఆధ్వర్యంలో బిల్లు ఆమోదం పొందడంపై అభినందన కార్యక్రమం కూడా ఏర్పాటుచేసారు. పూర్తిమెజార్టీతో ఉన్న పటిష్టమైన ప్రభుత్వం ఉంటే సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బిల్లుసైతం ఆమోదం పొందుతుందనడానికి మహిళా రిజర్వేషన్ బిల్లు నిదర్శనమన్నారు. ఎన్డీయేప్రభుత్వం మహిళా సాధికారతకు కృషిచేస్తున్నదని, దశాబ్దకాలంగా మహిళాశక్తి మరింత విస్తరించిందని అన్నారు. రాజకీయపార్టీల్లోకొన్ని మహిళా బిల్లును పార్లమెంటులో చించివేసాయని, అలాంటిపార్టీలు కూడా ఇపుడు మహిళాబిల్లుకు మద్దతిచ్చాయని మోడీ స్పష్టంచేసారు. ఆర్జేడీ, సమాజ్‌వాది పార్టీల నుద్దేశించే మోడీ ఈపరోక్షవ్యాఖ్యలుచేసినట్లు తెలుస్తోంది.ప్రతి ఒక్కరాజకీయ పార్టీ ఈ బిల్లుకు మద్దతిచ్చిందన్నారు. మహిళా బిల్లు తమ హయాంలో ఆమోదం పొందడం బిజెపికి దక్కిన అదృష్టమని అన్నారు. కొన్ని నిర్ణయాలు దేశ అదృష్టాన్ని మార్చే శక్తిని కలిగి ఉంటాయని అన్నారు. ఇపుడు ఈ మహిళా రిజర్వేషన్ బిల్లుకూడా అటువంటిదేనన్నారు. రాజ్యాంగసవరణ బిల్లు సత్వరమే చట్టరూపంలోకి వస్తుందని, రాష్ట్రపతి ఆమోదముద్రపడిన తర్వాత నోటిఫికేషన్ వెలువడుతుందని ఇదంతాచట్టప్రకారం నిర్వహించే విధానమని మోడీ మహిళా ఎంపిలకు చెప్పారు. ఈనెల 20,21 తేదీల్లో కొత్త చరిత్రనమోదయిందన్నారు. లోక్‌సభ, రాజ్యసభల్లో పూర్తిమెజార్టీతో ఈ బిల్లు ఆమోదం పొందిందని గుర్తుచేసారు. ఇదంతా కేవలం శక్తివంతమైన, స్థిరమైన నిర్ణయాత్మక ప్రభుత్వం ఏర్పాటుకు ప్రజలు సహకరించడంవల్లనే వీలు కలిగిందని మోడీ అన్నారు. మహిళా సాధికారతతో కూడిన అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్న మోడీ ఇచ్చిన హామీల్లో మహిళా బిల్లుకూడా కీలకం.

# బిఆర్‌ఎస్‌కు మైనంపల్లి గుడ్‌బై

>> మాలు చోటుచేసుకున్నాయి. తీరా అభ్యర్థుల జాబితాలో మల్కాజిగిరి అభ్యర్థిగా ఆయన పేరు ఉండటంతో ఇదే విషయాన్ని విలేకరులు సిఎం వద్ద ప్రస్తావించారు. 'టికెట్ కేటాయించాం. పార్టీ క్రమ శిక్షణకు కట్టుబడి ఉండాలా? లేదా అనేది ఆయన ఇష్టం' అని సిఎం వ్యాఖ్యానించారు. అనంతరం మంత్రి కెటిఆర్,ఎమ్మెల్సీ కవిత తదితరులు మైనంపల్లి వ్యాఖ్యలను ఖండించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బిఆర్‌ఎస్‌ను వీడుతున్నట్లు మైనంపల్లి ప్రకటించారు. కాగా, కొన్ని రోజులు క్రితం కూడా బిఆర్‌ఎస్ మెదక్ టికెట్ కోసం ప్రయత్నాలు చేసినట్లుతెలుస్తోంది. బిఆర్‌ఎస్ అధిష్ఠానం నుంచి సరైన నిర్ణయం రాకపోవడంతో పార్టీ మారేందుకు సిద్ధం అయ్యారు. తనకు కాంగ్రెస్ పార్టీనే సరైనదని మైనంపల్లి హన్మంతరావు భావించి ఆ పార్టీలో చేరేందుకు పచ్చజెండా ఊపారు. ఇటీవల కొంత మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన కీలక నేతలు ఆయనను కలిసి తమ పార్టీలోకి రావాలని ఆహ్వానించినట్లు తెలుస్తోంది. పార్టీ మారితేనే తనకు,తన కొడుకుకు రాజకీయ భవిష్యత్తు ఉంటుందని భావించిన మైనంపల్లి కాంగ్రెస్ వెళ్లేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు.

**కాంగ్రెస్‌లో చేరిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం**

శుక్రవారం సాయంత్రం ఢిల్లీలో అధిష్ఠానం సమక్షంలో బిఆర్‌ఎస్ నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం కాంగ్రెస్‌లో చేరారు. మైనంపల్లి కూడా రెండు,మూడు రోజుల్లో కాంగ్రెస్‌లో చేరేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. తన కుటుంబానికి రెండు టిక్కెట్లు కావాలని కాంగ్రెస్‌ను అడుగుతున్నట్లు సమాచారం.

# చేతులు కలిపిన రాజయ్య, కడియం

>> వడంతో వారు తీవ్రస్థాయిలో నిరసనలు వెల్లువెత్తాయి. ఇందులో భాగంగా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యకు సీటు ఇవ్వకుండా కడియం శ్రీహరికి సీటు ఖరారు చేయడంతో మనస్థాపం చెందిన రాజయ్య కడియం శ్రీహరిని టార్గెట్ చేశారు. దీంతో శుక్రవారం ప్రగతి భవన్‌లో మంత్రి కెటిఆర్ కడియం శ్రీహరి, రాజయ్య, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిలతో సమావేశమై రాజయ్యను బుజ్జగించడంతో శాంతించిన రాజయ్య వచ్చే ఎన్నికల్లో కడియం శ్రీహరి గెలుపుకు కృషిచేస్తానని, పార్టీకోసం పనిచేస్తానని హామీ ఇవ్వడంతో పాటుగా కడియం శ్రీహరికి తన సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లుగా రాజయ్య ప్రకటించారు. కాగా, రాజయ్యకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇవ్వడంతోపాటు సిఎం కెసిఆర్ అండగా ఉంటారని భరోసా ఇచ్చినట్లు సమాచారం. సమావేశం అనంతరం రాజయ్య తనకు సంపూర్ణ మద్దతు తెలుపడంపట్ల ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి ధన్యవాదాలు తెలియచేస్తూ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో గులాబీ జెండాను ఎగురవేస్తామని ఆశాభావం వ్యక్తంచేశారు.

## వారం - వర్జ్యం

**23-9-2023 శనివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
భాద్రపద మాసం, వర్షఋతువు, శుక్ల పక్షం
అష్టమి మ.12.18; మూల మ.2.56
వర్జ్యం: మ.1.22-2.56
మరల రా.12.02-1.33
శుభ సమయం: లేదు
రాహుకాలం: ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** విశాల హృదయంతో వ్యవహరిస్తారు. శుభ కార్య యత్నాలు కలిసి వస్తాయి. వాహన మరమ్మత్తులు చేస్తారు.

**వృషభం:** రాజకీయ రంగంలోని వారికి అనుకూలం. కొనుగోళ్లు సాగిస్తారు. కీలక విషయాల గురించి చర్చిస్తారు.

**మిథునం:** క్రీడాకారులకు శుభ యోగం. దీక్షా కార్యక్రమాలు చేపడతారు. మిత్రుల సలహాలు, సూచనలు పాటిస్తారు.

**కర్కాటకం:** మీ అభిప్రాయాలతో పెద్దలు కూడా ఏకీభవిస్తారు. అవకాశాలు కలిసి వస్తాయి.

**సింహం:** సొంత నిర్ణయాలు తీసుకుంటారు. సెంటిమెంట్ విషయాలు కలిసి వస్తాయి. వాహన యోగం.

**కన్య:** విలాసాలకు, వినోద కార్యక్రమాలకు ఎక్కువ ప్రాముఖ్యం ఇస్తారు. దైవ దర్శనం చేసుకుంటారు.

**తుల:** ఉత్తర ప్రత్యుత్తరాలు సాగిస్తారు. మానసిక వత్తిడికి దూరంగా ఉంటారు.

**వృశ్చికం:** శుభ వార్తలు వింటారు. సలహాలు ఇచ్చేవారు అధికంగా వుంటారు. పుకార్లను నిజమని నమ్ముతారు.

**ధనుస్సు:** పార్ట్ టైం జాబ్ వర్కులను సంపాదిస్తారు. ఆశించిన రుణాలు లభిస్తాయి.

**మకరం:** రచనా వ్యాసంగాలు సాగిస్తారు గృహాలంకరణకు ప్రాముఖ్యతనిస్తారు. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**కుంభం:** చర్చలు సాగిస్తారు. ఆహార నియమాలు పాటించడం మంచిది. ఆర్థిక స్థితి మెరుగ్గా ఉంటుంది.

**మీనం:** అనాలోచిత నిర్ణయాలు తీసుకుంటారు. చెల్లింపుల విషయాల గురించి ఎక్కువగా ఆలోచిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# చంద్రబాబు అరెస్ట్ అప్రజాస్వామికం

## స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 22:** కామారెడ్డి జిల్లాలోని బీర్కూర్ మండలంలోని సాంబాపూర్, భైరాపూర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ పోచారం మాట్లాడుతూ టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి అరెస్ట్‌పై ఆయన హాట్ కామెంట్స్ చేశారు. రాజకీయాలలో కక్ష సాధింపు చర్యలు ఉండకూడదు.. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్ట్ అప్రజాస్వామికం అన్నారు. ఒక నాయకున్ని ఎందుకు అరెస్ట్ చేశారో కూడా తెలపకపోవడం బాధాకరం అని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి రాజకీయం సరైంది కాదని, రాజకీయం అంటే కక్షలు, కుట్రలు కాదని, చంద్రబాబు అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. కాగా, ఉ సాంబాపూర్ గ్రామ ప్రజలు వచ్చే ఎన్నికల్లో పోచారం శ్రీనివాస్‌రెడ్డికి సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసిన ప్రజలు మరోసారి కెసిఆర్‌ను సిఎం చేసేందుకు సన్నద్ధమయ్యారని ఆయన పేర్కొన్నారు.

# చంచల్‌గూడ జైలు నుంచి భాస్కర్‌రెడ్డి విడుదల

**హైదరాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** మాజీమంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడుగా వున్న వై.ఎస్.భాస్కర్‌రెడ్డి శుక్రవారం చంచల్‌గూడ జైలు నుంచి ఎస్కార్ట్ బెయిల్‌పై విడుదలయ్యారు. అనారోగ్య కారణాలతో భాస్కర్‌రెడ్డికి 12 రోజులపాటు నాంపల్లి సిబిఐ కోర్టు ఎస్కార్ట్ బెయిల్ మంజూరు చేయడం తెలిసిందే. కోర్టు ఆదేశాల మేరకు ఎస్కార్ట్ బెయిల్‌పై విడుదల అయిన భాస్కర్‌రెడ్డి జైలు నుంచి నేరుగా గచ్చిబౌలిలోని ఏఐజి ఆసుపత్రికి వెళ్లారు. కాగా భాస్కర్‌రెడ్డి బెయిల్‌పై విడుదల అయిన సమయంలో హైదరాబాద్‌ను దాటి వెళ్లకూడదని సిబిఐ కోర్టు ఆదేశించిన నేపథ్యంలో ఆయన ఎఐజి ఆసుపత్రిలో చేరారు.

### వివేకా హత్య కేసు విచారణ వాయిదా

ఇదిలా వుండగా వివేకానందరెడ్డి హత్య కేసు విచారణను నాంపల్లి సిబిఐ కోర్టు మరోసారి వాయిదా వేసింది. ఈ సందర్భంగా సిబిఐ కోర్టుకు కడప ఎంపి అవినాష్‌రెడ్డితోపాటు చంచల్‌గూడ జైల్లో వున్న నిందితులు ఎర్ర గంగిరెడ్డి, సునీల్‌యాదవ్, ఉమాశంకర్‌రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి హాజరయ్యారు. జైల్లో వున్న వీరిని పోలీసు బందోబస్తు మధ్య జైలు అధికారులు కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసును విచారించిన న్యాయమూర్తి తదుపరి విచారణను అక్టోబర్ నాలుగవ తేదీకి వాయిదా వేశారు.

# ఆప్ ఆధ్వర్యంలో రేపు 'సామాన్యుడి సమరభేరి' సదస్సు

**హైదరాబాద్ (సైఫాబాద్), సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** ఆమ్ ఆద్మీ పార్టీ సాదాసీదాగా ఉండే సామాన్యుల పార్టీ అని ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ దిడ్డి సుధాకర్ చెప్పారు. ఈ నెల 24వ తేదీ ఆదివారం హైదరాబాద్‌లోని ఆర్టీసి కళ్యాణమండపంలో 'సామాన్యుడి సమరభేరి' పేరిట రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహిస్తున్నామని, ఈ సదస్సుకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కన్వీనర్లు, అన్ని అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల ఇన్‌చార్జులు, మండల, గ్రామ కన్వీనర్లు ఆప్ వలంటీర్లు సుమారు రెండువేల మంది ప్రతినిధులు హాజరవుతారని శుక్రవారం ఆప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఆయన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఢిల్లీ శాసన సభ్యులు, ఆప్ దక్షిణ భారత ఇన్‌చార్జి సోమనాథ్ భారతి ముఖ్యఅతిథిగా పాల్గొని సామాన్యుడి సమరభేరీ సదస్సును ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమయ్యే ఈ సదస్సులో ముందుగా ఆప్ పతాకావిష్కరణ, అమరవీరులకు నివాళులు, ప్రారంభ సభ, ప్రతినిధుల సమావేశం కొనసాగుతుందని, వీటితోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు. సమావేశంలో కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాముగౌడ్, ఎండి మజీద్, డా.పుట్ట పాండురంగయ్య, సోలోమన్, మహిళా విభాగం అధ్యక్షురాలు హేమ జిల్లోజు తదితరులు పాల్గొన్నారు.

# కెనడా ఎయిర్ టికెట్ ఛార్జిలు పైపైకి



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 22:** భారత్ కెనడాలమధ్య నెలకొన్న దౌత్యపరమైన వివాదాలతో కెనడా నుంచి వచ్చేవారికోసం జారీచేసే వీసాలను నిలిపివేయడంతో ఒక్కసారిగా విమాన ఛార్జిలు చుక్కలనంటు కున్నాయి. చివరినిమిషంలో అందించే విమాన టికెట్లు ధరలు రికార్డుస్థాయికి పెరిగాయి. ముఖ్యమైన రూట్లలో ధరలు అయితే చుక్కలు చూపిస్తున్నాయి. ఒక్కసారిగా డిమాండ్‌పెరగడంతో న్యూఢిల్లీనుంచి టొరంటో వెళ్లే విమానఛార్జిలు 1.46 లక్షలకు చేరాయి. అదే టొరంటోనుంచి ఢిల్లీకి టికెట్లు 1.01 లక్షల రూపాయలుగా ఉన్నాయి. ఇకన్యూఢిల్లీ మాంట్రియల్‌రూట్‌లో 1.55 లక్షలు, రివర్సు రూటులో కూడా అదేస్థాయిలో ఉన్నాయి. 1.16 లక్షలు వసూలుచేస్తున్నారు. చివరినిమిషంలో న్యూఢిల్లీనుంచి వాంకోవర్‌కు మానుకోవాలనుకున్న వారు 1.33 లక్షలు ఖర్చుచేయాల్సి ఉంటుంది. అదే న్యూఢిల్లీనుంచి వాఈంకోవర్ వెళ్లాలనుకునేవారు సుమారుగా 1.30 లక్షలు చెల్లించాలి. టికెట్ల ధరలు పెరగడంపైన ట్రావెల్ ఏజెన్సీ పోర్టళ్ల వివరాలు వెల్లడిస్తూ 25 శాతం వరకూ చివరినిమిషంలో టికెట్‌ధరలు పెరిగాయిన, బుకింగ్‌లు కూడా విపరీతంగాపెరిగాయని, ఇరుదేశాల పౌరులు కూడా చివరినిమిషం టికెట్లకోసం ఎగబడటంవల్లనే ధరలుపెరిగినట్లు పేర్కొంటునానయి. ఈ కీలక రూట్లలో ఎయిర్ ఇండియా, ఎయిర్ కెనడాలు మాత్రమే సర్వీసులు నడుపుతున్నాయి. ఇవిరెండూ కూడా వారానికి 48 విమానసర్వీసులు నడుపుతునానయి. ఎయిర్ ఇండియా రోజు విమానసర్వీసులు నడిపతే ఎయిర్‌కెనడా ఢిల్లీకి టొరంటో, మాంట్రియల్ నుంచి విమానాలు నడుపుతోంది. అంతర్జాతీయ విమానట్రాఫిక్‌లో భారత్‌కెనడాల ట్రాఫిక్ సుమారు 1.2శాతంగా ఉంది. కెనడాలో నాలుగో అతిపెద్ద మార్కెట్‌గా భారత్ నిలుస్తోంది. ఈ రెండుదేశాలమధ్య సుమారు 6,78,614 మందిప్రయాణీకులు రాకపోకలు సాగించారు. అంతర్జాతీయ ట్రాఫిక్ 54 మిలియన్లుగా ఉంది. భారత్ ఇటీవలే వీసా సర్వీసులను నిలిపివేసింది. దీనితో మరింతగా గిరాకీ పెరిగింది.

# రజాకార్ సినిమాను తిరస్కరించండి : ఎమ్మెల్సీ కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 22:** రజాకార్ ట్రైలర్ విడుదలైనప్పటి నుంచి బిజెపి, అధికార బిఆర్ఎస్ మధ్య కొత్త పాయింట్‌గా మారింది. తెలుగు సినిమా 'రజాకార్'ని తెలంగాణ ప్రజలు తిరస్కరించాలని ఎమ్మెల్సీ కవిత పిలుపునిచ్చారు. 2014లో రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి మతకలహాలు లేకుండా సామరస్యానికి, శాంతికి తెలంగాణ మారుపేరుగా నిలిచిందన్నారు. ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాష్ట్ర ప్రజల మధ్య విద్వేషాలు, మత కలహాలు సృష్టించేందుకు బిజెపి కుట్ర చేస్తుందని ఆరోపించారు. రజాకార్ సినిమాను బిజెపి నేతలే నిర్మించారని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు కుట్ర పన్నుతున్నారని ఈ చిత్రాన్ని తిరస్కరించాలని డిమాండ్ చేశారు. రజాకార్ లాంటి వివాదాస్పద చిత్రాలను తిరస్కరించాలని తెలంగాణ ప్రజలకు కవిత విజ్ఞప్తి చేశారు.

### కవితకు కృతజ్ఞతలు తెల్పిన శ్రీకాంతచారి తల్లి శంకరమ్మ

చట్ట సభల్లో మహిళా రిజర్వేషన్ కోసం పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించడం పట్ల తెలంగాణ మలి దశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి తల్లి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు శంకరమ్మ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్రంలో మూడు రోజులు భారీ వర్షాలు

## హైదరాబాద్‌సహా 16 జిల్లాలకు ఎల్లో అలెర్ట్

## పలుచోట్ల విస్తారంగా వానలు

**హైదరాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతుండటంతో తెలంగాణ వ్యాప్తంగా ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. మరోవైపు విస్తారంగా కురిసిన వర్షానికి హన్మకొండలో ఇంటి గోడ కూలి ముగ్గురు దుర్మరణం చెందారు. శుక్రవారం జార్ఖండ్ పరిసర ప్రాంతాల్లో ఉన్న అల్పపీడనం చతీస్‌గఢ్, విదర్భ మీదుగా తెలంగాణ వరకూ సగటు సముద్ర మట్టం నుండి 1.5 కిలోమీటర్ల ఎత్తున వ్యాపించి ఉందని వెల్లడించింది. రాష్ట్రంలోకి శుక్రవారం నాడు కింది స్థాయిలోని గాలులు పశ్చిమ దిశ నుండి వీస్తున్నాయని వాతావరణ కేంద్రం వివరించింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌తో సహా రాష్ట్రంలోని 16 జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. రాష్ట్రంలోని ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, వరంగల్, హన్మకొండ, ఖమ్మం, కొత్తగూడెం, ములుగు, భూపాలపల్లి, పెద్దపల్లి, కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాల జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు పడే వీలుందని తెలిపింది. ఈ 16 జిల్లాల్లోని లోతట్టు, ముంపు ప్రాంతాల ప్రజలు కాస్త జాగ్రత్తగా ఉండాలని సూచించింది. భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో జిల్లా అధికారులు సైతం అప్రమత్తమయ్యారు.

మరోవైపు బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా తెలంగాణ వ్యాప్తంగా గురువారం రాత్రి నుండి కురుస్తున్న వర్షాలకు పలు ప్రాంతాలు తడిసి ముద్దయ్యాయి. పలుచోట్ల వానల ధాటికి లోతట్టు ప్రాంతాలు నీట మునిగగా, ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. హైదరాబాద్ శేరిలింగంపల్లి పరిధిలో వర్షం దంచి కొట్టింది. దీంతో మియాపూర్, చందానగర్, మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం తదితర ప్రాంతాల్లో రోడ్లు జలమయం అయ్యాయి. లింగంపల్లి రైల్వే అండర్ పాస్ నీట మునిగి గచ్చిబౌలి మార్గంలో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అలాగే మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తుండటంతో ఎక్కడికక్కడ జనజీవనం స్తంభించిపోయింది. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఒక మోస్తరు వర్షాలు కురిశాయి. మహబూబాబాద్ జిల్లా అంతటా భారీ వర్షాలు కురియడంతో ఎక్కడికక్కడ జన జీవనం స్తంభించింది. వరంగల్ జిల్లాలోని పర్వతగిరి మండలంలో అత్యధికంగా వర్షపాతం నమోదైంది.

# డ్రగ్స్ కేసులో నేడు పోలీసుల విచారణకు రానున్న నటుడు నవదీప్

**హైదరాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** ఇటీవల వెలుగు చూసిన టాలీవుడ్ డ్రగ్స్ కేసులో సినీ నటుడు నవదీప్ శనివారం నాడు పోలీసుల ఎదుట విచారణకు హాజ రు కానున్నారు. నైజీరియన్లతో పాటు సినీ నిర్మాత వెంకటరత్నం రెడ్డి, ఓ ఎంపి కుమారుడు డ్రగ్స్ కేసులో ఇటీవల పట్టుబడడం తెలిసిందే. ఇందులో రాంచంద్ అనే వ్ యక్తి కూడా వుండడం విదితమే. రాంచంద్ ద్వారా నటుడు నవదీప్ మాదకద్రవ్యాలను ఖరీదు చేసేవాడని తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) అధికారుల వి చారణలో తేలింది. దీని ఆధారంగా నవదీప్‌ను ఈ కేసులో నవదీప్‌ను ఎ29 ముద్దాయిగా చేర్చి విచారించేందుకు టి.నాబ్ అధికారులు సిద్ధమవగా అతను హైకోర్టును ఆ శ్రయించి అరెస్టు నుంచి మినహాయింపు పొందారు. దీనిపై టి.నాబ్ అధికారులు హైకోర్టులో సవాల్ చేయగా, ఇదే సమయంలో మొత్తం విచారణ నుంచి మినహాయింపు కావాలని నవదీప్ కోరారు. ఈ రెండు పిటిషన్ల ను విచారించిన హైకోర్టు నవదీప్‌కు డ్రగ్స్ కేసుకు సంబంధించి మొత్తం విచారణలో మినహాయింపు ఇవ్వడం కుదరదని, ఇదే సమయంలో అతనికి సిఆర్‌పిసి 41 కింద పోలీసులు నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచి విచారించవచ్చని వెల్లడించింది. అయితే అరెస్టు వంటి కఠిన చర్యలు తీసుకోరాదని పోలీసులను కోరగా, నవదీప్ కూడా పో లీసుల విచారణకు సహకరించాలని ఆదేశించింది. దీని తరువాత గురువారం నాడు నగరంలో కొత్తగా ఏర్పాటైన గుడిమ ల్కాపూర్ పోలీసు స్టేషన్ నుంచి నవదీప్‌కు నోటీసులు జారీచేసిన అధికారులు శనివారం నాడు పబ్లిక్‌గార్డెన్స్ ఎదురుగా గల ట్రాఫిక్ కాంప్లెక్స్‌లో వున్న హైదరాబాద్ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ ఎదుట విచారణకు హాజరు కావాలని ఆదేశించారు. అయితే ఈ నోటీసుపై నవదీప్ నుంచి అతని న్యాయవాది నుంచి ఎలాంటి స్పంద న లేదు. పోలీసులకు వున్న సమాచారం ప్రకారం శనివారం ఉదయం నవదీప్ హైదరాబాద్ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ అధికారుల ఎదుట విచారణకు హాజరవు తున్నారు. కాగా నవదీప్‌ను ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారి విచారించనున్నారని సమాచారం. ఈ కేసులో నవదీప్ వెల్లడించే సమాచారం ఆధారంగా టాలీవుడ్ డ్రగ్స్ కేసులో మరికొందరిని ప్రశ్నించే వీలుండడంతో పాటు మరికొందరు నిందితులు పట్టుబడే వీలుంది.



స్పృహతప్పి పడిపోయిన అంగన్‌వాడీ ఆయా

# సమ్మెలో పాల్గొని, స్పృహతప్పి పడిపోయిన అంగన్‌వాడీ ఆయా

**దుబ్బాక, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** దుబ్బాకలో కొన్ని రోజులుగా అంగన్‌వాడీ సిబ్బంది చేస్తున్న సమ్మెలో భాగంగా శుక్రవారం మిర్‌దొడ్డి మండలంలోని రుద్రారం గ్రామ ఆయమ్మ లక్ష్మినర్సవ్వ అందిరితో పాటుగా సమ్మెలో కుర్చుని సమ్మె చేస్తున్న క్రమంలో ఒక్క సారిగా స్పృహ తప్పి కిందపడియోంది. ఇట్టి విషయం గమనించిన తోటి సిబ్బంది లక్ష్మినర్సవ్వను దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సిబ్బంది మాట్లాడుతూ సమ్మె చేస్తున్న ప్రభుత్వం మమ్మలని ఎందుకు గుర్తించడం లేదు అసలు మాకు న్యాయం జరుగుతుందా లేదా బెంగ పెట్టుకునే స్పృహ కొల్పోవడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని కోరారు.

# మధుయాష్కి ఎల్‌బినగర్‌లో డిపాజిట్ కోల్పోవడం ఖాయం

## ఢిల్లీలో గోనె ప్రకాశరావు విమర్శలు, ఆయనపై దాడికి బిసి సంఘాల యత్నం

**హైదరాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** కాంగ్రెస్ సీనియర్ నేత మధుయాష్కీ ఒక మోసగాడు న్యూయార్క్‌లో ఒక అటార్నీని మోసం చేసినందుకు ఆయను న్యూయార్క్ కోర్టు లాయర్‌గా నిషేధించారు అని మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాష్‌రావు ఆరోపించారు. శుక్రవారం న్యూఢిలిలో మీడియాతో మాట్లాడుతూ కాకతీయ, గుల్బర్గా యూనివర్సిటీ నుంచి సమాచార హక్కు చట్టం ప్రకారం సేకరించిన సమాచారం ప్రకారం ఆయన దొంగ డిగ్రీ సర్టిఫికెట్ల కలిగి వున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ జాతీయ అధికార ప్రతినిధి హోదాలో ఆయన ఒక్క అంశం మాట్లాడటంలేదని ఆయనను ఎల్‌బి నగర్‌లో మధుయాష్కీ డిపాజిట్ కూడా రాదని ఆయన జోస్యం చెప్పారు. ఆయన వల్ల 10 సీట్లను కోల్పోతుందని ఆయన ఆవేదన చెందారు. నిజామాబాద్‌లో మధు ఎందుకు పోటీ చేయడంలేదని ప్రశ్నించారు. మధుయాష్కీ జంగయ్య అనే చాకలి వ్యక్తిని వంటమనిషిగా అమెరికాకు తీసుకొనివెళ్ళి ఆయన గ్రీన్‌కార్డును అమ్ముకొన్నాడని ఆరోపించారు. మధుయాష్కీ వందల మందిని మోసం చేశాడు. అమెరికాకు ఆయన జీవితాంతం పోలేరని అన్నారు. యాష్కీ కుటుంబం సభ్యులు జైలుకు వెళ్తారని ప్రకాష్‌రావు అన్నారు.

### గోనె ప్రకాశరావుపై బిసి సంఘాల దాడి యత్నం

మాజి ఎమ్మెల్యే ఆంధ్రప్రదేశ్ ఆర్టీసి మాజీ చైర్మన్ గోనె ప్రకాశ్‌రావుపై శుక్రవారం దాడికి యత్నం జరిగింది. ఢిల్లీలో ప్రకాశ్ రావు ను కొట్టేందుకు యత్నించారు. ఏపి భవన్‌లో ప్రెస్‌మీట్ నిర్వహిస్తుండగా ఈ సంఘటన జరిగింది.

మధుయాష్కీని తీవ్రంగా విమర్శించడంతోనే గోనె ప్రకాశ్‌ను నెట్టివేయడం జరిగింది. నేను చావుకు కూడా భయపడనని తనపై గతంలో కూడా యాష్కీ దాడులు చేయించారని నేను మాత్రం హైకోర్టులో పోరాడుతున్నానని ఆయన తెలిపారు.



నిందితులను అరెస్ట్ చేసిన మల్కాజిగిరి ఎపిఇఎస్ ముకుందరెడ్డి, ఎక్సైజ్ సిఐ చంద్రశేఖర్‌గౌడ్ తదితరులు

# ఉప్పల్‌లో నార్కోటిక్ డ్రగ్స్ పట్టివేత : ఇద్దరి అరెస్ట్

**హైదరాబాద్ (ఉప్పల్), సెప్టెంబరు 22, ప్రభాతవార్త :** నిషేదిత నార్కోటిక్స్ డ్రగ్స్ తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఎక్సైజ్ సిఐ చంద్రశేఖర్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇతర ప్రాంతాల నుంచి ఉప్పల్‌కు నిషేదిత నార్కోటిక్స్ డ్రగ్స్ సరఫరా అవుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో డిపిఇఓ అరుణ్‌కుమార్ ఆదేశాల మేరకు మల్కాజిగిరి ఎక్సైజ్ అధికారి బి.ముకుందరెడ్డి, ఉప్పల్ ఎక్సైజ్ సిఐ చంద్రశేఖర్‌గౌడ్ తన సిబ్బందితో కలిసి ఉప్పల్ ఎన్‌జిఆర్‌ఐ వద్ద పోలీసులు తనిఖీ చేస్తుండగా బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు పరారైయ్యేందుకు ప్రయత్నించినట్లు తెలిపారు. దీంతో పోలీసులు వారిని పట్టుకోగా వీరు యూసుఫ్‌గూడకు చెందిన ఎం.డి.నయిమూద్దీన్ 37, మల్కాజిగిరికి చెందిన సలీంద్ర లవణ్‌కుమార్‌యాదవ్ 26లు నిర్ధారించారు. వీరి వద్ద నుంచి 28 పెంటజోసిన్ ఇంజెక్షన్ ఐపి అంపాల్స్ కనుగోన్నట్లు తెలిపారు.

నిషేదిక నార్కోటిక్స్ డ్రగ్స్‌తోపాటు, ఒక బైక్, ఇతర వస్తువులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. శ్రీశైలం సున్నిపెంట వద్ద ఉన్న దీప్తి మెడికల్ షాపు యజమాని లక్ష్మినారాయణ నుంచి కొనుగోలు చేసినట్లు ఒప్పుకున్నారని తెలిపారు. మత్తుకు బానిసలుగా మారి అధిక ధరలకు నిరుపేదలకు వీటిని విక్రయిస్తున్నారని తెలిపారు. వీరు సగం వాడిన తర్వాత మరొకరికి విక్రయిస్తున్నారని తెలిపారు. పోలీసులు ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. జిల్లా ఎక్సైజ్ అధికారి డి.అరుణ్‌కుమార్, మల్కాజిగిరి ఎపిఈఎస్ బి.ముకుందరెడ్డి, ఉప్పల్ ఎక్సైజ్ సిఐ ఎస్.చంద్రశేఖర్‌గౌడ్, ఎస్ఐ అబ్దుల్ జబ్బార్, శ్రీనివాసులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# స్కీముల పేరుతో స్కాంలు చేసి లక్ష కోట్లు కాజేశారు

## మీ పథకాలు, మీరు అంతా బోగస్

## వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన మోసాగాళ్లు, పాలన చేతకాని అసమర్థులు మీరు అంటూ మంత్రి కెటిఆర్‌పై వైస్సా ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. ఈమేరకు ట్వీట్ చేశారు. సంక్రాంతి గంగిరెద్దులతో ప్రతిపక్షాలను పోల్చే చిన్న దొర, ఎన్నికల ముందు నిద్రలేచిన కుంభకర్ణుడి అసలైన వారసులు మీరే అన్నారు.

ఓట్ల ముందే ప్రజలు గుర్తుకు వస్తారన్నారు. మీరు నిద్రలేస్తారు. పథకాలను నిద్రలేపుతారు అన్నారు. కొత్త కొత్త స్కీంలంటూ పిట్టకథలు చెప్తారన్నారు. మాయమాటలతో మాయాజాలం చేస్తారన్నారు. పప్పులుడకవి తెలిస్తే సెంటిమెంట్‌ను రాజేస్తారు. అభివృద్ధి తప్ప అన్ని విద్యలు ప్రదర్శిస్తారన్నారు. నమ్మి ఓట్లేసి గెలిపిస్తే మళ్లీ జనంవైపు కన్నెత్తి కూడ చూడరని అన్నారు. ప్రశ్నించే ప్రపతిక్షాలను అణగదొక్కడం, అరెస్టులు చేయడం ఇదే మీకు తెలిసిన విద్య అన్నారు.

రెండుసార్లు ప్రజలు పట్టం కడితే పెట్టినవి పంగామానాలు అన్నారు. ఒక్కవర్గానికి కూడా మేలు జరగలేదన్నారు. 2.90లక్షల ఇండ్లు కడతామని చెప్పి లక్ష ఇండ్లు కూడా కట్టలేదన్నారు. స్కీముల పేరుతో స్కాంలు చేసి లక్ష కోట్లు కాజేశారన్నారు. బంగారు తనకను రూ.5లక్షల కోట్లు అప్పుల కుప్ప చేశారన్నారు. మిమ్మల్ని నమ్మే రోజులు కెటిఆర్‌గారూ, మీ పథకాలు, మీరు అంతా ఒక బోగస్ అన్నారు.

# సమస్యలు పరిష్కరిస్తే దండలేస్తాం.. లేదంటే దండెత్తుతాం

## రాష్ట్ర కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో మహాధర్నా

**హైదరాబాద్(ధర్నాచౌక్), సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** కల్లుగీత కార్మికుల సమస్యలు ప్రభుత్వం తక్షణమే పరిష్కరిస్తే దండలేస్తామని, లేదంటే దండెత్తుతామని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ హెచ్చరించారు. శుక్రవారం తెలంగణ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో పెద్ద ఎత్తున మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేసించి ఆయన మాట్లా డుతూ రాష్ట్రంలో కల్లుగీత కార్మికుల జీవితాలకు భరోసా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీల విష యంలో బీఆర్ఎస్ సర్కార్ తీరు నోటితో దీవించి, నొసటితో వెక్కిరించిన తీరుగా ఉందని విమ ర్శించారు. 2023-24 బడ్జెట్‌లో కల్లుగీత కార్మికులకు వంద కోట్లు కేటాయించిన ప్రభుత్వం, ఆరు నెలలు గడుస్తున్నా గీత కార్మికుల సంక్షేమం కోసం ఒక్కరూపాయి కూడా ఖర్చు చేయలేదని మండి పడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇవ్వటమే, కానీ గీత కార్మికుల సమస్యలు ఒక్కటి కూడా పరిష్కరించలేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే రానున్న ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.



మహాధర్నానుద్దేశించి ప్రసంగిస్తున్న కల్లు గీత కార్మిక సంఘం నాయకులు

సంఘం ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కల్లుగీత వృత్తిలో ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని, సేఫ్టీ మేకులు ఇవ్వాలని, జీవో నెంబర్ 565 అమలు చేయాలని, ప్రతి కల్లుగీత సొసైటీకి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 5 ప్రకారం కల్లుగీత వృత్తిదారులందరికి లక్షరూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించాలని, ఎలాంటి షరతులు లేకుండా వృత్తి పెన్షన్ ఐదు వేలకు పెంచాలని, ఏజెన్సీ ఏరియాల్లో సొసైటీలను పునరుద్ధరించాలని, ఈత, తాటి చెట్లు నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నాయకులు ఎల్గూరి గోవిందు, వి.వెంకటనర్సయ్య, గౌని వెంకన్న, బాల్నె వెంకటమల్లయ్య, బొలగాని జయరాములు, ఎస్. రమేష్‌గౌడ్, చౌగాని సీతారాములు, బూడిద గోపి, బండకింది అరుణ్, గాలి అంజయ్య మరియు వివిధ గౌడ, కల్లుగీత సంఘాల రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# ఉగ్రవాద, తీవ్ర నేరాల వ్యక్తులకు అవకాశం ఇవ్వొద్దు

## డిజిటల్, ప్రింట్ మీడియాకు కేంద్రం కీలక సూచనలు

**హైదరాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** దేశంలోని డిజిటల్, ప్రింట్ మీడియాకు కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ కీలక సూచనలు చేసింది. ఈ మేరకు ఒక ప్రకటనలో తీవ్రమైన నేరాలు, ఉగ్రవాద ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులు లేదా, ప్రభుత్వం నిషేధించిన సంస్థలకు చెందిన వ్యక్తులకు టీవీల్లో మాట్లాడేందుకు, ఇంటర్వ్యూలు ఇచ్చేందుకు ఎలాంటి చోటు ఇవ్వవద్దని తెలిపింది. కేంద్ర ప్రభుత్వం ప్రతికా స్వేచ్ఛను సమర్థిస్తున్నప్పటికీ, టీవీ చానెళ్లు ప్రసారం చేసే కంటెంట్ టీవీ నెట్ వర్క్స్ చట్టం కింద నిబంధనలకు కట్టుబడి ఉండాలని స్పష్టం చేసింది. దేశంలో చట్టం ప్రకారం నిషేధించబడిన సంస్థకు చెందిన ఉగ్రవాదంతో సహా తీవ్రమైన నేరాల కేసులు ఉన్న విదేశీ, దేశంలోని వ్యక్తులను ఇటీవల ఛానళ్లలో చర్చకు అహ్వానించినట్లు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ దృష్టికి రావడతో ఈ నిర్ణయం తీసుకుంది.

# మైనార్టీ విద్యార్థుల ఓవర్సీస్ స్కాలర్‌షిప్ గడువు పెంపు

**హైదరాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** విదేశాల్లో చదువుకునేందుకు మైనార్టీ విద్యార్థులకు ఇచ్చే ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకానికి దరఖాస్తుల గడువును పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు దీనికి సంబంధించిన గడువును ఈ నెల 25వ తేదీ వరకూ పొడిగించినట్లు ఆ శాఖ ముఖ్యకార్యదర్శి జలీల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకూ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ కోసం తెలంగాణ వ్యాప్తంగా 600కు పైగా దరఖాస్తులు వచ్చాయన్నారు.

# కవితను అరెస్టు చేయాలంటూ కాంగ్రెస్ నేతల ధర్నా

**హైదరాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** తెలంగాణ జాగృతి సంస్థ ముసుగులో కల్వకుంట్ల కవిత స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో అక్రమాలకు పాల్పడిందని ఆమెను అరెస్టు చేయాలని తెలంగాణ కాంగ్రెస్ బక్క జడ్సన్, ఉజ్మ షకీర్, లక్ష్మన్ యాదవ్‌లు శుక్రవారం గాంధీ భవన్ ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014లో నైపుణ్యాభివృద్ధి మరియు వ్యవస్థాపకత మంత్రిత్వశాఖనుంచి ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన నుంచి అప్పటి మంత్రి రాజీవ్ ప్రతాప్‌రూడీ నుంచి నిధులు పొంది ఆమె దారి మళ్లించారని ఆరోపించారు.

# ఫోర్టిఫైడ్ బియ్యం సరఫరాకు రాష్ట్ర సర్కార్

**హైదరాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** భారత ఆహార సంస్థ (ఎఫ్‌సిఐ) మార్గదర్శకాలకు అనుగుణంగా ఫోర్టిఫైడ్ బియ్యాన్ని సిఎమ్మార్‌గా ఇచ్చేందుకు తెలంగాణ సర్కార్ సర్వసన్నద్ధమైంది. మొత్తంగా రాష్ట్రంలోని 2,760 రైస్ మిల్లులు అతి తక్కువ వ్యవధిలో ఫోర్టిఫైడ్ బియ్యాన్ని సరఫరా చేయడానికి బ్లెండింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను సైతం ఇప్పటికే ఏర్పాటు చేశాయి. కస్టమైజ్డ్ మిల్లింగ్ రైస్ డెలివరీ ప్రక్రియలో పాల్గొనేందుకు మిల్లర్లలో ఎవరైనా ఆసక్తి కలిగి ఉంటే బ్లెండింగ్ యంత్రాల ఏర్పాటు తప్పనిసరి అని రాష్ట్రం స్పష్టం చేసింది. 2022-23 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ నుండి ఇప్పటి వరకూ తెలంగాణ 77 లక్షల టన్నుల ఫోర్టిఫైడ్ బియ్యాన్ని లెవీగా పంపిణీ చేసింది. అయితే ఇందులో నిబంధనలకు అనుగుణంగా లేవని 10 వేల టన్నుల బియ్యాన్ని కేంద్రం తిరస్కరించింది. ఈ నేపథ్యంలో గత అగస్టు నుండి జరిగిన డెలివరీలన్నీ ఫోర్టిఫైడ్ బియ్యం మాత్రమే. కేంద్రం నిబంధనలకు అనుగుణంగా లెవీ బియ్యం సరఫరాకు అవసరైన స్టాండర్డ్ ఆపరేషన్ విధానాలను సవరించడం జరిగింది. ఈ నేపథ్యంలో అగస్టు నుండి కేవలం ఫోర్టిఫైడ్ బియ్యాన్ని మాత్రమే పంపిణీ చేస్తోంది. అయితే సంక్షేమ హాస్టళ్ల అవసరాలకు అనుగుణంగా సరఫరా చేయబడింది మాత్రం మినహాయింపు ఉంది. హాస్టళ్లకు సరఫరా చేసే పరిమాణం నెలకు దాదాపు 8 వేల టన్నులుగా ఉంటుంది.

వార్త

మానవత్వం విజయం పొందాలంటే సాత్వికశక్తి అవసరం.

-బాబా ఆమ్టే

# భద్రత కంటే రాబడే ముఖ్యమా?

మానవుడి సుఖానికి, సంతోషానికి అభివృద్ధి దోహదం కావాలి. సుఖం కోసం అభివృద్ధి మార్గాలను అన్వేషిస్తాం. రోడ్లు అభివృద్ధికి సోపానాలు అనేది అందరికి తెలిసిందే. మరి ఆ సోపానాలు మృత్యువుకు మార్గాలు అయితే ఎవరికి చెప్పుకోవాలి? ఏమని చెప్పుకోవాలి? దేశంలో రోడ్డు ప్రమాదాలలో మరణించేవారి, క్షతగాత్రులయ్యేవారిసంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. రహదారి భద్రత విషయంలో ఎన్నోసార్లు న్యాయస్థానాలు అటు కేంద్రాన్ని, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించాయి. పెద్ద పెద్ద ప్రమాదాలు జరిగినప్పుడో లేక ప్రముఖులు ఎవరైనా ప్రమాదాల్లో చనిపోయినప్పుడో అన్ని స్థాయిల్లో చర్చలు జరుగుతాయి. నివారణ చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించిడం,ఆ తర్వాత మరిచిపోవడమో, లేక మరిచిపోయినట్లు నటించడమో ఆనవాయితీగా మారిపోయింది. ఫలితంగా యేడాదియేడాదికి ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. ఈ రోజు, ఆరోజు అనికాదు దేశంలో రక్తసిక్తం కాని రోజంటూ ఉండదు. మొన్న ఆదివారం తెలంగాణకు చెందిన ఎనిమిది మంది మిత్రుల బృందం పయనిస్తున్న వాహనం మహారాష్ట్రలోని అమరావతి జిల్లా చిక్కల్‌దార్ సమీపంలో ఘాట్‌రోడ్డుపై అదుపు తప్పడంతో రెండు వందల అడుగుల లోతు లోయలో పడిపోయింది. నలుగురు అక్కడికక్కడే మరణించగా మరో నలుగురు తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడుతున్నారు. అంతకుముందు రోజు చిత్తూరుజిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మరణించగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. బుధవారం నల్గొండ జిల్లాలో జరిగిన రోడ్డ ప్రమాదంలో ఐదుగురు మరణించారు. రహదారి భద్రతలో వేగంకన్నా ప్రాణం మిన్నఅనే ప్రధాన సూత్రాన్ని పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నారు. అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చర్యలు చేపడుతున్నాయి. కోట్లాది రూపాయలు గుమ్మరిస్తున్నారు. మరొకపక్క గంటకు రెండువందల కిలోమీటర్లకుపైగా దూసుకువెళ్లే అత్యంత సాంకేతిక పరిజ్ఞానంతో భద్రతాపరమైన ఏర్పా ట్లతో వాహనాలను తయారు చేస్తున్నారు. ఇంకొకపక్క ప్రమాద నివారణకు తీసుకోవాల్సిన చర్యలు ఎప్పటికప్పుడు ప్రకటిస్తున్నారు. నిబంధనల మీద నిబంధనలు పెడుతున్నారు. అయినా ప్రమాదాల సంఖ్యఅంతకంతకు పెరుగుతున్నది. ప్రపంచ వ్యాప్తంగా ప్రమాదాల పెరుగుదలలో భారతదేశం అగ్రస్థానంలో ఉందని చెప్పొచ్చు. ప్రపంచ వ్యాప్తంగా యేటా రహదారి ప్రమాదాల్లో దాదాపు పద్నాలుగు లక్షలమందికి పైగా ప్రాణాలు కోల్పోతున్నట్లు అంచనా. భారత్‌లో 2018లోనే దాదాపు లక్షాయాభైవేల మంది చనిపోయారు. ప్రపంచంలోని మోటారు వాహనాల్లో భారత్‌లో ఉన్నది రెండు శాతం మాత్రమే. అయినా మొత్తం రహదారి ప్రమాదాల్లో పదకొండు శాతం భారత్‌లోనే జరగడం ఆందోళనేకాదు ఆవేదనకలిగిస్తుంది. ఇక ప్రమాదాల్లో క్షతగాత్రులయ్యేవారి సంఖ్య అంచనాలకే అందడం లేదు. కొందరు శాశ్వత వికలాంగులుగా మారిపోతున్నారు. ఆస్తినష్టం కూడా భారీగానే జరుగుతున్నది ఆస్ట్రేలియా, బ్రిటన్ తదితర దేశాల్లో ఆయా ప్రభుత్వాలు సమర్థవంతమైన చట్టాలు తీసుకురావడంవల్ల కొంతవరకు ప్రమాదాలు నియంత్రించగలిగాయి. భారత్‌లో ప్రయత్నాలు జరుగుతున్నా ఆశించిన లక్ష్యానికి చేరుకోలేకపోతున్నారు. 2014 జూన్‌లో అప్పటి కేంద్రమంత్రి జోగినాథ్ ముండే రహదారి ప్రమాదంలో మరణించినప్పటి నుంచి ఈ రహదారి ప్రమాదాలను తగ్గించేందుకు ప్రయత్నాలను తీవ్రతరం చేశారు. 2020 నాటికి రహదారి ప్రమాదాల మరణాలను సగానికి తగ్గించాలంటూ బ్రెసిలియా ఒప్పందంపై భారత్ సంతకం చేసిన తర్వాత నూతన బిల్లుకు రూపకల్పన జరిగింది. మోటార్ వాహనాల సవరణ బిల్లు 2019కి పార్లమెంటు ఆమోదముద్ర వేసింది. నిబంధనలను అతిక్రమించే వాహనదారులపై భారీగా జరిమానాలను విధించాలని ప్రతిపాదించింది. ఈ చట్టంతోనైనా కొంతలో కొంత మార్పువస్తుందని ఆశించారు.కానీ తగ్గడం అటుంచి పెరిగిపోతున్నాయి. ఇక ఈ ప్రమాదాల్లో మరణించేవారి మృతదేహాలను కడసారి చూపులకైనా ఇంటికి తీసుకువెళ్లాలని మనసులో ఉన్నా ఆర్థిక పరిమితుల దృష్ట్యాఎందరో ప్రమాదం జరిగిన ప్రదేశంలోనే ఖననం చేసి వెళ్లిపోతున్నారు. ఇక ఒంటరిగా ప్రయాణం చేస్తూ ప్రమాదాలకు గురై, ఏ ఆధారం లేక గుర్తింపునకు నోచుకోలేకమరణించే వారివి అనాధశవాలుగా మిగిలిపోతున్నాయి. మరికొన్ని ప్రమాదాలు వెలుగు చూడకుండా పోలీసు రికార్డులకు ఎక్కకుండా కనుమరుగైపోతున్నాయి. ఈ ప్రమాదాలకు ఎన్నో కారణాలున్నా మద్యం కీలకపాత్ర పోషిస్తుందనేది అందరికి తెలిసిన బహిరంగ రహస్యమే. ఈ మద్యానికి మాదకద్రవ్యాలు తోడౌతున్నాయి. అయినా ఆదాయ ఆరాటంలో మద్యాన్ని వదిలిపెట్టలేకపోతున్నారు. రహదారుల పక్కనే అందుబాటులో ఉండేవిధంగా మద్యం షాపులు పెట్టించి అమ్మేందుకు ప్రభుత్వాలే ప్రోత్సహించడం దురదృష్టకరం. దీనివల్ల ఆదాయం పెరుగుతుండవచ్చు. కానీ జరుగుతున్న అనర్థాలను పట్టించుకోకపోవడం విచారకరం. ఒకపక్క మద్యం సేవించండి, ప్రభుత్వ ఆదాయాన్ని పెంచండి అంటూ మరొకపక్క మద్యం తాగి వాహనాలను నడిపితే శిక్షలు తప్పవని హెచ్చరిస్తూ కేసులు పెట్టి భారీగా జరిమానాలు విధించి ఖజానాను నింపుకోవడం ఎంతవరకు సమంజసం? ఇప్పటికైనా పాలకులు ఆదాయమే లక్ష్యంగా వ్యవహరించడమాని మానవతాదృష్టితో ప్రమాదాల నివారణకు నడుంకట్టాలి. ఇలాగే నిర్లక్ష్యం చేస్తే వాహనాలు మృత్యుదేవతల్లా రోడ్లపై వీరవిహారం చేసి వేలాది మంది ప్రాణాలను బలికొనక తప్పదు.

సరైన ప్రదేశంలో, సరైన విషయం చెప్పడం ఎంత అవసరమో, తగనిచోట, తగనిమాట చెప్పకుండా ఉండటం అంతే అవసరం.



రాల్ఫ్‌వాల్డో ఎమర్సన్

మూర్ఖులకు వివేకం బోధించడం వృధా, శ్రమ. బొగ్గును ఎంత కడిగినా తెల్లబడదు.



కబీరు

## ప్రజావాక్కు



### ఓటు రాజకీయాలు

రెండువేల పద్నాలుగుకి ముందు గ్యాస్ సిలిండర్ ధర 400 రూపాయలు ఉండేది. బిజెపి ప్రభుత్వం ఏర్పడ్డాక దాని ధర పెరిగి పెరిగి 1200 రూపాయలు అయింది. రాఖీ పండగ సందర్భంగా మోడీ మహిళలకు ఇస్తున్న కానుక అంటూ బండ ధరను 200 రూపాయలు తగ్గించి వెయ్యికి అందిస్తున్నారు. ఇదీ ఎక్కువే కదా! ఐదు రాష్ట్రాలలో ఎన్నికలు జరగవలసి ఉంది కాబట్టి ఈ మాత్రమైనా తగ్గించారు. లేకుంటే ఈ తగ్గుదలా ఉండేది కాదు. మరోవంక లోక్‌సభ, రాష్ట్రాల శాసన సభ ఎన్నికలు ఏకకాలంలో జరిపితే తమకే విజయావకాశాలు అధికంగా ఉంటాయనే ఉద్దేశ్యంతో జమిలి ఎన్నికల ప్రతిపాదన తెచ్చింది.ప్రతిపక్షపార్టీలు బలపడక ముందే ఎన్నికలు నిర్వహించాలని తొందరపడుతోంది. గతంలో కూడా ఎన్నికలుజరిగే ముందు పుల్వామా సంఘటన చోటు చేసుకుంది. దాన్ని ప్రచారం చేసుకుని లబ్ధి పొందింది. తన స్వార్థ ప్రయోజనాలకోసమే బిజెపి పనిచేస్తుంటుందని చెప్పడానికి ఈ చర్యలే ఉదాహరణ.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### నినాదంగానే మిగిలిన నిరుద్యోగం

ఏడు దశాబ్దాల స్వాతంత్ర్య భారత్‌లో పేదరికం, నిరుద్యోగ నిర్మూలన ఒక నినాదంగానే మిగిలిపోయింది. పేదరికం నిరుద్యోగం పరస్పర ప్రభావిత అంశాలు. పేదరికం, నిరుద్యోగానికి దారితీస్తేనిరుద్యోగం పేదరికాన్ని విస్తృతపరుస్తుంది. నిరుద్యోగ యువత సామాజిక అశాంతికి దారితీయడం శోచనీయం. దేశ యువత నిరాశ నిస్పృహల్లో చిక్కుకొని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.పాలక పార్టీలు ప్రతిపక్ష పార్టీలు యువతను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకునే సంస్కృతి మారాలి. ప్రతి రాజకీయ పార్టీయువత సాధికారిత సాధనదిశగా శిక్షణ అవగాహన చైతన్య సదస్సులు,నిర్వహించి యువతను తీర్చిదిద్దాలి. ప్రభుత్వభృతి పెన్షన్‌మీద ఆధారపడేవిధానాలకు స్వస్తి పలకాలి.

-ఎన్. కనకయ్య, హైదరాబాద్

### దొరికేంతవరకే దొరలు

చిదంబరం,మనీష్ సిసోడియా, రేవంత్, జగన్, తాజాగా చంద్రబాబు వీరంతాసెలబ్రెటీలు.సమాజంలో పేరు ప్రఖ్యాతులు ఉన్నవారు. ఇలాంటి వారి వద్దకు వెళ్లవలసిన అవసరం పోలీసులకి ఎందుకుఉంటుంది. ఏఆధారాలు లేకుండా అదుపులోకి ఎందుకు తీసుకుంటారు. అనవసరంగా పెద్ద మనుషుల వరకు వెళ్లి వారు తమ డిపార్టుమెంటుకి చెడ్డపేరు ఎందుకుతెచ్చుకుంటారు. అని కనీసపు ఆలోచన చేయకుండా అందరు పోలీసులనే తప్పుపడుతుంటారు.

-శ్రీవిద్య, హైదరాబాద్

### మహిళాబిల్లు చరిత్రాత్మకం

లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల్లో మహిళలకు 22 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 'నారీ శక్తి వందన్ అధినీయం'కు లోక్‌సభ ఆమోదం తెలపడం చారిత్రాత్మకం.మహిళా రిజర్వేషన్ బిల్లును లోక్‌సభ ఏకగ్రీవంగా ఆమోదించడం దేశ చరిత్రలోనే సంచలన మార్పుగా అభివర్ణించవచ్చు. రాజ్యాంగ సవరణ బిల్లుకు సంబంధించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 368(2) ప్రకారం ఈబిల్లు ఆమోదం పొందడం దీని ప్రకారం సభలోని మొత్తం సభ్యులు మూడింట రెండోవంతు మంది మద్దతు తెలపాల్సి ఉండగా 454మంది ఎంపిలు అనుకూలంగా ఇరువురు ఎంపిలు వ్యతిరేకంగా ఓటు వేయడం సుమారు ఎనిమిది గంటల పాటు సుదీర్ఘంగా జరిగిన చర్చలో 60 మంది ఎంపిలు పాల్గొని అందులో 27మంది మహిళా ఎంపిలు పాల్గొని బిల్లుపై అధికార విపక్షసభ్యులు, విమర్శలు, వాదోపవాదాలు జరిగి ఎట్టకేలకు ఈబిల్లు పాస్ అయింది.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### అనవసర రాద్ధాంతం

రాజకీయ నాయకుడు ఎవరైనా అరెస్ట్ అవగానే జరగరానిదేదో జరిగిపోయినట్టు బ్రహ్మాండంబద్ధలైపోయినట్టు మా నాయకుడిని అరెస్టు చేయడం అన్యాయం. అక్రమం అంటూ గొడవ చేయడం హింసకు పాల్పడటం పాలక పార్టీ వారే పనిచేస్తారంటూ నెపం వారిపై నెట్టేయడం రాజకీయ పార్టీల వారికి మామూలైపోయింది. జగన్‌అరెస్టు అయినప్పుడు కూడా ఇలానే జరిగింది. ఆయనపై కక్షగట్టి అరెస్టు చేయించారని అప్పట్లో జగన్ అభిమానులు రెచ్చిపోయి విధ్వంసం సృష్టించారు. కాంగ్రెస్ పార్టీతో కుమ్మక్కై చంద్రబాబు నాయుడే జగన్‌ను అరెస్టు చేయించారని వారిని బాగాతిట్టుకున్నారు.శాపనార్థాలుపెట్టారు.ఇప్పుడు చంద్రబాబువిషయంలోను అలానే జరుగుతోంది. చంద్రబాబు అరెస్టుకు జగనే కారణమంటున్నారు. అందరూ ఆయన్నే నిందిస్తున్నారు. ఎవరు కరెక్ట్? ఎవరు రాంగ్? ప్రజలు ఎవర్ని నమ్మాలి?

-మిథునం, హైదరాబాద్

### మినీ బస్‌డిపోలు ఏర్పాటు చేయాలి

రెండుతెలుగురాష్ట్రాల్లో మినీబస్‌డిపోలు ఏర్పాటు చేయాలి. మినీ డిపోలుంటే బస్సులకు ఇంధనం మార్చుకోవడానికి, టిక్కెట్ మిషన్‌లు మొరాయిస్తే మార్చుకోవడానికి అవకాశం కూడా ఉంటుంది.పాలకులు ఇచ్చినవాగ్దానాలలో మినీ బస్ డిపోలుకూడాఉన్నాయి.సత్వరం మినీబస్‌డిపోలు ఏర్పాటుకు సంబంధిత అధికారులతో ప్రతిపాదనలు తీసుకొని నిర్మితమయ్యే విధంగా చూడాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మోసాల ఊబిలో బ్యాంకులు!

బ్యాంకింగ్ వ్యవస్థ ఎంత అభద్రతతో కొనసాగుతున్నదో జరిగిన,జరుగుతున్న ఈ మోసాలు రుజువు చేస్తున్నాయి.ఎన్ని చట్టాలున్నా నిబంధనలు ఎంత కఠినతరం చేసినా తనిఖీ వ్యవస్థలను ఇవి అమలు చేసి బ్యాంకుల్లోని ప్రజాసొమ్మును కాపాడేందుకు నెలనెలా వేలు,లక్షల రూపాయల జీతభత్యాలు తీసుకుంటున్న అధికారగణంఉన్నా ఈ దోపిడీ మాత్రం ఆగడంలేదు. బ్యాంకులను మోసంచేసి ఇలా వేల కోట్లు దోచుకోవడం ఇది మొదటిది కాదు. చివరిది కూడా కాదు. ఇప్పటికే ఎందరో ఘరానాపెద్దలు వేలాది కోట్లరూపాయలను బ్యాంకులకు టోపీపెట్టి విలాసవంతమైన జీవితాన్ని విదేశాల్లో గడుపుతున్నారు.

దామెర్ల సాయిబాబ

ఒక్కసారి మోసపోతే దగా చేసిన వారి తప్పు. రెండోసారి దగా పడితే మోసపోయిన వారిది కూడా తప్పంటారు పెద్దలు. ఒకసారి కాదు రెండుసార్లు కాదు స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచీ వందల సార్లు పాలకులు మోసపోతూనే ఉన్నారు. అధికారంలో ఎవరు ఉన్నా, కారణాలు, కారకులు ఎవరైనా,ఈ దోపిడీ యధేచ్ఛగానే జరుగుతున్నది. ఎన్నివేల కోట్ల రూపాయలు అక్రమార్కుల పాలయ్యాయో లెక్కలకు అందకపోవచ్చు. బ్యాంకుల్లో ఉన్న ప్రజాసొమ్మును భోంచేయడం, విదేశాలకు పారిపోవడం పరిపాటిగా మారిపోతున్నది.వజ్రాల వ్యాపారి నీరవ్‌మోడీకానీ అంతకుముందు పారిశ్రామికవేత్త విజయ్‌మాల్యాకానీ బ్యాంకులను వేలాదికోట్ల రూపాయలు మోసంచేయడం ఆవేదనే కాదు ఆందోళన కలిగిస్తోంది. వారు,వారి సన్నిహితులు దేశసరిహద్దులు దాటిపోయిన తర్వాత కానీ పాలకులు కళ్లుతెరవలేదు. బ్యాంకింగ్ వ్యవస్థ ఎంత అభద్రతతో కొనసాగుతున్నదో జరిగిన, జరుగుతున్న ఈమోసాలు రుజువుచేస్తున్నాయి. ఎన్నిచట్టాలున్నా నిబంధనలు ఎంత కఠినతరం చేసినా తనిఖీ వ్యవస్థలను ఇవి అమలుచేసి బ్యాంకుల్లోని ప్రజాసొమ్మును కాపాడేందుకు నెలనెలా వేలు, లక్షలరూపాయలు జీతభత్యాలు తీసుకుంటున్న అధికారగణం ఉన్నా ఈదోపిడీ మాత్రం ఆగడంలేదు. బ్యాంకులను మోసంచేసి ఇలా వేలకోట్లు దోచుకోవడం ఇది మొదటిది కాదు.చివరిది కూడా కాదు. ఇప్పటికే ఎందరో ఘరానా పెద్దలు వేలాది కోట్లరూపాయలను బ్యాంకులకు టోపీపెట్టి విలాసవంతమైన జీవితాన్ని విదేశాల్లో గడుపుతున్నారు. చట్టాలున్నా,నిబంధనలున్నా జంకుగొంకు లేకుండాపోతున్నారు. అంతేకాదు అటు దర్యాప్తు అధికారులపట్ల కూడా పెద్దగా భయభక్తులు లేకుండాపోయాయి. కర్రలేని వారిని గొర్రెకూడా కరుస్తుందంటారు.అలాఉంది మన దర్యాప్తు అధికారుల పరిస్థితి. చట్టంలో కూడా కొన్ని లోపాలు ఉన్నాయనేది కూడా నిజమే కావచ్చు. మన రాజ్యాంగ నిర్మాతలు కులమత, వర్గ లింగబేధాలు లేకుండా అందరికీ సమానంగా వర్తించేవిధంగా శాసనాలతో రాజ్యాంగాన్నిరూపొందించారు. అవి నిష్పక్షపాతంగా అమలుచేస్తారనే ఆశించారు. కానీ అమలు చేయాల్సిన కొందరు అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు లొంగి, దక్షిణలకు ప్రలోభపడో చట్టాన్ని తమకు అనుకూలంగా మార్చుకుంటారని నాటి రాజ్యాంగ నిర్మాతలు ఊహించలేకపోయారు. ఫలితంగా వందలాది కరుడుకట్టిన నేరస్తులు ప్రజలను వంచించి కోట్లాదిరూపాయలు పంచుకుంటున్న వైట్‌కాలర్ నేరస్తులు తప్పించుకోగలుగుతున్నారు. సమర్థవంతంగా దర్యాప్తు జరిపి పటిష్టంగా రికార్డులు తయారుచేసి అవసరమైన సాక్ష్యాలతో కోర్టు ముందు నిలబెట్టి నేరాన్ని రుజువుచేయడంలో అధికారులు విఫలం అవుతున్నారు. కొన్నిసార్లు పరిస్థితుల ప్రభావం వల్ల దర్యాప్తు సక్రమంగా ముందుకు నడవకపోతే మరికొన్ని సందర్భాల్లో అధికారులే కేసు వీగిపోయేలా తయారుచేస్తున్నారు. మరికొన్ని సందర్భాల్లో అధికారులు సకల అవస్థలుపడి కోర్టులముందు రుజువులు సర్వంసిద్ధం చేసినపుడు రాజకీయ కారణంగా పాలకులు మోకాలొడ్డిన సందర్భాలున్నాయి. ఇలాంటి పాలకుల చర్యలు సమర్థవంతంగా దర్యాప్తుచేసే అధికారుల్లో నిస్పృహ పెంచుతున్నారు. ఇక చట్టం అప్పటిపరిస్థితులకు అనుగుణంగా తయారుచేసిన సిఆర్‌పిసి, ఐపిసి నిబంధనలను కాలానుగుణంగా సవరించాలనే దర్యాప్తు అధికారుల వాదన కూడా సమంజసమే కావచ్చు. కానీ ఉన్న నిబంధనలను, చట్టాలను ఏమేరకు నిష్పక్షపాతంగా అమలు చేస్తున్నారనేదే ప్రశ్న. ధనిక, పేద తేడాలేకుండా ఎంతవరకూ చిత్తశుద్ధితో వ్యవహరించగలరనేదే ముఖ్యం. నిరుపేదలు పోలీస్ స్టేషన్‌కు వస్తే ఎలా వ్యవహరిస్తారో, వారిని ఏదో నేరంలో అదుపులోకి తీసుకున్నపుడు ఎలా ప్రవర్తిస్తారో అలాగే ఘరానా పెద్దల విషయంలో ఎలాంటి ట్రీట్‌మెంట్ ఇస్తారో ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. అందుకే వైట్‌కాలర్ నేరాలు అంతకంతకూ పెరుగుతున్నాయి. మద్యం వ్యాపారి విజయ్‌మాల్యా కేసునే తీసుకుందాం. ఆయన మోసం 2011లోనే ఆరంభమైంది.అయినా 2016వరకు ఫిర్యాదు చేయడానికి కూడా బ్యాంకులు ముందుకు రాలేదు.ఆయన వెనుకవున్న రాజకీయశక్తి అలాంటిది. భారతీయ బ్యాంకులకు ఆయన దాదాపు తొమ్మిదివేల కోట్లకుపైగా టోకరా వేసారు. 2016లో పలు బ్యాంకులు సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించాయి.ఆయన విదేశాలకు వెళ్లకుండా ఆదేశాలివ్వాలని,సుప్రీంకోర్టును చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆశ్రయించారు. న్యాయస్థానం స్పందించేలోగా ఆయన విదేశాలకు వెళ్లిపోయారు.

## ఒక్క మాట

ఆయన 2017లో లండన్‌లో అరెస్టు అయిన వెంటనే బెయిల్ దొరికింది. భారత్‌కు తీసుకువచ్చేందుకు దర్యాప్తు అధికారులు చేస్తున్న ప్రయత్నాలు ఇంకా కొలిక్కిరాలేదు. ఇపుడు వడ్డీతోకలిసి దాదాపు అప్పు 20వేల కోట్లవరకూ చేరి ఉండవచ్చు. ఆ సంగతి అటుంచితే కేసు దర్యాప్తుకు ఎన్నికోట్లు ఖర్చుపెట్టారో?ఎన్ని వ్యయప్రయాసలకు లోనవుతున్నారో? లెక్కకు అందదు. ఇక సాఫ్ట్‌వేర్ కంపెనీ సలహాదారుగా పనిచేసిన దీపక్ తల్వార్ ఆదాయం పన్ను ఎగవేయడంలో బ్రిటిష్ వర్జిన్ ఐలాండ్స్ లాంటిప్రాంతాలనుంచి పెద్ద ఎత్తున లావాదేవీలు జరిపారు. భారీగా మోసం చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఆయుధాల వ్యాపార రంగంలో అత్యంత వివాదాస్పదుడుగా పేరుపొందిన సంజయ్‌భండారి ఇంటిపై జరిపిన దాడుల్లో రక్షణశాఖ కొనుగోళ్లకు సంబంధించిన అత్యంత రహస్య కీలక సమాచారం లభించింది. అధికారిక రహస్య చట్టాల కింద ఢిల్లీలోని న్యాయస్థానం ఆయన్ను నేరస్తుడిగా ప్రకటించింది. దర్యాప్తు అధికారులు అప్రమత్తం అయ్యేలోగా ఆయన విదేశాలకు పారిపోయారు. ఇలా ఎన్నో కేసులను ఉదహరించవచ్చు. ఇక పలు బినామీ కంపెనీల పేరుతో ఖాతాలను తెరిచి బ్యాంకులను భారీగా మోసం చేసారన్న ఆరోపణలపై ఆంధ్రాబ్యాంకు మాజీ డైరెక్టర్ ఒకరిని 2018లో అరెస్టుచేసారు. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర పూణె జోన్ మాజీ అధిపతి దాదాపు800 కోట్లరూపాయలకుపైగా దగాచేసారని 2017లోనే సిబిఐ అరెస్టుచేసింది. నిబంధనలను అతిక్రమించి ఒక సరుకు రవాణా కంపెనీకి ఫోర్జరీ పత్రాల ఆధారంగా 2800 కోట్లరూపాయలు రుణం ఇచ్చినట్లు ఆయన ఆరోపణలు ఎదుర్కొన్నారు. అలాగే కెనరా బ్యాంకు, విజయా బ్యాంకులను మోసంచేసి దాదాపు 790 కోట్లరూపాయలమేరకు రుణం పొంది ఆ సొమ్ము ఇతర అవసరాలకు మళ్లించిన కేసులో అజిత్‌గ్రూప్ డైరెక్టర్‌ను పోలీసులు అరెస్టుచేసారు. ఈగ్రూపు సంస్థలు దాదాపు 11 వేలకోట్లకుపైగా అప్పులుతీసుకుని తిరిగి చెల్లించలేకపోతున్నాయి. స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా సారథ్యంలో 25 బ్యాంకుల కన్సార్టియం కోల్‌కత్తాకు చెందిన జ్యూయలెరీ హౌస్‌పేరుతో అప్పులు తీసుకుని రెండువేల కోట్లకుపైగా నష్టం చేకూర్చినందుకు ఆ సంస్థ ప్రమోటర్‌ను అరెస్టుచేసారు. న్యూఢిల్లీలోని బ్యాంక్ ఆఫ్ బరోడా అశోక్ విహార్‌శాఖలోని 2016లో ఐదువేల కోట్ల విదేశీ మారకద్రవ్యం బదలీ కుంభకోణం వెలుగు చూసింది. ఈకేసులో మనీష్‌తోపాటు మరోనలుగురు దర్యాప్తు అధికారులను అరెస్టు చేసారు. గుజరాత్‌కు చెందిన ఏబీజీ షిప్‌యార్డు లిమిటెడ్ సంస్థ 2012-2017 మధ్యకాలంలో దాదాపు 22వేలకోట్ల రూపాయలకుపైగా బ్యాంకులకు ఎగనామం పెట్టింది. ఈ సంస్థ చేతిలో మోసపోయింది ఒకటోరెండో కంపెనీలు కాదు. ఏకంగా 28బ్యాంకుల కన్సార్టియంకు కుచ్చు టోపి పెట్టింది. ఈ దగా ఒకటి రెండేళ్లలో జరగలేదు ఎన్నో ఏళ్లుగా జరుగుతున్నా దాదాపు 90కి పైగా సంస్థలకు బ్యాంకుల నుండి తీసుకొన్న డబ్బు మళ్లిస్తున్నా పసిగట్టలేకపోయారంటే ఏమనుకోవాలి? ఇలా చెప్పుకుంటూపోతే గత రెండుమూడు దశాబ్దాలుగా బ్యాంకులను మోసం చేసే ఘరానా పెద్దలు పెరిగిపోతున్నారు. ఇందులో ఆయా బ్యాంకులకు సంబంధించిన కొందరు అధికారులు కూడా చేతులు కలుపుతున్నారనేది కాదనలేని వాస్తవం. 2019-20 ప్రభుత్వరంగ బ్యాంకుల్లో 4,413 మోసాలు జరిగి లక్షానలభైఎనిమిదివేల కోట్ల మేర దగా చేశారు. ప్రైవేట్ బ్యాంకుల్లో కూడా ముప్ఫైనాలుగువేల కోట్లవరకు దగా జరిగినట్లు రిజర్వుబ్యాంకు నివేదిక వెల్లడించింది. సాధారణ ఖాతాదారుడు బ్యాంకుకువెళ్లి లక్షరూపాయలు అప్పుకావాలంటే సవాలక్ష ప్రశ్నలు అడుగుతారు. నెలల తరబడి బ్యాంకుచుట్టూ తిప్పించుకుంటారు. ఇచ్చే రుణానికి నాలుగురెట్లు అదనంగా విలువ ఉన్నఆస్తులను తనఖా పెట్టుకుంటారు. మూడు వాయిదాలు కట్టకపోతే ఎన్‌పిఎ అంటూ, ఆస్తుల రికవరీ, పత్రికా ప్రకటనలు ఇచ్చి నానాయాగీ చేస్తారు. ఇటీవల కాలంలో అప్పుల వసూళ్లకు బ్యాంకులు ప్రైవేటు వ్యక్తులను నియమించుకుంటున్నాయి. కొన్ని బ్యాంకులైతే ఈ అప్పులను వసూలు చేయడంలో వడ్డీ వ్యాపారస్తులను మించిపోతున్నాయి. కానీ అదే బ్యాంకు యాజమాన్యాలు పెద్దల విషయంలో ఇందుకు పూర్తి విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయి. రాజకీయ పలుకుబడితోనో, లేక దక్షిణలు సమర్పించుకుంటూనో ఏదో రకంగా డబ్బు సంపాదించ గలిగితే తమను ఎవరూ ఏమీ చేయలేరనే భావన రోజురోజుకూ పెరిగిపోతున్నది. అందుకే ఒకరిని మించి ఒకరు పోటీపడి ఇటు ప్రజలను అటు బ్యాంకులను మోసం చేసి కోట్లకు పడగలెత్తుతున్నారు. వైట్‌కాలర్ నేరాలు ప్రధానంగా బ్యాంకును మోసంచేసే వారిపై మరింత కఠినంగా వ్యవహరించాలి. అవసరం అయితే చట్టాన్ని సవరించాలి. ●

# చింతలపూడి ఎత్తిపోతలు పూర్తయ్యేనా?

కె.శ్రీనివాస్

ఎన్నికల సమయం దగ్గరకు రావడంతో మళ్లీ తెరపైకి చింతలపూడి ఎత్తిపోతల పథకం వచ్చింది. గత నాలుగున్నర ఏళ్లుగా చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులుఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ముందుకు సాగలేదు. మరలా అధికార ప్రధాన ప్రతిపక్షపార్టీలు మాత్రం హామీలతో చింతలపూడి ఎత్తిపోతల పథకం ప్రాంత రైతులు, ప్రజలపై మోసపూరిత హామీల వర్షం కురిపిస్తున్నాయి. 2008లో వైయస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చింతలపూడి ఎత్తిపోతలు పథకం రూ.1701 కోట్ల అంచనాతో ఫేజ్-1 పనులు ప్రారంభించారు. ఆ తర్వాత 2017లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని ఫేజ్-2 డిజైన్ రూపొందించారు. ఈ డిజైన్ ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి, ఉమ్మడి కృష్ణాజిల్లా పరిధిలో తొమ్మిది నియోజకవర్గాలకు సాగు, తాగునీరును అందించేందుకు గోదావరి జలాలను ఎత్తిపోసేందుకు చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులను ప్రారంభించారు. ఈ ఎత్తిపోతలు పథకం ద్వారా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని రెండులక్షల ఎకరాల నూతన ఆయకట్టుకు, కొవ్వాడ కాలువ ప్రాజెక్టు కింద ఉన్న 17వేల ఎకరాలకు, ఎర్రకాలువ ప్రాజెక్టు కింద ఉన్న 28వేల ఎకరాలకు, తమ్మిలేరు ప్రాజెక్టు కింద ఉన్న25వేల ఎకరాలకు,ఉమ్మడి కృష్ణా జిల్లా పరిధిలోని నాగార్జున సాగర్ ఎడమ కాలువ జోన్-3 పరిధిలో ఉన్న2లక్షల 10వేలఎకరాల ఆయకట్టు స్థిరీకరణ మొత్తం కలిపి నాలుగు లక్షల 80వేల ఎకరాలకు సాగునీటి సౌకర్యం కల్పించేలా డిజైన్ రూపొందించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి, ఉమ్మడి కృష్ణాజిల్లాల పరిధిలో పోలవరం, చింతలపూడి దెందులూరు, నూజివీడు, గోపాలపురం నందిగామ, మైలవరం తిరువూరు ప్రస్తుత (ఎన్టీఆర్‌జిల్లా) గన్నవరం (ప్రస్తుత కృష్ణాజిల్లా) 9 నియోజకవర్గాల్లో 33 మండలాల్లో నాలుగు లక్షల 80వేల ఎకరాలకు సాగునీటితోపాటు 410 గ్రామాలకు



21 లక్షల జనాభాకు తాగునీరు అందించబడుతుంది. 200 చెరువులలో నీటిని నింపుకోవడానికి 10 లిఫ్టులు కింద 35వేల ఎకరాలకు పరోక్షలబ్ధి చేకూరుతుంది. మొదట ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని రెండులక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఈపథకం రూపొందించారు. ఆ తర్వాత ఈ పథకాన్ని ఉమ్మడి కృష్ణాజిల్లాలకు కూడా విస్తరింపచేసి రూ.4909.80 కోట్ల రూపాయలతో పరిపాలన ఆమోదం తెలుపుతూ జీవో 94ను 2016 సెప్టెంబర్ 3న ఉత్తర్వులు జారీ చేశారు. జీవో జారీ చేసి ఏడుసంవత్సరాలు పూర్తి అవుతున్నది.ఎన్నికలు సమీపించడంతో అధికార, ప్రతిపక్షపార్టీలకు చింతలపూడి ఎత్తిపోతల పథకం ఎజెండాగా మారింది.తెలుగుదేశం జాతీయ ప్రధానకార్యదర్శి ఈ పథకం మేమే పూర్తిచేస్తాం అని హామీలు ఇస్తున్నారు. మరి వీరి ప్రభుత్వంలో చింతలపూడి ఎత్తిపోతల పథకం భూనిర్వాసితులకు ఎందుకు న్యాయం చేయలేదు. నిర్వాసితులకు న్యాయమైన పరిహారం ఇచ్చి ఉంటే ప్రాజెక్టు పనులు మరింత ముందుకు సాగి ఉండేవి. అధికారంలోకి వచ్చిన వెంటనే భూనిర్వాసిత రైతులకు న్యాయంచేస్తాం, ప్రాజెక్టు పూర్తి చేస్తాం అని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర సందర్భంగా స్వయంగా చింతలపూడిలో ఇచ్చిన హామీపై ఇప్పుడేమి మాట్లాడుతారు. నాలుగున్నర సంవత్సరాలుగా మాటతప్పం మడమతిప్పం అంటూనే చింతలపూడి ఎత్తిపోతల భూనిర్వాసిత రైతులను పాలకులు మభ్యపెడుతూనే ఉన్నారు. ఎప్పటికప్పుడు రైతుల నెత్తిపై శఠగోపం పెడుతున్నారు.ఎన్నికల సందర్భంగా మాత్రమే పాలక పార్టీలకు చింతలపూడి ఎత్తిపోతలపథకం గుర్తుకురావడం బాధాకరం.రైతులు ప్రజలప్రయోజనాలను పట్టించుకోకుండా ఓట్లకోసం ఈపథకాన్ని వాడుకోవడం అన్యాయం. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈ పథకం భూనిర్వాసిత రైతులకు న్యాయమైన పరిహారం అందించాలి.తగినన్ని నిధులు కేటాయించి ఈపథకాన్ని వెంటనే పూర్తిచేయాలి.రానున్నది ఎన్నికలకాలం.కాబట్టి రైతులు, ప్రజానీకం తమ పోరాటాన్ని కొనసాగించి చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తిఅయ్యేందుకు ఐక్యంగా కృషిచేయాలి. ●

# పేద విద్యార్థులకు 'డిజిటల్ బోధన' అందేనా?

వి.వి.రమణ

డిజిటలైజేషన్ ఉపయోగించడంలో ప్రపంచంలో ఉన్న అన్ని దేశాలు సైతం కొవిడ్-19కు ముందు, తర్వాత అని నిస్సందేహంగా చెప్పుకోవాల్సిందే. ఎంతో అభివృద్ధి చెందిన దేశాలైనా అన్ని విభాగాలలో డిజిటల్ ఉపయోగించడంలో కొవిడ్-19 ముందు కంటే తరువాత పెరిగిందనే చెప్పాలి. ప్రస్తుత యుగంలో ఎంత పెద్ద చదువులు చదివినప్పటికీ టెక్నాలజీ పరంగా అవగాహన లేకపోతే వారిని నిరక్షరాస్యులుగానే భావించే పరిస్థితులు ప్రస్తుతం నెలకొన్నది. అందుకనే భావితరాల వారికి ఇలాంటి పరిస్థితి లేకుండా ఉండటానికి పేద విద్యార్థులకు టెక్నాలజీని అందించడానికి ప్రభుత్వం నిత్యం కృషిచేస్తుంది. గ్లోబలైజేషన్‌లో భాగంగా టెక్నాలజీ గొప్పతనం, ప్రస్తుత యుగంలో వాటి అవసరం గురించి దానిని చిన్నతరగతుల నుండే విద్యార్థులకు అలవాటు చేయదలచి రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థలను డిజిటలైజేషన్ చేసి టెక్నాలజీ ద్వారా ఈనాటికి ఎక్కువ మొత్తంలో డిజిటల్ విద్యను అందించడంలో సఫలీకృతం అవుతున్నదని అనేక విషయాల ద్వారా మనకు తెలుస్తుంది. కొవిడ్-19 సమయంలో వాట్సాప్ గ్రూపులతో ఆన్‌లైన్ తరగతులతో ప్రారంభమై నేడు తరగతి గదులలో స్మార్ట్ టీవీలో, టాబ్స్‌లో, ఆన్‌లైన్ తరగతులు, తరగతి గదుల్లో ఐఎఫ్‌పిల ద్వారా క్లాసులు నిర్వహించడం వరకు పాఠశాలలను డిజిటలైజేషన్ చేసి ప్రపంచంతో మన విద్యార్థులు టెక్నాలజీలో పోటీపడే విధంగా అడుగులేస్తుంది. తరగతి గదిలో బ్లాక్ బోర్డులు, శుద్ధ ముక్కలు నుండి ఇంగ్లీషు ల్యాబ్‌లో సిడి, ఎల్సిడి నుండి తర్వాత గ్రీన్ బోర్డు, వైట్‌బోర్డుల నుండి నేడు టెక్నాలజీలను ఉపయోగించుకుంటూ స్మార్ట్ టివీలతో, ట్యాబ్‌లతో ఆన్‌లైన్ ఐఎఫ్‌పిలతో డిజిటలైజేషన్స్‌లో తరగతులను నిర్వహించుకునే నూతన విధానంలో ప్రభుత్వ బడులు అడుగులు వేస్తున్నాయి. అంతేకాకుండా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎక్కడికెళ్లినా వారి చేతిలో టాబ్స్ ఉండి వాటి ద్వారా కంటెంట్ నేర్చుకునే పరిస్థితులు ప్రస్తుతం ఉన్నాయి. జాతీయ నూతన విద్యావిధానం 2020 ప్రణాళిక సైతం అత్యున్నత నాణ్యత గల విద్య అందరికీ సమానంగా అందుబాటులో ఉండేందుకు పలు విప్లవాత్మక సంస్కరణలు ఆవిష్కరించాలన్నది లక్ష్యం. దీనికి ముందే మన రాష్ట్రంలో విద్యావిధానాలలో భాగంగా విద్యా డిజిటలైజేషన్ కోసం బీజం పడింది. 2020 ఎడ్యుకేషన్ పాలసీ



గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో పాఠశాల విద్యలో 100 శాతం ఉండాలని నిర్దేశించింది. అది రాష్ట్రంలో 98 శాతం సాధించిందని నీతి అయోగ్ కొనియాడింది. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మిగిలిన రెండు శాతం కూడా సాధించడానికి కృషి చేసింది. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో వర్చువల్ తరగతులు నిర్వహిస్తున్నప్పటికీ అవి నామమాత్రంగా కొన్ని స్కూళ్లలోనే ఉండేవి. ఇప్పుడు వాటిని ఆధునీకరించి అంత డిజిటలైజేషన్‌తో పూర్తిగా మార్పు చేయడం ఎంతో శుభపరిణామం. గతంలో ధనిక విద్యార్థులు, పట్టణ విద్యార్థులు ఉపయోగించే ఆన్‌లైన్ తరగతులవైపు డిజిటల్ క్లాస్ వైపు గ్రామీణ విద్యార్థులు, పేదవిద్యార్థులు ఎంతో ఆశగా ఎదురుచూసేవారు. వాళ్లు కూడా టెక్నాలజీని నేర్చుకుని ఉపయోగించాలని కలలుకనే పరిస్థితి ఉండేది. నేడు మన రాష్ట్ర ప్రభుత్వం ఆ కలలను సాకారం చేయడానికి ఎక్కడో మారుమూల ప్రాంతాలలోఉన్న పాఠశాలలను సైతం ఆధునీకరించి తరగతి గదిలో ఐఎఫ్‌పి బోర్డులను ఉపయోగించుకునే అవకాశం అందుబాటులోకి తీసుకొచ్చింది. అంతేకాకుండా విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేసి వాటి ద్వారా విద్యార్థులు టెక్నాలజీ నేర్చుకుని ఆన్‌లైన్ తరగతులను అందిపుచ్చుకుంటున్నారు అంటే కేవలం రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంస్కరణలో చేసిన ఒక గొప్ప విధానపరమైన రూపకల్పన అని చెప్పవచ్చు. డిజిటలైజేషన్‌లో భాగంగా ప్రతి మారుమూల ప్రాంతంలో ఉన్న చిన్న పాఠశాలలకు సైతం డిజిటల్ తరగతులను అందించేందుకు సుమారుగా 45వేల పాఠశాలలకు ఫైబర్ నెట్ కనెక్షన్ అందించేందుకు ప్రభుత్వం కృషి చేసింది. ఫైబర్ కనెక్టివిటీ, ఇంటర్నెట్, ఉపగ్రహాల ద్వారా డిటిహెచ్ విస్తరణ సహాయంతో డిజిటల్ విద్యారంగం నవ్యపదంలో పయనిస్తుంది. ఎంత చదువుకున్నా టెక్నాలజీ తెలియకపోతే వారిని నిరక్షరాస్యులతో సమానంగా చూసే యుగంఇది. అలాంటి సమస్య రాకుండా టెక్నాలజీ, డిజిటల్ యుగంలో దూసుకెళ్లడానికి రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు, వారికి బోధించే ఉపాధ్యాయులకు బైజోస్ కంటెంట్‌తో కూడిన టాబ్స్‌లను పంపిణీ చేయడం కోసం సుమారుగా 685.87 కోట్ల రూపాయలు పేద విద్యార్థుల కోసం విద్యాభివృద్ధి కోసంఖర్చు చేసింది. రాబోవు రోజుల్లో ఈ బడ్జెట్ మరింత పెరిగే అవకాశం ఉంది. ఇదంతా భవిష్యత్ తరానికి పెట్టుబడిగా చెప్పవచ్చు. డిజిటలిజంలో విద్యను అందించేందుకు దాదాపు 1.34 లక్షల మంది ఉపాధ్యాయులకు తరగతి గదిలో టెక్నాలజీని ఉపయోగించే విధానంపై ప్రత్యక్ష శిక్షణ ఇస్తున్నారు. అంతేకాకుండా అన్ని తరగతులకు సంబంధించిన ఉపాధ్యాయులకు సైతం ఆన్‌లైన్ ద్వారా దీక్ష యాప్‌లో కూడా కొన్ని రకాల కంటెంట్‌కు సంబంధించిన ట్రైనింగ్ ఇస్తూనే ఉంటారు. ●

## తెలంగాణ ప్రభుత్వం
## రెవిన్యూ (భూ.సే) శాఖ,
## కలెక్టర్ వారి కార్యాలయం, మహబూబ్‌నగర్
### ఫారం-VII
### రూఢీ ప్రకటన

(చట్టం 30 అఫ్ 2013 యొక్క సెక్షన్ 19 (1) మరియు రూల్ 25 యొక్క సబ్‌రూల్ (1) చూడుడు)

నెం. ఆర్ఇవి/జి1/ఎల్ఎజి/0032/2022-జి-సెక్షన్ తేది: 08.09.2023
గెజిట్ నెం. 26/2023 తేది: 20.09.2023

ప్రజాప్రయోజనార్థము అనగా ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ నిర్మాణం కొరకు మహబూబ్‌నగర్ జిల్లా, మహబూబ్‌నగర్ డివిజన్, హన్వాడ మండలం యొక్క హన్వాడ గ్రామములో మొత్తం 135.30 ఎకరాల భూమి అవసరమై ఉన్నదని కలెక్టర్, మహబూబ్‌నగర్ వారు భావించుచున్నారు.

మహబూబ్‌నగర్ జిల్లా, హన్వాడ మండలం యొక్క హన్వాడ గ్రామములో పై సదరు ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ నిమిత్తం సేకరణ క్రింద ప్రామాణిక కొలతలతో హన్వాడ మండలం యొక్క హన్వాడ గ్రామంలో కొంచెం హెచ్చు తగ్గులతో 135.30 ఎకరాల భూమి అవసరమైనదని ఇట్టి రూఢీ ప్రకటన జారీ చేయబడుచున్నది.

గ్రామం: హన్వాడ మండలం: హన్వాడ జిల్లా: మహబూబ్‌నగర్

| క్రమ సంఖ్య | సర్వే నెం. | టైటిల్ రకం | భూమి రకం | సేకరణ క్రింద విస్తీర్ణం (ఎ.లలో) | ఆసక్తిగల వ్యక్తి పేరు & చిరునామా | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు రకం | సంఖ్య | నిర్మాణాలు రకం | ప్లింత్ ఏరియా |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 718/ఈ/16 | లావుని పట్టా | మెట్ట | 0.04 | ఆశంగారి బాలమ్మ తండ్రి శాంతయ్య | | | | | 22 | 22 | 22 | 22 |
| 2 | 718/ఈ/5 | లావుని పట్టా | మెట్ట | 0.04 | ఆశంగారి ఆశన్న తండ్రి చిన్నయ్య | | | | | | | | |
| 3 | 718/52 | లావుని పట్టా | మెట్ట | 0.02 | ఆశంగారి బాల కిష్టయ్య తండ్రి మొగులయ్య | | | | | | | | |
| 4 | 718/2/17 | లావుని పట్టా | మెట్ట | 0.23 | ఆశంగారి బుచ్చమ్మ భర్త పెద్ద రామయ్య | | | | | | | | |
| 5 | 718/ఈ/3 | లావుని పట్టా | మెట్ట | 1.05 | ఆశంగారి బుగ్గయ్య తండ్రి ఆగయ్య | | | | | | | | |
| 6 | 718/ఈ/21 | లావుని పట్టా | మెట్ట | 0.08 | మునిమోక్షం చంద్రయ్య తండ్రి పోశన్న ఆశంగారి నరేష్ తండ్రి చంద్రయ్య (స్వర్గస్తులైన పట్టేదారు యొక్క ఎల్ఆర్) | | | | | | | | |
| 7 | 718/ఈ/4 | లావుని పట్టా | మెట్ట | 0.07 | దొబ్బలాయి బచ్చమ్మ భర్త చంద్రయ్య | | | | | | | | |
| 8 | 718/ఈ/7 | లావుని పట్టా | మెట్ట | 0.03 | దొబ్బలి చెన్నయ్య తండ్రి చిన్నయ్య | | | | | | | | |
| 9 | 718/ఈ/9 | లావుని పట్టా | మెట్ట | 0.02 | ఆశంగారి చెన్నయ్య తండ్రి కర్రె బుగ్గయ్య 1. ఆశంగారి చెన్నయ్య 2. ఆశంగారి కేశవులు ఇరువురి తండ్రి చెన్నయ్య (స్వర్గస్తులైన పట్టేదారు యొక్క ఎల్ఆర్) | | | | | | | | |
| 10 | 718/ఈ/10 | లావుని పట్టా | మెట్ట | 0.01 | ఆశంగారి చిన్న చెన్నయ్య తండ్రి కర్రె బుగ్గయ్య ఆశంగారి వెంకయ్య సోదరుడు చిన్న చెన్నయ్య (స్వర్గస్తులైన పట్టేదారు యొక్క ఎల్ఆర్) | | | | | | | | |
| 11 | 718/ఈ/14 | లావుని పట్టా | మెట్ట | 0.04 | ఆశంగారి చిన్న చెన్నయ్య తండ్రి బుచ్చన్న 1. ఆశంగారి నర్సిములు 2. ఆశంగారి చెన్నయ్య ఇరువురి సోదరుడు చిన్న చెన్నయ్య (స్వర్గస్తులైన పట్టేదారు యొక్క ఎల్ఆర్) | | | | | | | | |
| 12 | 718/ఈ/12 | లావుని పట్టా | మెట్ట | 0.02 | ఆశంగారి చిన్న రామయ్య తండ్రి కర్రె బుగ్గయ్య | | | | | | | | |
| 13 | 718/ఇ | లావుని పట్టా | మెట్ట | 0.03 | ఆశంగారి చిన్న రామయ్య తండ్రి మొగులయ్య | | | | | | | | |
| 14 | 718/13 | లావుని పట్టా | మెట్ట | 0.05 | ఆశంగారి ఈరమ్మ భర్త పెద్ద చెన్నయ్య ఆశంగారి వెంకయ్య తండ్రి పెద్ద చెన్నయ్య (స్వర్గస్తులైన పట్టేదారు యొక్క ఎల్ఆర్) | | | | | | | | |
| 15 | 718/17 | లావుని పట్టా | మెట్ట | 0.04 | ఆశంగారి లింగయ్య తండ్రి బచ్చన్న | సర్వే నెం. 465 | సర్వే నెం. 718/1 | సర్వే నెం. 459 | సర్వే నెం. 469 | | | | |
| 16 | 718/8 | లావుని పట్టా | మెట్ట | 0.01 | ఆశంగారి నర్సమ్మ భర్త మాసయ్య | | | | | | | | |
| 17 | 718/ఆ/5 | లావుని పట్టా | మెట్ట | 0.25 | ఆశంగారి పల్లెలి చెన్నయ్య తండ్రి యెల్లయ్య | | | | | | | | |
| 18 | 718/ఆ/6 | లావుని పట్టా | మెట్ట | 0.25 | ఆశంగారి పల్లెలి వెంకటయ్య తండ్రి యెల్లయ్య | | | | | | | | |
| 19 | 718/ఈ/9 | లావుని పట్టా | మెట్ట | 0.02 | ఆశంగారి పెద్ద రామయ్య తండ్రి కర్రె బుగ్గయ్య ఆశంగారి యాదమ్మ భర్త పెద్ద రామయ్య (స్వర్గస్తులైన పట్టేదారు యొక్క ఎల్ఆర్) | | | | | | | | |
| 20 | 718/ఇ/2 | లావుని పట్టా | మెట్ట | 0.05 | ఆశంగారి రామయ్య తండ్రి బచ్చన్న | | | | | | | | |
| 21 | 718/21/3 | లావుని పట్టా | మెట్ట | 0.0350 | బొక్కి క్రిష్టయ్య తండ్రి బొక్కి పెంటయ్య | | | | | | | | |
| 22 | 718/ఇ/9 | లావుని పట్టా | మెట్ట | 0.17 | బొక్కి లక్ష్మయ్య తండ్రి తిమ్మయ్య బొక్కి వెంకటయ్య తండ్రి లక్ష్మయ్య (స్వర్గస్తులైన పట్టేదారు యొక్క ఎల్ఆర్) | | | | | | | | |
| 23 | 718/ఇ/1 | లావుని పట్టా | మెట్ట | 0.25 | బొక్కి కిష్టయ్య తండ్రి సాయన్న | | | | | | | | |
| 24 | 718/ఇ/1 | లావుని పట్టా | మెట్ట | 0.16 | బొక్కి రాములమ్మ భర్త యెల్లయ్య 1. బొక్కి భీమమ్మ తండ్రి చెన్నయ్య 2. బొక్కి సత్యమ్మ భర్త బాలక్రిష్టయ్య (స్వర్గస్తులైన పట్టేదారు యొక్క ఎల్ఆర్) | | | | | | | | |
| 25 | 718/ఇ | లావుని పట్టా | మెట్ట | 0.1150 | బొక్కి బాసప్ప తండ్రి పెద్ద యెల్లయ్య | | | | | | | | |
| 26 | 718/ఇ/15 | లావుని పట్టా | మెట్ట | 0.22 | బొక్కి బుచ్చన్న తండ్రి బాలయ్య | | | | | | | | |
| 27 | 718/21/1 | లావుని పట్టా | మెట్ట | 0.0350 | బొక్కి చంద్రయ్య తండ్రి బొక్కి పెంటయ్య | | | | | | | | |
| 28 | 718/అ5 | లావుని పట్టా | మెట్ట | 0.17 | బొక్కి చంద్రమ్మ భర్త వెంకటయ్య | | | | | | | | |
| 29 | 718/21/2 | లావుని పట్టా | మెట్ట | 0.0350 | బొక్కి చెన్నయ్య తండ్రి బొక్కి పెంటయ్య | | | | | | | | |
| 30 | 718 | లావుని పట్టా | మెట్ట | 0.11 | బొక్కి చిన్న చెన్నయ్య తండ్రి చిన్న యెల్లయ్య | | | | | | | | |
| 31 | 718/ఇ/5 | లావుని పట్టా | మెట్ట | 1.10 | బొక్కి చిన్న మాసయ్య తండ్రి మాసయ్య | | | | | వేప-2 తుమ్మ-3 | 5 | | |
| 32 | 718/6 | లావుని పట్టా | మెట్ట | 0.04 | బొక్కి గంగయ్య తండ్రి పెంటయ్య | | | | | | | | |
| 33 | 718/21/5 | లావుని పట్టా | మెట్ట | 0.0375 | బొక్కి లక్ష్మయ్య తండ్రి పెంటయ్య | | | | | | | | |
| 34 | 718/ఇ6 | లావుని పట్టా | మెట్ట | 0.16 | బొక్కి లక్ష్మయ్య తండ్రి యెల్లయ్య 1. బొక్కి మంజుల 2. మమత ఇద్దరి తండ్రి లక్ష్మయ్య (స్వర్గస్తులైన పట్టేదారు యొక్క ఎల్ఆర్) | | | | | | | | |
| 35 | 718/ఇ7 | లావుని పట్టా | మెట్ట | 0.11 | బొక్కి పెద్ద చెన్నయ్య తండ్రి చిన్న యెల్లయ్య | | | | | వేప | 2 | | |
| 36 | 718/ఎ/7 | లావుని పట్టా | మెట్ట | 0.1150 | బొక్కి పెద్ద చెన్నయ్య తండ్రి పెద్ద యెల్లయ్య | | | | | | | | |
| 37 | 718/81/4 | లావుని పట్టా | మెట్ట | 0.0375 | బొక్కి రామయ్య తండ్రి పెంటయ్య | | | | | | | | |
| 38 | 718/ఇ/4 | లావుని పట్టా | మెట్ట | 1.10 | బొక్కి రాములమ్మ తండ్రి బొక్కి పెద్ద మాసయ్య | | | | | | | | |
| 39 | 718/ఇ/3 | లావుని పట్టా | మెట్ట | 0.17 | బొక్కి రాములు తండ్రి యెల్లయ్య | | | | | వేప-2 తుమ్మ-2 | 4 | | |
| 40 | 718/ఇ | లావుని పట్టా | మెట్ట | 0.16 | బొక్కి శాంతయ్య తండ్రి తిమ్మయ్య | | | | | | | | |
| 41 | 718/ఇ/13 | లావుని పట్టా | మెట్ట | 0.23 | బొక్కి యెల్లయ్య తండ్రి బాలయ్య 1.బొక్కి మాదమ్మ భర్త యెల్లయ్య 2. బొక్కి చెన్నమ్మ తండ్రి యెల్లయ్య (స్వర్గస్తులైన పట్టేదారు యొక్క ఎల్ఆర్) | | | | | | | | |
| 42 | 718/ఇ/14/ఎ | లావుని పట్టా | మెట్ట | 0.22 | బొక్కి రాములు తండ్రి బాసప్ప (అతడు అదనంగా 2.00 స్వాధీనత కలిగిఉన్నాడు) | | | | | వేప | 10 | | |
| 43 | 718/అ3 | లావుని పట్టా | మెట్ట | 0.33 | జంగ అనంతమ్మ భర్త కిష్టయ్య | | | | | | | | |
| 44 | 718/1/బి | లావుని పట్టా | మెట్ట | 0.34 | జంగ భీమమ్మ భర్త పెద్ద రామయ్య | | | | | | | | |
| 45 | 718/అ/29 | లావుని పట్టా | మెట్ట | 0.17 | జంగ చిన్న అంజయ్య తండ్రి పెద్ద హన్మయ్య | | | | | | | | |
| 46 | 718/అ/1 | లావుని పట్టా | మెట్ట | 0.33 | జంగ చిన్న హన్మయ్య తండ్రి ఆశన్న జంగ బాలమ్మ భర్త చిన్న హన్మయ్య (స్వర్గస్తులైన పట్టేదారు యొక్క ఎల్ఆర్) | | | | | వేప | 2 | | |
| 47 | 718/ఉ/1 | లావుని పట్టా | మెట్ట | 0.23 | జంగ గంగాపురి తండ్రి చెన్నయ్య | | | | | | | | |
| 48 | 718/ఎ/11 | లావుని పట్టా | మెట్ట | 0.33 | జంగ కనకయ్య తండ్రి ఆశన్న 1.జంగఅంజలయ్య 2.జంగ శ్రీను 3.జంగ హనుమంతు ఇద్దరి తండ్రి కనకయ్య (స్వర్గస్తులైన పట్టేదారు యొక్క ఎల్ఆర్) | | | | | వేప | 3 | | |
| 49 | 718/అ/19/2 | లావుని పట్టా | మెట్ట | 0.22 | జంగ కుమార స్వామి తండ్రి చిన్న రామయ్య | | | | | వేప | 2 | | |
| 50 | 718/5/ఎ | లావుని పట్టా | మెట్ట | 0.20 | జంగ నాగయ్య తండ్రి చెన్నయ్య | | | | | | | | |
| 51 | 718/ఉ/19/1 | లావుని పట్టా | మెట్ట | 0.22 | జంగ నారాయణ తండ్రి చిన్న రామయ్య | | | | | వేప | 2 | సమాధులు | 2 |
| 52 | 718/అ/1 | లావుని పట్టా | మెట్ట | 1.26 | జంగ నరసయ్య తండ్రి బాలయ్య జంగ వెంకటమ్మ భర్త నర్సయ్య (స్వర్గస్తులైన పట్టేదారు యొక్క ఎల్ఆర్) | | | | | | | సమాధి | 1 |
| 53 | 718/అ/8 | లావుని పట్టా | మెట్ట | 0.17 | జంగ పెద్ద అంజలయ్య తండ్రి పెద్ద హన్మయ్య | | | | | వేప-2 బేకు-2 | 4 | | |
| 54 | 718/ఆ4ఎ3 | లావుని పట్టా | మెట్ట | 0.20 | జంగ పెద్ద చెన్నయ్య తండ్రి చెన్నయ్య | | | | | | | | |
| 55 | 718/ఎ3 | లావుని పట్టా | మెట్ట | 1.10 | జంగా పెంటమ్మ భర్త చెన్నయ్య 1. జంగా చెన్నయ్య 2. జంగా వెంకటయ్య 3.జంగా గంగాపురి 4. జంగా నాగయ్య అందరి తండ్రి చెన్నయ్య (స్వర్గస్తులైన పట్టేదారు యొక్క ఎల్ఆర్) | సర్వే నెం. 465 | సర్వే నెం. 718/1 | సర్వే నెం. 459 | సర్వే నెం. 469 | | | | |
| 56 | 718/ఉ/19/3 | లావుని పట్టా | మెట్ట | 0.23 | జంగా శ్రీహరి తండ్రి చిన్న రామయ్య | | | | | వేప | 3 | | |
| 57 | 718/ఆ/6 | లావుని పట్టా | మెట్ట | 1.10 | జంగా వెంకటయ్య తండ్రి లక్ష్మయ్య 1.జంగా తిరుపతయ్య 2. జంగా శ్రీను ఇద్దరి తండ్రి వెంకటయ్య (స్వర్గస్తులైన పట్టేదారు యొక్క ఎల్ఆర్) | | | | | వేప-3 బేకు-2 | 5 | సమాదులు-5 హెచ్‌పి బోరు | 2 1 |
| 58 | 718/ఆ/3 | లావుని పట్టా | మెట్ట | 2.00 | కిందింటి అక్కరయ్య తండ్రి మాసయ్య | | | | | వేప-2 చింత-1 | 3 | | |
| 59 | 718/ఆ7/3 | లావుని పట్టా | మెట్ట | 0.13 | కిందింటి అక్కరమ్మ భర్త శాంతయ్య | | | | | | | | |
| 60 | 718/ఆ/10/3 | లావుని పట్టా | మెట్ట | 0.09 | కిందింటి బాలయ్య తండ్రి బసప్ప | | | | | | | | |
| 61 | 718/2/ఆ/1 | లావుని పట్టా | మెట్ట | 0.13 | కిందింటి బాలయ్య తండ్రి లక్ష్మయ్య | | | | | | | | |
| 62 | 718/ఆ/10/1 | లావుని పట్టా | మెట్ట | 0.08 | కిందింటి బాలమ్మ భర్త వెంకటయ్య | | | | | | | | |
| 63 | 718/ఆ/7/1 | లావుని పట్టా | మెట్ట | 0.06 | కిందింటి చెన్నయ్య తండ్రి బాలయ్య | | | | | | | | |
| 64 | 718/ఆ/10/2 | లావుని పట్టా | మెట్ట | 0.08 | కిందింటి చెన్నయ్య తండ్రి బసప్ప | | | | | | | | |
| 65 | 718/ఆ/9 | లావుని పట్టా | మెట్ట | 0.30 | కిందింటి చెన్నమ్మ భర్త పెద్ద బసప్ప | | | | | | | | |
| 66 | 718/అ2 | లావుని పట్టా | మెట్ట | 1.10 | కిందింటి కిరణ్ తండ్రి నర్సయ్య | | | | | | | | |
| 67 | 718/2/ఆ/5 | లావుని పట్టా | మెట్ట | 0.29 | కిందింటి పెద్ద చెన్నయ్య తండ్రి బాలయ్య | | | | | | | | |
| 68 | 718/ఆ/ఎ | లావుని పట్టా | మెట్ట | 0.25 | కిందింటి పెంటమ్మ భర్త వెంకటయ్య | | | | | | | | |
| 69 | 718/2/1 | లావుని పట్టా | మెట్ట | 0.25 | కిందింటి పోశన్న తండ్రి తిర్మలయ్య | | | | | | | | |
| 70 | 718/ఆ/7/2 | లావుని పట్టా | మెట్ట | 0.06 | కిందింటి రాములు తండ్రి బాలయ్య | | | | | | | | |
| 71 | 718/2/అ | లావుని పట్టా | మెట్ట | 0.20 | కిందింటి వెంకటయ్య తండ్రి రామయ్య | | | | | | | | |
| 72 | 718/ఆ/5 | లావుని పట్టా | మెట్ట | 0.11 | రావుల అడివయ్య తండ్రి రామయ్య 1.గంగయ్య 2. రాములు ఇద్దరి తండ్రి అడివయ్య (స్వర్గస్తులైన పట్టేదారు యొక్క ఎల్ఆర్) | | | | | | | | |
| 73 | 718/21 | లావుని పట్టా | మెట్ట | 0.08 | మునిమోక్షం చెన్నయ్య తండ్రి పోచయ్య మునిమోక్షం బాలమణి భర్త చెన్నయ్య (స్వర్గస్తులైన పట్టేదారు యొక్క ఎల్ఆర్) | | | | | | | | |
| 74 | 718/ఎ | లావుని పట్టా | మెట్ట | 0.1750 | మునిమోక్షం చిన్న చెన్నయ్య తండ్రి మాసయ్య మునిమోక్షం నర్సమ్మ భర్త చిన్న చెన్నయ్య (స్వర్గస్తులైన పట్టేదారు యొక్క ఎల్ఆర్) | | | | | | | | |
| 75 | 718/4 | లావుని పట్టా | మెట్ట | 0.1650 | మునిమోక్షం పెద్ద చెన్నయ్య తండ్రి మాసయ్య | | | | | | | | |
| 76 | 718/ఈ2/2 | లావుని పట్టా | మెట్ట | 0.22 | పెద్దెలి చెన్నయ్య తండ్రి హన్మయ్య | | | | | | | | |
| 77 | 718/ఈ/2 | లావుని పట్టా | మెట్ట | 0.22 | పెద్దెలి గోవిందమ్మ భర్త చెన్నయ్య | | | | | | | | |
| 78 | 718/ఈ2/1 | లావుని పట్టా | మెట్ట | 0.22 | పెద్దెలి జంబులయ్య తండ్రి హన్మయ్య | | | | | | | | |
| 79 | 718/ఉ/7 | లావుని పట్టా | మెట్ట | 0.06 | రావుల చిన్న చెన్నయ్య తండ్రి బాలయ్య 1. రావుల బాల కిష్టయ్య తండ్రి పెద్ద చెన్నయ్య 2. ర్యాకమ్మ భర్త వెంకయ్య ఇద్దరు (స్వర్గస్తులైన పట్టేదారు యొక్క ఎల్ఆర్) | | | | | | | | |
| 80 | 718/11 | లావుని పట్టా | మెట్ట | 0.06 | రావుల వెంకటయ్య తండ్రి పెద్ద బాలయ్య | | | | | | | | |
| 81 | 718/ఈ/14/2 | లావుని పట్టా | మెట్ట | 0.07 | రావుల బాలయ్య తండ్రి పెద్ద బాలయ్య | | | | | | | | |
| 82 | 718/2/ఉ/9 | లావుని పట్టా | మెట్ట | 0.20 | రావుల బాలయ్య తండ్రి బుచ్చన్న 1. రావుల బాల కిష్టయ్య, 2.రావుల రాజు ఇరువురి తండ్రి బాలయ్య (స్వర్గస్తులైన పట్టేదారు యొక్క ఎల్ఆర్) | | | | | | | | |
| 83 | 718/2/ఉ/5 | లావుని పట్టా | మెట్ట | 0.10 | రావుల బసప్ప తండ్రి మాసయ్య 1.రావుల వెంకటయ్య 2.రావుల నర్సిములు ఇరువురి తండ్రి బసప్ప (స్వర్గస్తులైన పట్టేదారు యొక్క ఎల్ఆర్) | | | | | | | సమాధి | 1 |
| 84 | 718/2/ఉ/19 | లావుని పట్టా | మెట్ట | 0.08 | రావుల చిన్న రామయ్య తండ్రి పెద్ద సాయన్న రావుల శ్రీను తండ్రి చిన్న రామయ్య (స్వర్గస్తులైన పట్టేదారు యొక్క ఎల్ఆర్) | | | | | | | | |
| 85 | 718/యు | లావుని పట్టా | మెట్ట | 0.04 | రావుల దస్తగిరి తండ్రి మాసయ్య | | | | | | | | |
| 86 | 718/2/ఉ/21 | లావుని పట్టా | మెట్ట | 0.05 | రావుల లక్ష్మమ్మ భర్త చంద్రయ్య | | | | | | | | |
| 87 | 718/ఉ/20 | లావుని పట్టా | మెట్ట | 0.04 | రావుల మంగమ్మ భర్త రాములు | | | | | | | | |
| 88 | 718 | లావుని పట్టా | మెట్ట | 0.25 | రావుల మాసయ్య తండ్రి పెద్ద బుచ్చన్న | | | | | | | | |
| 89 | 718/2/ఉ/4 | లావుని పట్టా | మెట్ట | 0.10 | రావుల నారాయణ తండ్రి పెద్ద మాసయ్య రావుల మల్లయ్య తండ్రి నారాయణ (స్వర్గస్తులైన పట్టేదారు యొక్క ఎల్ఆర్) | | | | | | | | |
| 90 | 718/ఉ/6 | లావుని పట్టా | మెట్ట | 0.07 | రావుల పెద్ద చెన్నయ్య తండ్రి బాలయ్య రావుల బాలకిష్టయ్య తండ్రి పెద్ద చెన్నయ్య (స్వర్గస్తులైన పట్టేదారు యొక్క ఎల్ఆర్) | | | | | | | | |
| 91 | 718/ఉ/18 | లావుని పట్టా | మెట్ట | 2.00 | ఆశంగారి చిన్న నాగయ్య తండ్రి బసప్ప (ఎ.1.10 గుం.లు) రావుల పెద్ద రామయ్య తండ్రి పెద్ద సాయన్న (కొనుగోలు చేయబడింది) | సర్వే నెం. 465 | సర్వే నెం. 718/1 | సర్వే నెం. 459 | సర్వే నెం. 469 | వేప-3 చింత-5 | 8 | 5 హెచ్‌పి బోరు | 1 |
| 92 | 718/1 | లావుని పట్టా | మెట్ట | 0.07 | రావుల పెద్ద ఎల్లయ్య తండ్రి పెద్ద బాలయ్య | | | | | | | | |
| 93 | 718/అ | లావుని పట్టా | మెట్ట | 0.20 | రావుల పెంటన్న తండ్రి వెంకటయ్య | | | | | | | | |
| 94 | 718/2/ఉ/25 | లావుని పట్టా | మెట్ట | 0.09 | రావుల రామయ్య తండ్రి చిన్న సాయన్న | | | | | | | | |
| 95 | 718/2/ఉ/29 | లావుని పట్టా | మెట్ట | 0.09 | రావుల ర్యాకమయ్య తండ్రి చిన్న బుచ్చన్న | | | | | | | | |
| 96 | 718/ఓ | లావుని పట్టా | మెట్ట | 0.33 | రావుల పెంటయ్య తండ్రి నాగయ్య 1.రావుల సత్తయ్య 2. రావుల శ్రీను ఇరువురి తండ్రి పెంటయ్య 3. రావుల వెంకటమ్మ భర్త చెన్నయ్య అందరు (స్వర్గస్తులైన పట్టేదారు యొక్క ఎల్ఆర్) | | | | | వేప | 2 | | |
| 97 | 718/ఉ/28 | లావుని పట్టా | మెట్ట | 1.06 | రావుల సాయన్న తండ్రి చిన్న బుచ్చన్న | | | | | వేప | 10 | 5-హెచ్‌పి బోర్ | 1 |
| 98 | 718/ఉ23 | లావుని పట్టా | మెట్ట | 0.04 | రావుల సురేందర్ తండ్రి కర్రెన్న | | | | | | | | |
| 99 | 718/ఉ/22 | లావుని పట్టా | మెట్ట | 0.04 | రావుల వెంకటయ్య తండ్రి కర్రెన్న | | | | | | | | |
| 100 | 718/2యు | లావుని పట్టా | మెట్ట | 0.04 | రావుల వెంకటయ్య తండ్రి యొర్ర మాసయ్య | | | | | | | | |
| 101 | 718/ఉ/27 | లావుని పట్టా | మెట్ట | 0.09 | రావుల వెంకటయ్య తండ్రి కొండయ్య | | | | | | | | |
| 102 | 718/ఊ/8 | లావుని పట్టా | మెట్ట | 0.07 | రావుల వెంకటయ్య తండ్రి బాలయ్య రావుల ర్యాకమ్మ భర్త వెంకయ్య (స్వర్గస్తులైన పట్టేదారు యొక్క ఎల్ఆర్) | | | | | | | | |
| 103 | 718/2/ఉ/24 | లావుని పట్టా | మెట్ట | 0.08 | రావుల వెంకటయ్య తండ్రి చిన్న సాయన్న రావుల చుక్కయ్య తండ్రి వెంకటయ్య (స్వర్గస్తులైన పట్టేదారు యొక్క ఎల్ఆర్) | | | | | | | | |
| 104 | 718/ఆ/2 | లావుని పట్టా | మెట్ట | 1.37 | రావుల వెంకటమ్మ తండ్రి ఎల్లయ్య | | | | | | | | |
| 105 | 718/ఇ/11 | లావుని పట్టా | మెట్ట | 0.17 | బొక్కి సాయన్న తండ్రి తిమ్మయ్య బొక్కి బాలమ్మ భర్త సాయన్న (స్వర్గస్తులైన పట్టేదారు యొక్క ఎల్ఆర్) | | | | | | | | |
| 106 | 718/2/ఇ/1 | లావుని పట్టా | మెట్ట | 0.25 | బొక్కి రామయ్య తండ్రి పోశన్న 1. బొక్కి అరుణ 2. బొక్కి కృష్ణవేణి ఇరువురి తండ్రి పెంటయ్య (స్వర్గస్తులైన పట్టేదారు యొక్క ఎల్ఆర్) | | | | | | | | |
| 107 | 718 | లావుని పట్టా | మెట్ట | 0.26 | రావుల వెంకటమ్మ భర్త చెన్నయ్య | | | | | | | | |
| 108 | 718 | లావుని పట్టా | మెట్ట | 1.27 | ఆశంగారి హన్మయ్య తండ్రి చెన్నయ్య ఇద్దరూ 1.ఆశంగారి పద్మమ్మ భర్త కేశవులు 2. ఆశంగారి చెన్నయ్య తండ్రి హన్మయ్య ఇద్దరు (స్వర్గస్తులైన పట్టేదారు యొక్క ఎల్ఆర్) | | | | | | | | |
| మొత్తం | | | | 50.01 | | | | | | | 65 | | |
| 109 | 469 | లావుని పట్టా | మెట్ట | 0.01 | ఆశంగారి బాలమ్మ తండ్రి శాంతయ్య | సర్వే నెం. 473 | సర్వే నెం. 470, 718 | సర్వే నెం. 718 | సర్వే నెం. 473 | | | | |
| 110 | 469 | లావుని పట్టా | మెట్ట | 0.01 | ఆశంగారి ఆశన్న తండ్రి చిన్నయ్య | | | | | | | | |
| 111 | 469 | లావుని పట్టా | మెట్ట | 0.01 | ఆశంగారి బాలకిష్టయ్య తండ్రి మొగులయ్య | | | | | | | | |
| 112 | 469 | లావుని పట్టా | మెట్ట | 0.01 | ఆశంగారి బుచ్చమ్మ భర్త పెద్ద రామయ్య | | | | | | | | |
| 113 | 469 | లావుని పట్టా | మెట్ట | 0.03 | ఆశంగారి బుగ్గయ్య తండ్రి ఆగయ్య | | | | | | | | |
| 114 | 469 | లావుని పట్టా | మెట్ట | 0.01 | మునిమోక్షం చంద్రయ్య తండ్రి పోశన్న ఆశంగారి నరేష్ తండ్రి చంద్రయ్య (స్వర్గస్తులైన పట్టేదారు యొక్క ఎల్ఆర్) | | | | | | | | |
| 115 | 469 | లావుని పట్టా | మెట్ట | 0.02 | దొబ్బలాయి బచ్చమ్మ భర్త చంద్రయ్య | | | | | | | | |
| 116 | 469 | లావుని పట్టా | మెట్ట | 0.01 | దొబ్బలాయి చెన్నయ్య తండ్రి చిన్నయ్య | | | | | | | | |
| 117 | 469 | లావుని పట్టా | మెట్ట | 0.07 | ఆశంగారి చిన్న నాగయ్య తండ్రి బసప్ప ఆశంగారి మాసమ్మ భర్త చిన్న నాగయ్య (స్వర్గస్తులైన పట్టేదారు యొక్క ఎల్ఆర్) | | | | | | | | |
| 118 | 469 | లావుని పట్టా | మెట్ట | 0.01 | ఆశంగారి చిన్న రామయ్య తండ్రి కర్రె బుగ్గయ్య | | | | | | | | |
| 119 | 469 | లావుని పట్టా | మెట్ట | 0.02 | ఆశంగారి ఎర్రమ్మ భర్త పెద్ద చెన్నయ్య ఆశంగారి వెంకటయ్య తండ్రి పెద్ద చెన్నయ్య (స్వర్గస్తులైన పట్టేదారు యొక్క ఎల్ఆర్) | | | | | | | | |
| 120 | 469 | లావుని పట్టా | మెట్ట | 0.01 | ఆశంగారి లింగయ్య తండ్రి బచ్చన్న | | | | | | | | |
| 121 | 469 | లావుని పట్టా | మెట్ట | 0.01 | ఆశంగారి నర్సమ్మ భర్త మాసయ్య | | | | | | | | |
| 122 | 469 | లావుని పట్టా | మెట్ట | 0.03 | ఆశంగారి పల్లెలి చెన్నయ్య తండ్రి ఎల్లయ్య | | | | | | | | |
| 123 | 469 | లావుని పట్టా | మెట్ట | 0.04 | ఆశంగారి పల్లెలి వెంకటయ్య తండ్రి ఎల్లయ్య | | | | | | | | |
| 124 | 469 | లావుని పట్టా | మెట్ట | 0.0050 | ఆశంగారి పెద్ద రామయ్య తండ్రి కర్రె బుగ్గయ్య ఆశంగారి యాదమ్మ భర్త పెద్ద రామయ్య (స్వర్గస్తులైన పట్టేదారు యొక్క ఎల్ఆర్) | | | | | | | | |
| 125 | 469 | లావుని పట్టా | మెట్ట | 0.01 | ఆశంగారి రామయ్య తండ్రి బచ్చన్న | | | | | | | | |
| 126 | 469 | లావుని పట్టా | మెట్ట | 0.0050 | బొక్కి క్రిష్టయ్య తండ్రి బొక్కి పెంటయ్య | | | | | | | | |
| 127 | 469 | లావుని పట్టా | మెట్ట | 0.03 | బొక్కి లక్ష్మయ్య తండ్రి తిమ్మయ్య బొక్కి వెంకటయ్య తండ్రి లక్ష్మయ్య (స్వర్గస్తులైన పట్టేదారు యొక్క ఎల్ఆర్) | | | | | | | | |
| 128 | 469 | లావుని పట్టా | మెట్ట | 0.03 | బొక్కి కిష్టయ్య తండ్రి సాయన్న | | | | | | | | |
| 129 | 469 | లావుని పట్టా | మెట్ట | 0.02 | బొక్కి రాములమ్మ భర్త ఎల్లయ్య 1. బొక్కి భీమమ్మ తండ్రి చెన్నయ్య 2. బొక్కి సత్యమ్మ భర్త బాలకిష్టయ్య (స్వర్గస్తులైన పట్టేదారు యొక్క ఎల్ఆర్) | | | | | | | | |
| 130 | 469 | లావుని పట్టా | మెట్ట | 0.02 | బొక్కి బాసప్ప తండ్రి పెద్ద ఎల్లయ్య | | | | | | | | |
| 131 | 469 | లావుని పట్టా | మెట్ట | 0.03 | బొక్కి బుచ్చన్న తండ్రి బాలయ్య | | | | | | | | |
| 132 | 469 | లావుని పట్టా | మెట్ట | 0.0050 | బొక్కి చెంద్రయ్య తండ్రి బొక్కి పెంటయ్య | సర్వే నెం. 473 | సర్వే నెం. 470, 718 | సర్వే నెం. 718 | సర్వే నెం. 473 | | | | |
| 133 | 469 | లావుని పట్టా | మెట్ట | 0.03 | బొక్కి చెంద్రమ్మ భర్త వెంకటయ్య | | | | | | | | |
| 134 | 469 | లావుని పట్టా | మెట్ట | 0.01 | బొక్కి చెన్నయ్య తండ్రి బొక్కి పెంటయ్య | | | | | | | | |
| 135 | 469 | లావుని పట్టా | మెట్ట | 0.02 | బొక్కి చిన్న చెన్నయ్య తండ్రి చిన్న ఎల్లయ్య | | | | | | | | |
| 136 | 469 | లావుని పట్టా | మెట్ట | 0.07 | బొక్కి చిన్న మాసయ్య తండ్రి మాసయ్య | | | | | | | | |
| 137 | 469 | లావుని పట్టా | మెట్ట | 0.0050 | బొక్కి గంగయ్య తండ్రి పెంటయ్య | | | | | | | | |
| 138 | 469 | లావుని పట్టా | మెట్ట | 0.0050 | బొక్కి లక్ష్మయ్య తండ్రి పెంటయ్య | | | | | | | | |
| 139 | 469 | లావుని పట్టా | మెట్ట | 0.02 | బొక్కి లక్ష్మయ్య తండ్రి ఎల్లయ్య 1. బొక్కి మంజుల 2. మమత ఇరువురి తండ్రి లక్ష్మయ్య (స్వర్గస్తులైన పట్టేదారు యొక్క ఎల్ఆర్) | | | | | | | | |
| 140 | 469 | లావుని పట్టా | మెట్ట | 0.01 | బొక్కి పెద్ద చెన్నయ్య తండ్రి చిన్న ఎల్లయ్య | | | | | | | | |
| 141 | 469 | లావుని పట్టా | మెట్ట | 0.01 | బొక్కి పెద్దయ్య చెన్నయ్య తండ్రి పెద్ద ఎల్లయ్య | | | | | | | | |
| 142 | 469 | లావుని పట్టా | మెట్ట | 0.0050 | బొక్కి రామయ్య తండ్రి పెంటయ్య | | | | | | | | |
| 143 | 469 | లావుని పట్టా | మెట్ట | 0.07 | బొక్కి రాములమ్మ తండ్రి బొక్కి పెద్ద మాసయ్య | | | | | | | | |
| 144 | 469 | లావుని పట్టా | మెట్ట | 0.02 | బొక్కి రాములు తండ్రి ఎల్లయ్య | | | | | | | | |
| 145 | 469 | లావుని పట్టా | మెట్ట | 0.02 | బొక్కి శాంతయ్య తండ్రి తిమ్మయ్య | | | | | | | | |
| 146 | 469 | లావుని పట్టా | మెట్ట | 0.03 | బొక్కి ఎల్లయ్య తండ్రి బాలయ్య 1.బొక్కి మాదమ్మ భర్త ఎల్లయ్య 2.బొక్కి చెన్నమ్మ తండ్రి ఎల్లయ్య (స్వర్గస్తులైన పట్టేదారు యొక్క ఎల్ఆర్) | | | | | | | | |
| 147 | 469 | లావుని పట్టా | మెట్ట | 0.03 | బొక్కి రాములు తండ్రి బసప్ప | | | | | | | | |
| 148 | 469 | లావుని పట్టా | మెట్ట | 0.04 | జంగా అనంతమ్మ భర్త కిష్టయ్య | | | | | | | | |
| 149 | 469 | లావుని పట్టా | మెట్ట | 0.06 | జంగా భీమమ్మ భర్త పెద్ద రామయ్య | | | | | | | | |
| 150 | 469 | లావుని పట్టా | మెట్ట | 0.03 | జంగా చిన్న అంజలయ్య తండ్రి పెద్ద హన్మయ్య | | | | | | | | |
| 151 | 469 | లావుని పట్టా | మెట్ట | 0.04 | జంగా చిన్న హన్మయ్య తండ్రి ఆశన్న జంగా బాలమ్మ భర్త చిన్న హన్మయ్య (స్వర్గస్తులైన పట్టేదారు యొక్క ఎల్ఆర్) | | | | | | | | |
| 152 | 469 | లావుని పట్టా | మెట్ట | 0.09 | జంగా కంకయ్య తండ్రి ఆశన్న 1.జంగా అంజలయ్య 2.జంగా శ్రీను 3.జంగా హన్మంతు అందరి తండ్రి కనకయ్య (స్వర్గస్తులైన పట్టేదారు యొక్క ఎల్ఆర్) | | | | | | | | |
| 153 | 469 | లావుని పట్టా | మెట్ట | 0.03 | జంగా కుమార స్వామి తండ్రి చిన్న రామయ్య | | | | | | | | |
| 154 | 469 | లావుని పట్టా | మెట్ట | 0.03 | జంగా నారాయణ తండ్రి చిన్న రామయ్య | | | | | | | | |
| 155 | 469 | లావుని పట్టా | మెట్ట | 0.08 | జంగా నరసయ్య తండ్రి బాలయ్య జంగా వెంకటమ్మ భర్త నరసయ్య (స్వర్గస్తులైన పట్టేదారు యొక్క ఎల్ఆర్) | | | | | | | | |
| 156 | 469 | లావుని పట్టా | మెట్ట | 0.05 | జంగా పెద్ద అంజలయ్య తండ్రి | | | | | | | | |

(మిగతా 6వ పేజీలో)

# అరుణాచల్ అథ్లెట్లకు వీసాలు నిరాకరించిన చైనా



**న్యూఢిల్లీ,సెప్టెంబరు 22:** చైనాలో జరగనున్న 19వ ఆసియా క్రీడలకు సంబంధించి భారత్‌కు చెందిన క్రీడాకారులపై చైనా వివక్ష చూపుతున్నది. అరుణాచల్‌ప్రదేశ్‌కు చెందిన అథ్లెట్లకు వీసాలతోపాటు అక్రిడిటేషన్‌ను నిరాకరించినట్లు తేలింది. దీనిపై తాజాగా భారత్ స్పందించింది. క్రీడాకారులను అడ్డుకునేందుకు చైనా ఉద్దేశ్యపూర్వకంగానే ఈచర్యలకు దిగిందని చెపుతూ అధికారికంగా నిరసన తెలిపింది. అంతేకాకుండా కేంద్రక్రీడలమంత్రి అనురాగ్‌ఠాకూర్ చైనా పర్యటన కూడా రద్దుచేసుకన్నట్లు వెల్లడించారు. భారత విదేశాంగశాఖసైతం మంత్రిపర్యటన రద్దుచేసుకున్నట్లు ధృవీకరించింది. చైనాలోని హ్యాంగ్‌జౌలో జరుగుతున్న 19వ ఆసియా క్రీడల ప్రవేశానికి భారత్‌కు చెందిన కొందరుక్రీడాకారులకు అక్రిడిటేషన్ నిరాకరించినట్లుప్రభుత్వ దృష్టికి వచ్చింది. ఉద్దేశ్యపూర్వకంగానే భారత క్రీడాకారులపై చైనా ఈ వివక్ష చూపిస్తోందని క్రీడా వర్గాలు ధ్వజమెత్తాయి. స్థానికత, వర్గం ఆధారంగా తమ పౌరులను భిన్నంగా చూడటాన్ని భారత్ తిరస్కరిస్తోంది. అరుణాచల్‌ప్రదేశ్ ఎల్లప్పుడూ భారత్‌లోభాగమే అని భారత విదేశీ వ్యవహారాలశాఖ కార్యదర్శి అరిందమ్ బాగ్చిపేర్కొన్నారు. భారత క్రీడాకారులపై ఉద్దేశ్యపూర్వకంగానే ఈచర్యలకు దిగుతోందని, బీజింగ్‌లోకూడా భారత్ నిరసన తెలిపింది. నిబంధనలు ఉల్లంఘించడమేనని, తనన రపయోజనాలకోసం అవసరమైన చర్యలు తీసుకునే హక్కు భారత్‌కు ఉందని విదేశాంగశాఖప్రకటన విడుదలచేసింది. సరిహద్దులపరంగా పదేపదే కవ్వింపులకు పాల్పడుతున్న చైనా ఇటీవలే అరుణాచల్, ఆక్సాయ్‌చిన్‌లను తమ భూభాగంలో చూపుతూ విడుదలచేసిన మ్యాప్ వివాదాస్పదం అయింది. భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది.సరిహద్దు వివాదాలను మరింత రెచ్చగొట్టడమేనని ఆగ్రహం వ్యక్తంచేసింది. ఎలాంటి ఆధారాల్లేకుండా మ్యాప్‌లు ఎందుకు రూపొందించినట్లని ప్రశ్నించింది. దౌత్యమార్గాల్లో నిరసన వ్యక్తంచేసినా చట్టప్రకారమే చేసామంటూ చైనా తన చర్యను సమర్థించుకుంటోంది. ఇందుకు సంబంధించి ఆసియా ఒలింపిక్స్ కౌన్సిల్ ఎథిక్స్ ప్యానెల్‌ఛైర్మన్ వీజిఝూంగ్ వాదన మరోలా ఉంది..చైనాలో అడుగుపెట్టేందుకు భారత అథ్లెట్లకు వీసాలు ఇచ్చారని, ఆవీసాలను చైనా ప్రభుత్వం నిరాకరించిందనడం వట్టిదేనని అన్నారు. దురదృష్ట వశాత్తూ భారత అథ్లెట్లే ఆ వీసాలను తాము అంగీకరించేదిలేదని చెప్పారని విజిఝూంగ్ తెలిపారు.

# రమేష్ బిధూరి వ్యాఖ్యలపై స్పీకర్ ఆగ్రహం
# సంజాయిషీ నోటీసులు జారీచేసిన బిజెపి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 22:** పార్లమెంటుప్రత్యేక సమావేశాల వేళ ఢిల్లీకి చెందిన బిజెపి ఎంపి రమేష్ బిధూరిచేసిన వ్యాఖ్యలు దుమారంరేపాయి. బహుజన్ షమాజ్‌పార్టీకిచెందిన ఎంపి డానిష్ ఆలీపై లోక్‌సభలో ఆయన చేసిన వ్యాఖ్యలను విపక్షాలు ఖండించాయి. ఆయనను సస్పెండ్‌చేయాలనికాంగ్రెస్ పార్టీ డిమాండ్‌చేసింది. లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాసైతం రమేష్ వ్యాఖ్యలపై ఆగ్రహం



వ్యక్తంచేయగా బిజెపి ఆయనకు షోకాజ్‌నోటీసులు జారీచేసింది. చంద్రయాన్3 విజయంపై చర్చ సందర్భంగా బిదూరి బిఎస్పీ ఎంపి డానిష్ ఆలీని అభ్యంతరకర పదజాలంతో దూషించారు. ఈ వ్యాఖ్యలనను తర్వాత రికార్డులనుంచి తొలగించారు. బిదూరీ వ్యాఖ్యలపట్ల విపక్షాలు అభ్యంతరంవ్యక్తంచేసాయి. డానిష్ ఆలీగురించి బిదూరీచేసిన వ్యాఖ్యలు ఆక్షేపణీయం. ఇలాంటి పదజాలం గతంలో ఎప్పుడే లేదని, పార్లమెంటు కొత్తభవనం ఇలాంటి మాటలతోప్రారంభం కావడం బాధాకరమని బిదూరీ వ్యాఖ్యలు బిజెపి ఉద్దేశ్యాన్ని స్పష్టంచేస్తోందని, ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేసారు. ఓబిసిలను ముస్లింలను అవమానించడం బిజెపి సంస్కృతిలోభాగమని టిఎంసి ఎంపి మహువా మోయిత్రా అన్నారు. ముఏస్లిం ఎంపి పట్లబిజెపి ఎంపి రమేష్ బిదూరిచేసిన వ్యాఖ్యలను ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్‌యాదవ్ ఖండించారు. ఇలాంటి వ్యాఖ్యలతో దేశంలోని పార్లమెంటరీ సాంప్రదాయాలకు తిలదకాలిస్తున్నారని విమర్శలుచేసారు. ప్రధాని ఆదేశాలప్రకకారమే పార్లమెంటులోప్రతిపక్ష ఎంపిపై బిజెపి సభ్యులు అసభ్యపదజాలం వినియోగించడం తీవ్ర అభ్యంతరకరమని అన్నారు. ఎంపీ వ్యాఖ్యలపట్ల స్పీకర్ ఓంబిర్లా ఆగ్రహం వ్యక్తంచేసారు. భవిష్యత్తులో పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. రక్షణమంత్రిరాజ్‌నాథ్‌సింగ్ విచారం వ్యక్తంచేసారు. తనపై చేసిన వ్యాఖ్యలను ప్రివిలేజ్‌కమిటీ పరిశీలనకు పంపించాలనికోరుతూ డ్యానిష్ ఆలీ లేఖరాసారు. అభ్యంతరకర పదజాలం వినియోగించడంపై బిజెపి బిదూరీకి షోకాజ్‌నోటీసులు జారీచేసింది. రమేష్ బిదూరి మాట్లాడుతునన సమయంలోనే పక్కనే ఉన్న బిజెపినేత హర్షవర్ధన్ నవ్వుతూ కనిపించడంకూడా విమర్శలకు తావిచ్చింది. దీనిపై ఆయన సోషల్‌మీడియా వేదికగా స్పందించారు. రమేష్ ఏంమాట్లాడారో తనకు సరిగా వినిపించలేదని, తనకు సంబంధం లేకపోయినా కావాలనే ఈ వివాదంలోకి లాగుతున్నారంటూ పోస్ట్‌చేసారు.

# మహిళాకోటా బిల్లును తక్షణమే అమలుచేయాలి
## ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 22:** మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలుచేయాలని వాయనాడు ఎంపి, ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ డిమాండ్‌చేసారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదింపచేసుకున్న ప్రభుత్వం అమలుకు మాత్రం జనాభా గణన, పునర్విభజన లింకులు జతచేసిందని ఆయన ఆరోపించారు. మహిళాకోటా బిల్లు వాయిదాకు ఈ రెండూ ఒక సాకుగా బిజెపి, ఎన్డీయే ప్రభుత్వానికి లభించిందని ఆయన స్పష్టంచేసారు. ఈ కసరత్తు మొత్తం కేవలం ఎన్నికలకోసమేనని, వెంటనే అమలుచేసి బిజెపి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. విపక్షం ఈ బిల్లును ఒక ఆటపట్టించే భ్రమగా మాత్రమే ఉందని దుయ్యబట్టింది. ఈ బిల్లుద్వారా మహిళలకు లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల్లో 33శాతం సీట్లను కేటాయించాల్సి ఉంటుంది. బిల్లును తనకు అనుకూలంగా మార్చుకునేందుకు వీలుగా జనాభాగణన, పునర్విభజన సాకులు తెస్తోందని ఇండియా కూటమినేతలు విమర్శించిన సంగతి తెలిసిందే.

# హిజాబ్‌ను కాదంటే పదేళ్ల జైలు శిక్ష

**రియాద్, సెప్టెంబరు 22:** ఇస్లాం సంప్రదాయం ప్రకా రం బహిరంగ ప్రదేశాల్లో హిజాబ్ ధరించేందుకు విముఖత వ్యక్తం చేసే మహిళలకు, ఇందుకు మద్దతు తెలిపేవారికి భారీ శిక్షలు విధించేలా ఇరాన్ పార్లమెంటు బిల్లును ఆమోదించింది. దీని ప్రకారం గరిష్టంగా పదేళ్ల వరకు జైలుశిక్ష విధించే అవకాశముంది. హిజాబ్ ధరించని మహిళలకు సేవలందించే వ్యాపారులకు సైతం ఈ చట్టం వర్తిస్తుంది. గతేడాది హిజాబ్ వివాదం కారణంగా పోలీస్ కస్టడీలో మృతి చెందిన మహసా అమిని (22) ఘటనకు సరిగ్గా ఏడాది పూర్తయిన నేపథ్యంలో ఇరాన్ ఈ బిల్లును తీసుకు రావడం గమనార్హం. ఈ బిల్లు రాజ్యాంగ పరిరక్షకులుగా పనిచేసే మతాధికార సంస్థ గార్డియన్ కౌన్సిల్ అంగీకారం పొందాల్సి ఉంది. ఈ అంగీకారం కూడా పొందాక ప్రాథమికంగా మూడేళ్లపాటు బిల్లు అమలులోకి వస్తుంది.



| | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| [illegible] | | | | | | | | | | | | | |
| | 17 | పట్టా | ట్ట | | తండ్రి పెంటయ్య | | | | | | | | |
| 256 | 456/17/3 | లావుని పట్టా | మెట్ట | 0.04 | మాణిక్యమ్మ భర్త మల్లయ్య | | | | | | | | |
| 257 | 456/25 | లావుని పట్టా | మెట్ట | 1.12 | కుంట్ల లక్ష్మమ్మ భర్త క్రిష్ణయ్య | | | | | వేప | 2 | | |
| 258 | 456/4 | లావుని పట్టా | మెట్ట | 0.07 | గోనెల తోపతయ్య తండ్రి హనుమయ్య | | | | | | | | |
| | | మొత్తం | | 63.20 | | | | | | | 95 | | |
| 259 | 455/1 | లావుని పట్టా | మెట్ట | 2.00 | గుంత దస్తయ్య తండ్రి చంద్రయ్య | సర్వే నం.454 | సర్వే నం.455 | పిడిబి | సర్వే నం.455 | వేప | 4 | | |
| | | మొత్తం | | 2.00 | | | | | | | 4 | | |
| 260 | 625/అ | లావుని పట్టా | మెట్ట | 2.00 | గోవిందు చంద్రయ్య తండ్రి ఎల్లయ్య | సర్వే నెం 599, 472, 471 | సర్వే నెం 624 | సర్వే నెం 625 | సర్వే నెం 612, 624 | చింత | 2 | 5-హెచ్‌పి బోరు | - |
| 261 | 625/ఆ | లావుని పట్టా | మెట్ట | 1.00 | పత్లావత్ గోబ్రియ నాయక్ తండ్రి మాన్య నాయక్ | | | | | | | | |
| 262 | 625/ఇ | లావుని పట్టా | మెట్ట | 1.00 | కాట్రావత్ రమ్లి భర్త హన్యా నాయక్ | | | | | | | | |
| | | మొత్తం | | 4.00 | | | | | | | 2 | | |
| 263 | 473/3/1 | లావుని పట్టా | మెట్ట | 2.00 | చిరంజి పెద్ద వెంకటయ్య తండ్రి పెంటయ్య | | | | | | | | |
| 264 | 473/5/2 | లావుని పట్టా | మెట్ట | 0.27 | మోర సత్యమ్మ భర్త వెంకటయ్య | | | | | | | | |
| 265 | 473/2 | లావుని పట్టా | మెట్ట | 1.03 | జి.లక్ష్మమ్మ భర్త చిన్న నర్సింలు | | | | | | | | |
| 266 | 473/3/2 | లావుని పట్టా | మెట్ట | 1.03 | జి.అంజిలమ్మ భర్త పెద్ద నర్సింలు | సర్వే నెం.473 | సర్వే నెం.473 | సర్వే నెం.473 | సర్వే నెం.473 | | | | |
| 267 | 473/ఉ/1 | లావుని పట్టా | మెట్ట | 0.27 | చిరంజి అంజిలమ్మ భర్త చిన్నయ్య | | | | | | | | |
| 268 | 473/5/1 | లావుని పట్టా | మెట్ట | 0.26 | మోర అంజిలమ్మ భర్త పెంటయ్య | | | | | | | | |
| 269 | 473/ఉ/3 | లావుని పట్టా | మెట్ట | 0.26 50 | చిరంజి సత్యమ్మ భర్త మల్లయ్య | | | | | | | | |
| 270 | 473/8/1 | లావుని పట్టా | మెట్ట | 0.26 | మోర రాములు తండ్రి చంద్రయ్య | | | | | | | | |
| 271 | 473/2అ | లావుని పట్టా | మెట్ట | 1.20 | గర్క అంజిలమ్మ భర్త నారాయణ | | | | | | | పౌల్ట్రీ ఫామ్ | 1 |
| 272 | 473/ఉ/2 | లావుని పట్టా | మెట్ట | 0.26 50 | చిరంజి చంద్రమ్మ భర్త పోశన్న | | | | | | | | |
| | | మొత్తం | | 09.25 | | | | | | | | | |
| | | వెరశి మొత్తం | | 135.30 | | | | | | | 166 | | |

చట్టం నెం. 30 ఆఫ్ 2013 యొక్క సెక్షన్ 15 క్రింద ఏర్పాటు చేయబడిన విధంగా ఆసక్తిగల వ్యక్తుల అభ్యంతరాలను విచారించి మరియు తగు విచారణ చేపట్టిన తరువాత ఇట్టి రూఢీ ప్రకటన జారీ చేయబడినది.

ప్రాజెక్టు కొరకు భూమి సేకరించబడుచున్నందున నిర్మాణ దశలో సదరు భూమి లేదా సదరు భూమి యొక్క ఏదేని భాగము, ఇతర భాగాలలో ఉండే గనులు, ఖనిజాలను త్రవ్వు సమయంలో బొగ్గు, ఇనుము, రాయి, నాపరాయి లేదా ఇతర ఖనిజాలు గనుల నుండి వచ్చే ఖనిజాలు అవసరం లేవు.

భూమి యొక్క ప్లాన్ భూసేకరణ అధికారి & రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్, మహబూబ్‌నగర్ వారి కార్యాలయంలో ఏదేని పని దినమున పరిశీలించుకొనవచ్చును.

సం/- భూసేకరణ అధికారి & రెవిన్యూ డివిజనల్ అధికారి మహబూబ్‌నగర్ | సం/- అదనపు కలెక్టర్ మహబూబ్‌నగర్ | సం/- జిల్లా కలెక్టర్ మహబూబ్‌నగర్

DIPR Ro No.647/LA/PP/Agency/2023-24

# అంగన్‌వాడీలు తక్షణమే సమ్మె విరమించాలి

## మూడుసార్లు వేతనాలు పెంచాం..

## కేంద్రం పరిధిలోనే రెగ్యులరైజ్ అంశం

## మంత్రి సత్యవతి రాథోడ్

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** అంగన్‌వాడీ టీచర్లకు, ఆయాలకు వేత నాలను గతంలో ఎన్నడు లేనివిధంగా పెంచిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కు తుందని గిరిజన స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. శుక్రవారం వెంగళరావునగర్‌లోని మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మంత్రి సత్యవతి రాథోడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీలు వెంటనే సమ్మె విరమించాలని పేర్కొన్నారు. న్యాయమైన డిమాండ్స్ నెరవేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం జీవో విడుదల చేసిన తరువాత సమ్మె చేయడం కరెక్ట్ కాదని తెలిపారు. సమాజంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారులు ఎక్కువ మంది బలహీన వర్గాల వారే ఉన్నారని పేర్కొన్నారు.. వారిని ఇబ్బందులకు గురిచేయొద్దని, అంగన్‌వాడీల సర్వీస్‌ను కొనసాగించాలని కోరారు. దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా అంగన్‌వాడీలకు తెలంగాణ రాష్ట్రంలో అన్ని విధాలుగా అండగా నిలుస్తోందని తెలిపారు. కొందరు ఉద్దేశపూర్వకంగా రాజకీయ లబ్ధి కోసమే అంగన్‌వాడీలను తప్పుదారి పట్టిస్తున్నారని పేర్కొన్నారు. అంగన్‌వాడీలు వాస్తవాలను గ్రహించి వెంటనే విధులకు హాజరు కావాలని తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల వేతనాలను గతంలో ఎన్నడూ లేనివిధంగా పెంచిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. అంగన్‌వాడీలు రెగ్యులర్ చేయాలని కేంద్ర పరిధిలోని అంశం అని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న డిమాండ్లని రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చడం కష్టం అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి అంగన్‌వాడీల తరుపున లేఖ రాస్తాం అని పేర్కొన్నారు. అవసరమైతే మేము స్వయంగా వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి అప్పీల్ చేస్తాం అని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల మాదిరే పిఆర్‌సీ ఇస్తున్నామని తెలిపారు. ప్రతి నెల 14వరకు జీతాలు చెల్లిస్తున్నామని పేర్కొన్నారు. ఏరాష్ట్రంలో కూడా తెలంగాణలో ఇచ్చే జీతాలు ఇవ్వడం లేదని ఆమె తెలిపారు. సమ్మె బాటలో సమస్యలు పరిష్కారం కావు, వినతిపత్రం ద్వారా సమస్యలను ముఖ్యమంత్రి కేసీఆర్ పరిష్కరిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న అన్ని డిమాండ్లను నెరవేర్చాం అని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అంగన్‌వాడీలకు మూడు సార్లు వేతనాలు పెంచారని తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విధంగా అంగన్‌వాడీ టీచర్లకు తెలంగాణ రాష్ట్రంలో 13,650 వేతనాలు అందిస్తుందని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల అంగన్‌వాడీలకు కనీస వేతనాలు ఇవ్వడం లేదని తెలిపారు. మహారాష్ట్రలో 6,500, రాజస్థాన్‌లో 6,230, గుజరాత్‌లో 7,800, వెస్ట్ బెంగాల్ 8,250, ఆంధ్రప్రదేశ్‌లో 11,500 మాత్రమే ఇస్తున్నారని అన్నారు. ఉద్యోగ విరమణ వయసు 65సంవత్సరాలు చేస్తూ, అంగన్‌వాడీ టీచర్లకు లక్ష రూపాయలు, అంగన్‌వాడీ ఆయాలకు 50వేల రూపాయలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు.



హైదరాబాద్‌లోని వెంగళరావునగర్‌లో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న మంత్రి సత్యవతి రాథోడ్

# నర్సాపూర్‌లో రూ. 10 లక్షల నకిలీ మద్యం పట్టివేత

## గుట్టురట్టు చేసిన ఎక్సైజ్ అధికారులు

## సీసాలు స్వాధీనం..నిందితుల అరెస్ట్

**నర్సాపూర్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** నర్సాపూర్ ఎక్సైజ్ అధికారుల అధ్వర్యంలోనర్సాపూర్ ఎక్సైజ్ పరిధిలోని 10 లక్షల విలువైన భారీ నకిలీ మద్యం గుట్టురట్టు చేశారు.ఇందుకు బాధ్యులైన నిందితులను అరెస్ట్ చేయడం జరిగింది. ఈసందర్బంగా కేసు వివరాలను తెలంగాణా రాష్ట్ర ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ హరికిషన్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నర్సాపూర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నమ్మదగిన సమాచారం మేరకు డిటిఎఫ్ నరెందర్, నర్సాపూర్ ఎక్సైజ్ సిఐ పద్మ లు తమ సిబ్బందితో మధ్యం దుకాణాల పై దాడులు చేయగా తూప్రాన్ మండలం ముప్పిరెడ్డిపల్లి , కాళ్ళకల్ వైన్స్ దుకాణాల్లో దాడులు చేయగా నకిలీ మధ్యం పట్టుబడిందని తెలిపారు.నకిలీ మధ్యం అమ్ముతున్న మదన్‌చౌదరి అతని కొడుకు సూర్య చౌదరిలు తండ్రి కొడుకులను విచారించగా సిద్దిపేట జిల్లా ములుగు ౦ండలం కొత్తూర్ గ్రామంలోని సంజయ్‌కుమార్,పురుషోత్తం దుశ్శాసన్ లు నకిలీ మధ్యం తయారు చేస్తున్నట్లు మదన్‌చౌదరి, కొడుకు సూర్య చౌదరి తెలిపారన్నారు. దీంతోహుటాహుటిన ఎక్సైజ్ అధికారులు సిబ్బందితో కొత్తూరు గ్రామానికి వెళ్ళి పురుశోతం ఇంటిపై దాడులు చేశారు.

ఈ దాడిలో పురుశోత్తం ఇంటిలోరకరకాల కల్తీ మధ్యం ను తయారు చేసె లేబుల్స్ కాప్స్ వంటి పరికరాలు లభ్యమయ్యాయని తెలిపారు.అంతేగాక 5 వేల232 మధ్యం బాటిళ్ళు లభించగా గోవా నుండి తెచ్చిన రాయల్ బ్లాక్ బాటిళ్ల నుండి మధ్యం తీసి తెలంగాణా రాష్ట్రానికి చెందిన ఆఫీసర్స్ చాయిస్, ఐబి బాటిళ్ళలో కలిపి కల్తీ మధ్యం తయారు చేసి అమ్ముకుంటున్నారని తెలిపారు.

ఐబి బాటిళ్ళు 510,ఆపిసర్ చాయిస్ 981 కల్తీ మందు



నర్సాపూర్‌లో మీడియాతో మాట్లాడుతున్న ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ హరికిషన్ తదితరులు

తయారిగా ఉండగా లేబుల్స్ 1172,క్యాప్స్ 86, ఖాళీ బాటిళ్ళు 9 వేల కు పైగా ఉన్నాయని తెలిపారు. వీటినన్నింటిని ఎక్సైజ్ అధికారులు సీజ్ చేయడం జరిగింది. కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ హరికిషన్, డిటిఎఫ్ నరెందర్, నర్సాపూర్ ఎక్సైజ్ సిఐ పద్మ లతో పాటు అసిస్టెంట్ కమీషనర్ కె.రఘురాం, అసిస్టెంట్ సూపరిండెంట్ కె.శ్రీనివాస్‌రావు, ఎక్సైజ్ సబ్ ఇన్స్‌పెక్టర్ ఖాజా అజీజ్ అహ్మద్ ,సిబ్బంది చంద్రయ్య, ఎల్లయ్య, తిరుమలయ్య,సిఅండ్‌హెచ్‌సి సిబ్బంది కె .రాజు, హరీష్, నరేశ్, సత్య, చామంతి, అనిల్ , ప్రభాకర్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సోనాకు దేశవ్యాప్త డిమాండ్

**హైదరాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** తెలంగాణలో పండుతున్న వరి ధాన్యం సోనా రకానికి దేశ వ్యాప్తంగా డిమాండ్ పెరుగుతోంది. తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రూపొందించిన తెలంగాణ సోనా రకం బియ్యం తక్కవ కాలంలోనే రాష్ట్రంతో పాటు, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, మహారాష్ట్రతో సహా వివిధ రాష్ట్రాల్లో విస్తృతంగా ప్రాచుర్యం పొందింది. అన్ని వర్గాల ప్రజలు ఈ రకం బియ్యం అన్నం తినేందుకు ఇష్టపడుతున్నారు. దీంతో వివిధ మార్కెట్లలో సోనా రకానికి రోజు రోజుకూ ఆదరణ లభిస్తుండటంతో వినియోగదారులకు వాటిని అందుబాటులో ఉంచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో దేశంలోని పలు ప్రాంతాల్లో తెలంగాణ సోనా-ఆర్ఎన్ఆర్ 15048 వరి రకం బియ్యం మార్కెటింగ్ చేసేందుకు పలు సంస్థల ముందుకు వస్తున్నాయి. ఇందులో భాగంగా తెలంగాణ సోనా రకాననఇన మార్కెటింగ్ చేసేందుకు కర్నాటక రాష్ట్రంలోని బళ్లారికి చెందిన ఒక రైస్ ఇండస్ట్రీ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంతో అవగాహన ఒప్పందం కూడా కుదుర్చుకుంది. ఈ ఒప్పందం రెండేళ్ల పాటు కొనసాగనుందని వ్యవసాయ విశ్వవిద్యాలయ అధికారులు వెల్లడించారు.

# శాయంపేటలో గోడకూలి ముగ్గురు మృతి

**పరకాల, ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తూ ఇంటిగోడ కూలడంతో అక్కడే మాట్లాడుకుంటున్న ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. హన్మకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో శుక్రవారం ఈ దుర్ఘటన జరిగింది. శాయంపేటలోని పోచమ్మ గుడికాలనీలో నివాసం ఉంటున్న మోరే సాంబయ్య, లోకపోయిన సారలక్ష్మి, భోగి జయమ్మ ఆ కాలనీలో ముస్కే సురేష్ ఇంటి పక్కన నిలబడి మాట్లాడుతుండగా ప్రమాదవశాత్తూ ఒక్కసారిగా ఇంట ి గోడ కూలి మోరె సాంబయ్య, సార లక్ష్మి, అక్కడికక్కడే మృతి చెందగా తీవ్ర గాయాలైన జయమ్మను 108 ద్వారా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పరకాలకు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మల్లేష్ యాదవ్ తెలిపారు.శాయంపేట మండల కేంద్రంలో ప్రమాదవశాత్తు ఇంటి గోడ కూలి మృతి చెందిన మోరే సాంబయ్య,లోకపోయిన సారలక్ష్మి,భోగి జయమ్మల కుటుంబాలకు రూ.5వేల చొప్పున వరంగల్ జడ్పీ చైర్మన్ గండ్ర జ్యోతి ఆర్థిక సహాయం అందజేశారు.పరకాల ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీలో పార్థివ దేహాలకు నివాళులర్పించి ప్రమాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలను అన్నివిధాలా ఆదుకుంటామని తెలిపారు.

# పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టి.. కులగణన నిర్వహించాలి

- ఢిల్లీ అంబేడ్కర్ విగ్రహం వద్ద ఎంపి ఆర్.కృష్ణయ్య నిరసన దీక్ష
- మద్దతు తెలిసిన వివిధ పార్టీల ఎంపిలు

**హైదరాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో బిసిబిల్లు పెట్టి చట్టసభల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని.. దేశవ్యాప్తంగా కులగణన చేయా లని, కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం ఢిల్లీలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో నిరసన దీక్షను నిర్వహించగా దీనికి వైసిపి ఎంపి భీదమస్తాన్‌రావు, బిఆర్ఎస్ ఎంపి బడుగుల లింగయ్య



అంబేద్కర్ విగ్రహం తెలుపుతున్న ఆర్.కృష్ణయ్య, లింగయ్యయాదవ్, విహెచ్, గుజ్జ కృష్ణ తదితరులు

యాదవ్, మాజీ ఎంపి విహెచ్ ,మల్లురవి తదితరులు మద్దతు తెలిపారు. ఈసందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్ని కులాలు, సామాజిక వర్గాలకు వారివారి జనాభా ప్రకారం రాజకీయ రంగంలో ప్రాతినిథ్యం కల్పించాలని కానీ మనదేశంలో 56శాతం ఉన్న బిసిలకు ఇంత వరకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించకుండా అణచిపెట్టారన్నారు. ప్రపంచంలో అనచివేత, వివక్షతకు గురైన అన్ని వర్గాలనే గుర్తించి వాటా ఇచ్చి ఇతర అభివృద్ధి చెందిన వర్గాలతో సమానంగా అభివృద్ధి చేస్తే ..మనదేశంలో మాత్రం పీడిత కులాలను ఇంకా అణచి వేయాలని చూస్తున్నారన్నారు. దీనికి ఉదహారణ అన్ని రంగాల్లో చెందిన అగ్ర కులాలకు ఆగ మేఘాల మీద పార్లమెంట్‌లో బిల్లు పెట్టి ఒకేఒక్కరోజులో 10శాతం రిజర్వేషన్లు కల్పించిన కేంద్రం ..బిసిలకు రిజర్వేషన్లు పెట్టాలని 30ఏళ్లుగా పోరాడుతున్నా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఈదేశంలో బిసిలను బిచ్చగాళ్లను చేశారని రాజ్యా ధికారంలో వాటా ఇవ్వకుండా గొర్రెలు, బర్రెలు, పెన్షన్లు ఇచ్చి వారితో ఓట్లు వేయిం చుకుని శాశ్వత బిచ్చగాళ్లగా మార్చారన్నారు. పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టిచట్టసభల్లో బిసిలకు 50శాతం రిజర్వేషన్లు పెట్టే వరకు తన పోరాటం ఆపేది లేదని ఆర్.కృష్ణయ్య పేర్కొన్నారు. జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ,డాక్టర్ ఎం.మారేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నీలం వెంకటేష్‌తోపాటు ఎపి, తెలంగాణ, కర్ణాటకకు చెందిన నాయకులు పాల్గొన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ : ఖమ్మం
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నెం.14/2023-24
తేది: 21.09.2023
1) 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ క్రింద 1నం. పనికి ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. 2) టెండరుదారులు తదుపరి వివరాలకు టెండర్ షెడ్యూల్‌ను 'ఇ' మార్కెట్ ప్లేస్ https://tender.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. స్వీకరణకు చివరి తేది: 30.09.2023 మ.3.00గం. వరకు. ఫోన్ నెం. 9440818085.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (R&B) డివిజన్ :: ఖమ్మం.
DIPR.No. 1739-DP/CL/Advt/1/2023-24
తేదీ: 22.09.2023



తెలంగాణ స్టేట్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్
టూరిజం హౌస్, 3-5-891, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029
ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండర్ ప్రకటన నం.21/SE/TSTDC/2023-24, తేది: 21.09.2023
1) (క్ర.సం.2) పని పేరు: యాదాద్రి భువనగిరి (జిల్లా) యాదగిరిగుట్ట వద్ద రిసెప్షన్-కం-సెక్యూరిటీ రూమ్ నిర్మాణం. 3) అంచనా ధర (రూ.లక్షలలో): 15.00. 4) బిడ్ డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది: 22.09.2023. అర్హులైన కాంట్రాక్టర్లు నుండి ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాంపై బిడ్స్ ఆహ్వానింపబడుతున్నవి. కాంట్రాక్టర్లు సమాచారాన్ని ముఖ్యంగా ZIP ఫార్మేట్‌లో అప్‌లోడ్ చేసుకొనవలసినదిగా కోరడమైనది. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, TSTDC లిమిటెడ్, హైదరాబాద్
DIPR.No.7040-PP/CL/Advt/1/2023-24, తేది: 22.09.2023

# మంత్రి కెటిఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లోకి బిజెపి నేతలు

### బిఆర్ఎస్‌లోకి గాయకుడు ఏవూరి సోమన్న..

### తెలంగాణకు పర్యాయపదం సిఎం కెసిఆరే!



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 22:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సమక్షంలో బిజెపి నేత వెంకట్‌రెడ్డి దంపతులు శుక్రవారం బిఆర్ఎస్‌లో చేరారు. బిజెపి గద్వాల్ జిల్లా ఇన్‌చార్జి వెంకట్‌రెడ్డి, ఆయన సతీమణి బాగ్ అంబర్‌పేట్ డివిజన్ కార్పొరేటర్ పద్మా వెంకటరెడ్డి మంత్రి కెటిఆర్ సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. బిజెపికి రాజీనామా చేసిన అనంతరం బిఆర్ఎస్‌లో చేరినట్లు ఈ సందర్భంగా వారు ప్రకటించారు. గత 40 ఏళ్లుగా పార్టీకి సేవలందించానని, ఆ ఉద్దేశంతోనే అంబర్‌పేట అసెంబ్లీ టికెట్ ఆశించానని, కానీ పార్టీ నుంచి ఎలాంటి సమాధానం రాలేదని,మనస్థాపానికి గురై పార్టీకి రాజీనామా చేసినట్లు తెలిపారు. ఇన్నేళ్లుగా పార్టీకి సేవ చేస్తున్నానని,ఇప్పటికీ అవకాశం రాకపోతే ఎలా? అని ప్రశ్నించారు. కిషన్‌రెడ్డిని కలవడానికి ప్రయత్నిస్తే సమయం ఇవ్వడం లేదన్నారు. మీరు పోటీ చేయకుంటే నేను పోటీ చేస్తానని కిషన్‌రెడ్డికి స్పష్టంగా అడిగితే పార్టీ నిర్ణయిస్తుందని దాట వేశారని వెంకటరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రజాగాయకుడు ఏవూరి సోమన్న త్వరలో బిఆర్ఎస్‌లో చేరబోతున్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆయన శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రభుత్వ విప్ బాల్కసుమన్,ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, పార్టీ సీనియర్ నేత దాసోజు శ్రవణ్‌ల సమక్షంలో ఏవూరి సోమన్న మంత్రి కెటిఆర్‌ను ఆలింగనం చేసుకున్నారు. ఇరువురూ పరస్పర క్షేమ సమాచారాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా తాను త్వరలో పార్టీలో చేరనున్నట్లు ఏవూరి సోమన్న ప్రకటించారు. ప్రజాగాయ కుడిగా,ప్రత్యేక కళాకారుడిగా గుర్తింపు తెచ్చుకున్న ఏవూరి సోమన్న నిర్ణయాన్ని మంత్రి కెటిఆర్ స్వాగతించారు. తెలంగాణ అభివృద్ధిలో తాను భాగస్వామ్యం కావాలని సోమన్న నిర్ణయించుకోవడం శుభ పరిణామం అని ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ పేర్కొన్నారు. సందర్భం వచ్చినప్పుడు తెలంగాణ శక్తులన్నీ ఏకం అవుతాయని చెప్పటానికి సోమన్న గొప్ప ఉదాహరణ అని తెలిపారు. గుంపులు,గ్రూపులతో తెలంగాణకు తీవ్ర నష్టం కలుగుతుందని తాను బిఆర్ఎస్‌లో చేరేందుకు నిర్ణయించుకున్నానని సోమన్న స్పష్టం చేశారు. ఎవరెన్ని చెప్పినా తెలంగాణకు ప్రత్యామ్నాయం... పర్యాయపదం సిఎం కెసిఆరేనని, అది తన అనుభవం తేల్చిన సత్యమని తెగేసి చెప్పారు. ఇదే తాను బిఆర్ఎస్‌లో చేరాలని నిర్ణయించుకోవడానికి ప్రధాన కారణమని అన్నారు. నల్లగొండ జిల్లా తుంగతుర్తి నియోజకవర్గానికి చెందదిన సోమన్న అటు రాజకీయాల్లో ఇటు సాంస్కృతిక కళా రంగాల్లో తనకంటూ ప్రత్యేక ముద్రను వేసుకున్నారు. రాజకీయాల్లో వైఎస్సార్టీపి నాయకురాలు వైఎస్ షర్మిలకు కుడి భుజంగా వ్యవహరించారు. అంతకు ముందు రేవంత్‌రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయనతో కొంతకాలం ప్రయాణించారు.

## ఎంసెట్(బైపిసి) ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్‌లో

# 9,824 మందికి సీట్ల కేటాయింపు

### 26లోపు కాలేజీల్లో చేరాలి, మరో 221 సీట్లు ఖాళీ

### సాంకేతిక విద్య శాఖ కమిషనర్ వాకాటి కరుణ

**హైదరాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఎంసెట్(బైపీసీ) ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్‌లో భాగంగా సీట్ల కేటాయింపును చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సీట్లలో 97.80 శాతం సీట్లను కేటాయించినట్లు సాంకేతిక విద్య శాఖ కమిషనర్ వాకాటి కరుణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో 91,906 మంది ఎంసెట్‌లో క్వాలిఫై అయ్యారు. వారిలో రాష్ట్ర వ్యాప్తంగా 19,045 మందికి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యారు. బీ ఫార్మసీతోపాటు, ఫార్మా డీ, బయోటెక్నాలజీ, బయో మెడికల్ ఇంజనీరింగ్, ఫార్మాస్యూటికల్ ఇంజనీరింగ్ కోర్సుల్లో అడ్మిషన్లను ఎంసెట్(బైపీసీ)-2023 కౌన్సెలింగ్ ద్వారా చేపడుతున్న విషయం తెలిసిందే. మొత్తం 10,045 సీట్లలో కౌన్సెలింగ్ ప్రక్రియను చేపడతారు.వాటిలో ఫైనల్ ఫేజ్‌లో 9824 మందికి సీట్లు కేటాయించారు. మరో 221 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఈ నెల 17 నుంచి 20 ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరించారు. 121 కాలేజీల్లో 8270 బీ ఫార్మసీ సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 8059 సీట్లు కేటాయించారు. మరో 211 సీట్లు ఖాళీగా ఉన్నాయి. 67 ఫార్మా డీ కాలేజీల్లో 1543 సీట్లు అందుబాటులో ఉన్నాయి. వాటిలో 1534 సీట్లు కేటాయించారు. మొత్తం 10,045 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 9824 సీట్లు కేటాయించారు. మరో 221 సీట్లు ఖాళీగా ఉన్నాయి. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారిలో 5639 మందికి సీట్ల కేటాయింపు చేయలేదు. 619 ఈడబ్ల్యూఎస్ కోటాలో సీట్లను కేటాయించారు. 80 కాలేజీల్లో 100 శాతం సీట్లు కేటాయించారు. అందులో 7 యూనివర్సిటీ కాలేజీలు ఉండగా.. ఒకటి ప్రభుత్వ కాలేజీ మరియు 72 ప్రైవేటు కాలేజీలు ఉన్నాయి. సీటు పొందిన విద్యార్థులు ఫీజు చెల్లించి ఈ నెల 25 లోపుగా ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని.. 26లోపు సీటు పొందిన కాలేజీల్లో చేరాలని అధికారులు సూచించారు.



అశేష భక్తకోటి మధ్య గరుడునిపై దర్శనమిస్తున్న మలయప్ప

# తిరుమలలో వైభవంగా గరుడోత్సవం

### అశేష సంఖ్యలో హాజరైన భక్తులు

**తిరుమల, సెప్టెంబరు 22, ప్రభాతవార్తప్రతినిధి:** తొమ్మిదిరోజుల బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజురాత్రి జరిగే గరుడవాహనసేవకు 108 దివ్యదేశాల్లోనే అత్యంత విశిష్టత సంతరించుకుంది. గరుడునిపై ఏడుకొండలవాడిని దర్శించుకుంటే తమ జన్మం పావనమవుతుందని హిందూ భక్తుల ప్రగాఢ విశ్వాసం. అందుకే ఏడాదిలో జరిగే గరుడసేవలకు భక్తుల నుంచి అంతటి పవిత్రత, ప్రాధాన్యత కనిపిస్తుంది. వార్షిక బ్రహ్మోత్సవాలలో ఐదవరోజు శుక్రవారం రాత్రి జగన్నాటకసూత్రధారి శ్రీమలయప్పస్వామి తనకిష్టమైన గరుడునిపై విహరిస్తూ భక్తజనానికి దర్శనమిచ్చాడు. సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత విశేషసర్వాలంకభూషితుడైన మలయప్పను సర్వాంగసుందరంగా ,లక్ష్మీకాసుల హారం, పచ్చల హారంతో అలంకరించిన అర్చకులు 7గంటలకు వాహనమండపంవద్ద గరుడవాహనాన్ని వేదఘోష్టితో కర్పూరహారతులిచ్చి ఊరేగించారు. చల్లటివాతావరణంలో వింజామరలు చల్లగా విసురుతుండగా భక్తుల గోవిందనామ్మరణల మధ్య మెల్లగా మలయప్పస్వామి భక్తకోటిని కరుణించడానికి ఆలయమాఢవీధుల్లో ఊరేగడానికి కదిలాడు. ఆద్యంతం భక్తుల భక్తిపారవశ్యంతో గరుడునిపై కటాక్షించాడు. గోదాదేవి ప్రత్యేక పూలమాలలు ,సహస్రనామమాలహారం అలంకృత ఛత్రాలు స్వామివారి గరుడవాహనసేవకు మరింత శోభను చేకూర్చాయి. గరుడవాహనంద్వారా స్వామివారు దాసానుదాస ప్రపత్తికి తాను దాసుడని తెలియజేశారు. గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తకోటికి తెలియజేశాడు. మెల్లగా మాఢవీధుల్లో వేచివున్న భక్తజనానికి స్వామివారు నేనున్నానంటూ అభయమిచ్చాడు.

# ఆసీస్‌పై 5 వికెట్ల తేడాతో భారత్ విజయం

### మూడు వన్డేల సీరిస్‌లో ఆధిక్యం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 22:** వరల్డ్ కప్ ముంగిట ఆడుతోన్న చివరి వన్డే సిరీస్‌లో భారత్ శుభారంభం చేసింది. మొహాలీ వేదికగా జరిగిన మొదటి వన్డే(ఇండియా వర్సెస్ ఆసీస్) మ్యాచ్‌లో ఆసీస్‌పై టీమ్ ఇండియా ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత ఆస్ట్రేలియా సరిగ్గా 50 ఓవర్లలో 276 పరుగులకు ఆలౌటైంది. అనంతరం లక్ష్య ఛేదనలో భారత్ 48.4 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 281 పరుగులు చేసి విజయం సాధించింది. దీంతో మూడు వన్డేల సిరీస్‌లో భారత్ 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఐదు వికెట్ల ప్రదర్శన చేసి షమీ(5/51)కి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. రెండో వన్డే మ్యాచ్ ఆదివారం ఇండోర్ వేదికగా జరగనుంది. భారత్‌లోనే అయినా ఆసీస్ జట్టును తేలిగ్గా తీసుకోకూడదనే విషయం ఈ మ్యాచ్‌తో టీమ్ ఇండియాకు తెలిసొచ్చింది. ఓపెనర్లు శుభ్‌మన్ గిల్(74), రుతురాజ్ గైక్వాడ్(71) తొలి వికెట్‌కు 142 పరుగులను జోడించి విజయానికి బాట వేశారు. అయితే ఆసీస్ ఆటగాళ్లు స్వల్ప వ్యవధిలో ఓపెనర్లతో పాటు వన్‌డౌన్ ప్లేయర్ శ్రేయస్ అయ్యర్(3)ను పెవిలియన్‌కు చేర్చారు. రుతురాజ్ జంపా ఎల్బీ చేయగా... గిల్‌ను క్లీన్‌బౌల్డ్ చేశాడు. ఇక జంపా బౌలింగ్‌లోనే శ్రేయస్ రనౌట్ రూపంలో పెవిలియన్‌కు చేర్చాడు.

మరికాసేపటికే ఇషాన్ కిషన్(18) కూడా పెవిలియన్‌కు చేరాడు.దీంతో 33 ఓవర్లకు భారత్ స్కోర్ 185/4కి చేరింది. దీంతో విజయం కష్టమవుతుందేమోననే అనుమానం అభిమానుల్లో నెలకొంది. ఆ తర్వాత సూర్యకుమార్ క్రీజ్‌లోకి వచ్చినా... ఆసీస్‌పై గత గణాంకాలను చూస్తూ పెద్దగా ఎవరికీ నమ్మకంగా లేదు. ఎందుకంటే ఆసీస్‌తో గత వన్డే సిరీస్‌లోని మూడు మ్యాచుల్లోనూ సూర్య డకౌట్‌గా పెవిలియన్‌కు చేరాడు. అయితే,అందరి అంచనాలను పటాపంచలు చేస్తూ సూర్య(50) నిలకడగా ఆడి హాఫ్ సెంచరీ సాధించాడు. మరోవైపు కెప్టెన్ కెఎల్ రాహుల్(58) తోడయ్యాడు. వీరిద్దరూ ఐదో వికెట్‌కు 80 పరుగులు జోడించారు. మరో 12 పరుగులు అవసరమైన సమయంలో సూర్య ఔటైనా... రవీంద్ర జడేజా(3)తో కలిసి రాహుల్ జట్టును విజయ తీరాలకు చేర్చాడు. టాస్ నెగ్గి బౌలింగ్ ఎంచుకున్న భారత్‌కు షమీ శుభారంభం ఇచ్చాడు.

# సిఐడి కస్టడీకి చంద్రబాబు

>> తెలపాలని కోరారు. ప్రతి రోజు ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విచారణకు అనుమతించారు.ఆదివారం సాయంత్రం కస్టడీ ముగిసిన తరువాత వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు ముందు హాజరు పరచాలని న్యాయమూర్తి ఆదేశించారు.కస్టడీ పిటిషన్‌పై తీర్పు ఇవ్వడానికి ముందు ఎసిబి కోర్టు న్యాయమూర్తి రిమాండ్‌ను రెండు రోజులు పాటు పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసారు.ఈ సందర్భంలో ఆమె చంద్రబాబుతో వర్చువల్‌గా మాట్లాడారు. చంద్రబాబుకు జైలు ఎటువంటి సౌకర్యాలున్నది అడిగారు.ఎటువంటి అసౌకర్యం ఉన్నా తనకు తెలపాలని కోరారు.ఆయనను సిఐడి కస్టడీ కోరుతున్నట్లు న్యాయమూర్తి చంద్రబాబుకు తెలిపారు.తాను ఈ కేసుతో సంబంధంలేని వ్యక్తినని చంద్రబాబు న్యాయమూర్తికి తెలిపారు. తనను కస్టడీకి అనుమతించవద్దని కోరారు. అనంతరం ఆమె కస్టడీ పిటిషన్‌పై తీర్పు వెలువరించేందుకు సిద్ధమవ్వగా,హైకోర్టులో చంద్రబాబు క్వాష్‌పిటిషన్‌పై తీర్పు వస్తుందని ఆయన తరపు న్యాయవాదులు తెలియజేసారు.దాంతో న్యాయమూర్తి హైకోర్టు క్వాష్ కోర్టులో తీర్పు అనంతరం చంద్రబాబు కస్టడీ పిటిషన్‌పై తీర్పును ఇచ్చారు.

# ఎపి అసెంబ్లీలో మళ్లీ అదే సీన్

## గందరగోళంతో ఆరంభమైన సభ

### చంద్రబాబు కుర్చీపై నిలబడటం కాదు,కూర్చోండి అని బాలకృష్ణతో అన్న అంబటి

### మిగిలిన సమావేశాలను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించిన టిడిపి సభ్యులు



స్పీకరు తమ్మినేని సీతారామ్, శాసనసభలో విజిల్ వేస్తున్న బాలకృష్ణ, స్పీకరు పోడియం వద్ద ఆందోళన చేస్తున్న టిడిపి సభ్యులు

**విజయవాడ,సెప్టెంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీ అసెంబ్లీ సమా వేశంలో రెండవ రోజైన శుక్రవారం నిన్నటి దృశ్యాలు చోటు చేసు కున్నాయి.సవాళ్ళు,ప్రతిసవాళ్ళు చోటు చేసుకున్నాయి.టీడీపీ ఎం ఎల్ఏల సస్పెన్షన్ల పర్వం కొనసాగింది.వీటిని నిరసిస్తూ టీడీపీలో పలువురు సభ్యులు సభను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించి.బిగ్గరగా నినాదాలు చేసుకుంటూ బయటకు వెళ్ళారు.ఇక నేటి సభలో ప్లకా ర్డుల ప్రదర్శిస్తూ టీడీపీ సభ్యులు స్పీకరు తమ్మినేని సీతారామ్‌పై కాగితాలు చించి ఆయనపై వేసారు.ఫైళ్ళను విసిరారు.ఆయనను పూర్తిగా చుట్టుముట్టి చంద్రబాబు అక్రమ అరెస్ట్ వ్యవహారంలో తాము ఇచ్చిన వాయిదా తీర్మానంపై చర్చకు పట్టుబట్టారు.సైకో సీఎం జగన్,చంద్రబాబును బేషరత్తుగా విడుదల చేయాలంటూ నినాదాలు చేసారు.దాంతోవారిపై వైకాంగ్రెస్ సభ్యులు విరుచుకుని పడ్డారు. దీంతో సభ ఆరంభం నుంచే అంతా రచ్చరచ్చగా కొనసాగింది.ఈ పరిణామాల నడుమ టీడీపీ సభ్యుల వైఖరిపై సిఎం జగన్ తీవ్ర అహసనం ప్రదర్శించారు.ఒక పక్క పోడియం వద్ద టీడీపీ శాసనసభ్యులు ఆందోళన చేస్తుంటే సభ కార్యకలపాలకు ఆటంక కలిగిస్తూ ఈలలు(విజిల్స్) వేసారు.వారి చర్యలపై వై కాంగ్రెస్‌పార్టీ శాసనసభ్యులు తీవ్ర స్వరంతో తిప్పికొట్టారు. నిన్న మీసాలు, తొడగొట్టావు,ఇప్పుడు ఈలలు వేస్తున్నావు.మీ బావ బండారంబయట పడుతుందని భావిస్తున్నావా? అం టూ పలువురు అధికార పార్టీ ఎంఎల్‌ఏలు వ్యాఖ్యానించారు. మంత్రి అంబటి రాంబాబు సభలో లేచి నిలబడి మాట్లా డుతూ బాలకృష్ణ,గోరంట్ల బుచ్చయ్యచౌదరి, గద్దె రామ్మో హనరావులు విజిల్స్ వేయడాన్ని తప్పుపట్టారు. హిందుపురం ఎంఎల్‌ఏ బాలకృష్ణ విపక్షనేత చంద్రబాబు కుర్చీ ఎక్కి నిల బడటాన్ని ప్రస్తావిస్తూ బాలకృష్ణగారు అది చంద్రబాబు కుర్చీ,దానిపై నిలబడటం కాదు అంటూ బిగ్గరగా వ్యాఖ్యా నించారు.బాలకృష్ణ తన తండ్రిని చంద్రబాబు వెన్నుపోటు పొడిచి ఆయన పదవి లాక్కొన్న అంశాన్ని గుర్తు చేసుకొండి చంద్రబాబు సీట్లో కూర్చోండి అంటూ వ్యాఖ్యానిం చారు.ఈక్రమంలో 10నిమిషాలపాటు స్పీకరు సభను వాయిదా వేసారు.సభ తిరిగి ప్రారంభమైనప్పటికి టీడీపీ శాసనసభ్యుల ఆందోళన కొనసా గించారు.ఈ క్రమంలోసభలో పరిస్దితులను వీడియో తీస్తున్న బెండాళం అశోక్,అచ్చెన్ననాయుడుపై స్పీకరు తమ్మినేని సీతారామ్ తీవ్ర స్వరంతో వారిపై మండిపడ్డారు.వారిని సభనుంచి సమావేశాలు పూర్తయ్యే వరకు సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు.ఈ గందరగోళ పరిస్దితుల నడుమ సభా వ్యవహారాల మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ లేచిసభలో స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌పై స్వల్పకాలిక చర్చను చేపడుతున్నట్లు ప్రకటిం చారు.తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు స్పీకరు పొడియంను చుట్టుముట్టి చేస్తున్న ఆందోళన పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసారు.అసెంబ్లీలో ముఖ్యమైన బిల్లులు పాస్ చేస్తున్న తరుణంలో టీడీపీ సభ్యులు ఈలలు వేయడం ఏమిటీ,ఇప్పటికి సభలో పద్దతులు మీరి ఇద్దరిని సమావేశాలు పూర్తయియ్యే వరకు సస్పెండ్ చేసిన తరువాత ఇంకా టీడీపీ శాసనసభ్యులు సభలో సభా సంప్రదాయాలకు విరుద్ధంగా ఆందో ళన చేస్తున్నారంటే వారి ఆలోచన సరిగ్గాలేదన్నారు.సభలో గందరగోళం సృష్టిస్తున్న టీడీపీ ఎంఎల్ఏలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి,నిమ్మకాయల రామానాయుడు,రామకృష్ణబాబులపై చర్యలు తీసుకోవాలని స్పీకరుకు సూచించారు.దీంతో వారిని సభ నుంచి ఒక రోజు పాటు సస్పెండ్ చేస్తూ స్పీకరు తమ్మినేని సీతారామ్ ఆదేశాలు జారీ చేసారు.తెలుగుదేశం శాసనసభ్యుల వ్యవహార సరళి చాలా అనుచితంగా ఉందని స్పీకరు వ్యాఖ్యానించారు.శాసనసభా సంప్రదాయాల పట్ల,,స్పీకరు పట్ల ఏ మాత్రం గౌరవభావం లేకుండా వారు వ్యవహరిస్తున్నారన్నారు.సభలో నేడు స్కిల్‌డెవలప్‌మెంట్ స్కామ్ స్వల్పకాలిక చర్చ జరుగుతుంటే గందరగోళం ఏమిటనీ మండిపడ్డారు.ప్రశ్నోత్తరాల సమయానికి కుడా అడ్డుతగులుతున్నారన్నారు.ఇదేంత వరకు సమంజసం ఆలోచించండి.తనను ఎందుకు అనుచితంగా చూస్తున్నారంటూ ఆయన వారిని ప్రశ్నించారు.ఈ దశలో నలుగురికి మంచి చెప్పాల్సిన పెద్దమనిషి గోరంట్ల బుచ్చయ్య చౌదరికుడా సభలో అనుచితంగా వ్యవహరించడం సరికాదని అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు.ఈ పరిణామాల నడుమ టీడీపీ సభ్యులందరు బయటకు వెళ్తూ తాము ఈ సెషనంతా సమావేశాలను బహిష్కరిస్తున్నట్లు వెల్లడించారు. అంతకు ముందు సభలో టీడీపీ సభ్యుల ప్రవర్తనపై అధికార పార్టీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి మాట్లాడుతూ బాలకృష్ణకు మెంటల్,చంద్రబాబు సీట్లో ఇవాళ బాలకృష్ణ కూర్చున్నారు.పైనుంచి ఎన్టీఆర్‌చూసి సంతోషపడి ఉంటారన్నారు.మానసికంగా సమస్యలున్న బాలకృష్ణను సభలోకి రానిస్తే మనల్ని గన్తో కాల్చినా కేసులుండవనా న్నరు.మాజీ మం త్రి కన్నబాబు మాట్లాడుతూ చంద్రబాబును జైల్లోకి దోమలను పంపి చంపేందుకు కుట్ర జరుగుతుందని టీడీపీ నేత ఒకరు అడ్డగోలుగా ప్రచారం చేస్తున్నారన్నారు. చంద్రబాబుపై బయోవెపన్స్‌ను కుడా పురమాయిసు్తరంటూ ఓ అడ్డగోలు కథ అల్లుతున్నారన్నారు. చంద్రబాబు విజనరీ కాదు.ప్రిజనరీ అన్నారు.ఇప్పటి వరకు ఈ కేసులో 10మందిని అరెస్ట్ చేసారన్నారు. ఏడుగురు నిందితులు బెయిల్‌పై బయటకు వచ్చారు.బెయిల్ మీద వచ్చిన సుమన్‌బోస్ బాబుకు మద్దతు పలకడం విడ్డూర మన్నారు.17మంది వాంగ్మూలాలను మెజిస్ట్రేట్ ముందు రికార్డు చేసారు.గొప్ప నాయకుడిలా చంద్రబాబు ఫోజులిస్తున్నారన్నారు.దమ్ము ధైర్యం ఉంటే టీడీపీ సభ్యులు చర్చకు రావాలని వ్యవసాయశాఖ మంత్రి కాకా ణి గోవర్ధన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో చంద్రబాబు అనే సైకో పాలన ఎప్పుడోపోయిందని మంత్రి జోగిరమేష్ వ్యాఖ్యానించారు.ఇక రెండవ రోజు తెలుగుదేశం సభ్యులు ప్రదర్శనగా అసెంబ్లీకి వచ్చారు.

**శాసనమండలిలోను టీడీపీ సభ్యుల ఆందోళన:** శాసనమండలి సమావేశాలు రెండవ రోజు శుక్రవారం ఉదయం 10గంటల ప్రాంతంలో ఆరంభమయ్యాయి. మండలి చంద్రబాబు అరెస్ట్‌పై వాయిదా తీర్మానంను టీడీపీ సభ్యులు మండల చైర్మన్ మోషెన్ రాజుకు అందజేశారు.జాబ్ కాలెండర్‌పై పీడీఎఫ్ ఎంఎల్‌సీలు వాయిదా తీర్మానం అందచేసారు.వాయిదా తీర్మానాలను చైర్మన్ తిరస్కరించారు.ఈ దశలో టీడీపీ సభ్యులు చైర్మన్ పొడియం దగ్గర చంద్రబాబుపై వాయిదా తీర్మానానికి పట్టుబట్టారు.

# డ్రా డేట్స్.. డ్యూ డేట్స్

## డబుల్‌బెడ్ ఇళ్ల కేటాయింపుల్లో బిఆర్ఎస్ నేతల అడ్డగోలు అక్రమాలు

### బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్




బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్దిదారులను ఎంపిక చేసేందుకు నిర్వహించిన డ్రా డేట్స్, డ్యూడేట్స్‌గా మారాయని మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్ అన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్ల కేటాయింపుల్లో బిఆర్ఎస్ నాయకులు అడ్డగోలుగా అక్రమాలుగా పాల్పడ్డారని తెలిపారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో అధికార ప్రతినిధి కట్టా సుధాకర్, మాజీ శాసనసభ్యులు, బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, కార్యవర్గ సభ్యులు శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడారు. గత తొమ్మిదిన్నరేళ్లుగా బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలను నమ్మించి మోసం చేస్తూ పబ్బం గడుపుకుంటోందన్నారు. డబుల్ బెం రూం ఇండ్ల నిర్మాణంలో కేంద్ర వాటా లేదని, నిధుల్విడం లేదంటూ గతంలో అసెంబ్లీ, ఎన్నికల సమయంలో కెసిఆర్ దుష్ప్రచారం చేసి ప్రజలను తప్పుదోవ పట్టించారన్నారు. రాష్ట్ర డబుల్ బెడ్ రూం ఇండ్ల పట్టల పంపిణీ డ్రామా నడుస్తోందన్నారు. ఇండ్లు కేటాయింపు కోసం లబ్ధిదారుల ఎంపిక అక్రమాల పుట్టగా మారిందన్నారు. పారదర్శకత లేకుండా పోయిందన్నారు. నియోజకవర్గాల్లో డబుల్ బెడ్ రూ ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలన జరగలేదని, దీనిపై తాము స్వయంగా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నాటి అర్బన్ డెవలప్‌మెంట్ మంత్రిగా ఉన్న వెంకయ్యనాయుడు సహకారంతో జంట నగరాల్లో డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మానానికి శ్రీకారం చుట్టాం అన్నారు. ఆ ఇండ్లు తప్ప ఈ ప్రభుత్వం కొత్తగా నిర్మించిది లేదన్నారు. నిరుపేదలకు, సొంత ఇల్లు లేని వారికి ఇండ్లు దక్కలేదు, ప్రగతి భవన్ డైరక్షన్ ప్రకారం ఇండ్లు పంపిణీ జరిగిందన్నారు. దరఖాస్తుదారుల లిస్టు ఏ ప్రభుత్వ కార్యాలయాల్లో లేవని, దరఖాస్తుల పరిశీలన తరువాత అర్హత కోల్పోయిన దరఖాస్తుల వివరాలు లేవన్నారు. ఇండ్ల పట్టాల పంపిణీపైన కేంద్రం నిధులు ఇవ్వకపోతే ప్రధానమంత్రి ఆవాస్ యోజనలోగో రాష్ట్ర ప్రభుత్వం పెట్టేది కాదన్నారు. లబ్దిదారులను ఎంపిక చేసేందుకు చేసిన డ్రా డేట్స్, బిఆర్ఎస్ నాయకుల డ్యూ డేట్స్‌గా మారాయన్నారు. రెండుమూడు రోజుల్లో ఆధారాలతో సహా గవర్నర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ప్రపంచదేశాలు భారత కీర్తిని, మోడి నాయకత్వాన్ని మెచ్చుకుంటుంటే, రాష్ట్రంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందన్నారు.

# సాహితీ కన్‌స్ట్రక్షన్‌కు రూ.10.74 కోట్లు, మంత్రి డెవలపర్స్‌కు రూ.6.50 కోట్ల జరిమానా

### నిబంధనలు ఉల్లంఘించిన రెండు స్థిరాస్తి సంస్థలకు తెలంగాణ రెరా భారీగా జరిమానా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 22:** నిబంధనలు ఉల్లంఘించిన రెండు స్థిరాస్తి సంస్థలకు తెలంగాణ రెరా భారీగా జరిమానా విధించింది. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టడం,తప్పుడు సమాచారం అందజేసి నిర్మాణాలు చేపట్టడంపై అపరాధ రుసుం విధించినట్లు రెరా వెల్లడించింది. సాహితీ కన్‌స్ట్రక్షన్ సంస్థకు రూ.10.74 కోట్ల జరిమానా విధించింది. గచ్చిబౌలిలో రెరా అనుమతి లేకుండా పనులు చేపట్టినందుకు జరిమానా విధించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మంత్రి డెవలపర్స్‌కు రెరా అధికారులు రూ.6.50 కోట్ల జరిమానా విధించారు. జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు సమీపంలో ప్రాజెక్టుపై జరిమానా విధించినట్లు తెలిపారు.

### ఐబిపిఎస్ ఉద్యోగాల పరీక్షలకు సిద్ధమయ్యే

# ఎస్టీ, ఎస్సీ, బిసి విద్యార్థులకు గిరిజన శాఖ ఉచిత శిక్షణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 22:** ఐబిపిఎస్(పిఓస్,క్లర్క్) ఉద్యోగాలకు నిర్వహించే పరీక్షలకు సిద్ధమయ్యే తెలంగాణ రాష్ట్ర ఎస్టీ,ఎస్సీ,బీసీ అభ్యర్థులకు అవసరమయ్యే శిక్షణను ఇచ్చేందుకు తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ సిద్ధమైంది. ఈ మేరకు 60 రోజుల పాటు ఉచితంగా శిక్షణ ఇచ్చేందుకుగాను పిఈటిసి హైదరాబాద్‌లో ఏర్పాట్లు చేయడమైందని తెలిపారు. ఎస్టీ,ఎస్సీ,బీసీ అభ్యర్థుల డిగ్రీ ఆధారంగా ఎస్టీ-75,ఎస్సీ-15,బీసీ-10మ చొప్పున 100 మంది అభ్యర్థులకు అక్టోబర్ 16 నుంచి శిక్షణ ఇవ్వనున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ తెలిపారు. శిక్షణ పొందుటకు ఆన్‌లైన్‌లో వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులు కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తులు సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 3 వరకు స్వీకరించనున్నారు. రిజర్వేషన్ ప్రాతిపదికన శిక్షణకై అభ్యర్థులు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకునే తెలంగాణ అభ్యర్థులు కుటుంబ వార్షిక ఆదాయం రూ.3లక్షలు దాటకూడదని తెలిపారు. మరిన్ని వివరాలకు ఆఫీస్ కార్యాలయంలోని 040-27540104 నెంబర్‌కు ఫోన్ చేసి ఉదయం 10-30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల లోపు సంప్రదించాలని ఆయన సూచించారు.

# పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల హారీశ్వర్‌రెడ్డి కన్నుమూత



హారీశ్వర్‌రెడ్డి (ఫైల్)

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** రాజకీయ కురువృద్ధుడు, పరిగి సీనియర్ మాజీ ఎమ్మెల్యే కొప్పుల హారీశ్వర్‌రెడ్డి (80) శుక్రవారం రాత్రి కన్ను మూశారు. పరిగిలోని తన నివాసంలో కార్డియాక్ అరెస్టుకు గురైన ఆయన తుదిశ్వాస విడిచారని బంధువులు తెలిపారు. పరిగి నియోజకవర్గంలో 1985, 1994, 1999, 2004, 2009 అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నుంచి పోటీ చేసి గెలుపొందిన ఆయన 2014లో తెరాస తరపున పోటీ చేసి ఓటమి చెందారు. 2018లో ఆయన తనయుడు కొప్పుల మహేశ్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న ఆయన గతంలో డిప్యూటీ స్పీకర్ గా, ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా సేవలు అందించారు. 2001లో కేసీఆర్ డిప్యూటీ స్పీకర్ పదవికి రాజీనామా చేసి టీఆర్ఎస్ స్థాపించడంతో ఆయన స్థానాన్ని కొప్పుల చేత భర్తీ చేయించారు.

# బిఆర్ఎస్ సిట్టింగ్‌ఎమ్మెల్యే రాజయ్యకు రైతు సమన్వయ సమితి చైర్మన్, ముత్తిరెడ్డికి ఆర్టీసి చైర్మన్ పదవి

### అసంతృప్తులను ఓదార్చేందుకు

### సిఎం కెసిఆర్ రాజీ ఫార్ములా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 22:** స్టేషన్‌ఘన్‌పూర్ బిఆర్ఎస్ టికెట్ సిట్టింగ్ ఎమ్మెల్యే రాజయ్యకు దక్కలేదు. ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి దక్కింది. జనగాం టిక్కెట్ సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి దక్కేలా లేదు. అక్కడ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి టిక్కెట్ ఇచ్చేందుకు పార్టీ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. రాజయ్యను, కడియం శ్రీహరి మధ్య శుక్రవారంనాడు ప్రగతి భవన్‌కు పిలిచి మంత్రి కల్వకుంట్ల తారక రామారావు రాజీ కుదుర్చారు. కడియం శ్రీహరి గెలుపునకు సహకరిస్తానని రాజయ్య భరోసా ఇచ్చారు. స్టేషన్‌ఘన్‌పూర్, జనగామ టిక్కెట్ల సందర్భంగా అలిగిన రాజయ్యకు, ముత్తిరెడ్డిలకు నామినేటెడ్ పదవులు ఇవ్వడం ద్వారా వారిని ఓదార్చేందుకు సిఎం కెసిఆర్ రాజీ ఫార్ములా రూపొందించారని సమాచారం. ఈమేరకు రాజయ్యకు రాష్ట్ర రైతు సమన్వయ సమితి చైర్మన్ పదవిని అప్పగించనున్నారు. సిఎం కెసిఆర్ ఆదేశం మేరకు ఇప్పటి వరకు ఈ పదవిలో ఉన్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి దానిని వదులుకునేందుకు సిద్ధమయ్యారని సమాచారం. ముత్తిరెడ్డికి ఆర్టీసి చైర్మన్ పదవిని ఇవ్వనున్నారని తెలుస్తోంది. సిఎం కెసిఆర్ సూచన మేరకు ఆ పదవిలో ఉన్న బాజిరెడ్డిని గోవర్దన్ దానిని వదులుకునేందుకు సిద్ధమయ్యారని తెలుస్తోంది. కాగా, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే అభ్యర్థి మైనంపల్లి హన్మంతరావు బిఆర్ఎస్‌కు రాజీనామా చేసిన నేపథ్యంలో ఆయన స్థానంలో మంత్రి మల్లారెడ్డి అల్లుడు మర్రి రాజశేఖర్‌రెడ్డికి బిఆర్ఎస్ టికెట్ ఖరారు చేసేందుకు సిఎం సిద్ధమయ్యారని సమాచారం. ఆయన 2019 లోక్‌సభ ఎన్నికల్లో స్థానికంగా బిఆర్ఎస్ తరపున పోటీ చేసి ఓడిపోయారు.

# 'టైగర్ నాగేశ్వరరావు' మ్యాసియెస్ట్ సాంగ్

పాన్ఇండియా చిత్రం టైగర్ నాగేశ్వరరావు టీజర్ మాస్ మహారాజా రవితేజ పాత్రను పరిచయం చేయగా, ట్రైలర్ మనలినన అతిపెద్ద గజదొంగ వరల్డ్‌కి తీసుకెళ్లింది.. ఫస్ట్ సింగిల్ ఏక్ ధమ్ రొమాంటిక్ సైడ్ చూపించింది. ఇపుడు విడుదలైన సెకండ్ సింగిల్ వీడు.. టైగర్ పాత్రను వివరిస్తోంది.. జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందించారు.. ఆస్కార్ విజేత చంద్రబోస్ లిరిక్స్ రాశారు. విజువల్స్ టాప్ క్లాస్‌గా ఉన్నాయి.. లిరికల్ వీడియోను బట్టి చూస్తే రవితేజ కనికరం లేని



గజదొంగగా నటించారని , ఎవరైనా తన దారికి అడ్డువస్తే వదిలిపెట్టరని తెలుస్తోంది.. దర్శకుడు వంశీ మ్యాసియెస్ట్ అవతార్‌లో పాత్రను ప్రెజెంట్ చేశారు..రవితేజ ఇలాంటి ఫెరోషియస్ పాత్రలో చూడటం అభిమానులకే పండగే.. ఈ క్రేజీ పాన్ఇండియా సినిమాను వరుసగా పాన్ఇండియా బ్లాక్‌బస్టర్స్ అందించిన నిర్మాత అభిషేక్ అగర్వాల్ అభిషేక్‌అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్‌పై గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. నూపూర్‌సనన్, గాయత్రి భరద్వాజ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. దసరా కానుకగా ఈచిత్రం అక్టోబర్ 20న విడుదల కానుంది.



న్యూ ఫొటోషూట్: జాన్వీకపూర్

# శివరాజ్‌కుమార్ 'ఘోస్ట్' సాంగ్

కన్నడ హీరో శివరాజ్‌కుమార్ హీరోగా హై ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్‌గా పాన్ఇండియా స్థాయిలో రూపొందు తున్న చిత్రం ఘోస్ట్.. దర్శకుడు శ్రీని ఈచిత్రాన్ని యాక్షన్ ఫీస్ట్‌గా తెరకెక్కిస్తున్నారు.. ప్రముఖ రాజకీయనాయకులు, నిర్మాత సందేశ్ నాగరాజ్ తన సందేశ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. అక్టోబర్ 19న దసరా కానుకగా కన్నడ, తెలుగు,



హిందీ, మలయాళ భాషల్లో భారీస్థాయిలో విడుదలకు సిద్ధమైంది.. ఈచిత్రం నుంచి ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్ మ్యూజిక్ లిరిక్ వీడియోను విడుదల చేశారు.. అర్జున్ జన్యకంపోజ్ చేసిన ఈ హై ఓల్టేజ్ సాంగ్‌లో కన్నడ, తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో ఉన్న లిరిక్స్ ఆకట్టుకుంటున్నాయి. చెన్నై లయోలా కాలేజీలో అభిమానుల సమక్షంలోఈపాటను విడుదల చేశారు.. శివరాజ్‌కుమార్ పవర్‌ఫుల్ స్క్రీన్‌ప్రెజెన్స్‌తోపాటు మేకింగ్ గ్లింప్స్‌తోకూడిన లిరిక్ వీడియో చిత్రంపైఅంచనాలు మరింత పెంచేలా ఉంది. అనుపమ్‌ఖేర్, జయరామ్, ప్రశాంత్ నారాయణ్, అర్చన జాయిన్, సత్య ప్రకాష్, దత్తన్న ప్రధాన పాత్రల్లోకన్పిస్తారు. దసరా కానుకగా అక్టోబర్ 19న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# 'నేనేనా' కు అనూహ్య స్పందన



క్రేజీ హీరోయిన్ రెజీనా కసాండ్ర.. ప్రస్తుతం ఆపిల్ ట్రీ స్టూడియోస్ ప్రొడక్షన్‌లో నేనేనా.. అనే సినిమా చేస్తున్నారు. కార్తీక్ రాజు దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రంలో అక్షర గౌడ, ఆలీ ఖాన్, జైప్రకాష్ నటిస్తు న్నారు.. శ్యామ్‌సిఎస్ సంగీతం అందిస్తున్నారు. జాంబిరెడ్డి సినిమా తో మంచి హిట్ అందుకున్న ఆపిల్ ట్రీ స్టూడియోస్ ప్రొడ క్షన్స్‌పై ఈచిత్రం తెరకెక్కింది.. ఆగస్టు 25న ప్రపంచ వ్యాప్తం గా గ్రాండ్‌గా విడుదలై సూపర్ హిట్ టాక్ అందుకుం ది.. ఈసినిమా విభిన్నంగా మంచి కంటెంట్‌తో ఎవరూ ఊహించని థ్రిల్లర్ డ్రామాగా ఉంటుంది.. తాజా గా ఈసినిమా ఓటిటి ప్లాట్‌ఫామ్ 'ఆహా'లో స్ట్రీమింగ్ అవుతోం ది.. ఓటిటిలో ఎవరూ ఊహించని అనూహ్య స్పందన వస్తోంది.. దీంతో యూనిట్ సంతోషం వ్యక్తం చేసింది.

# 'యానిమల్' నుంచి అనీల్‌కపూర్ ఫస్ట్‌లుక్

బాలీవుడ్ స్టార్ రణబీర్‌కపూర్ హీరోగా, సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వం వహిస్తున్న మాస్టర్‌పీస్ 'యానిమల్'.. ప్రేక్షకులు ఎంతగానోఎదురుచూస్తునాననరు..ఈచిత్రం ఎక్స యిటింగ్ టీజర్ ఈనెల 28న విడుదల కానుంది.. ఇటీవల విడుదలచేసిన టీజర్ అనౌన్స్‌మెంట్ పోస్టర్ ఈచినరతంలో రణబీర్ కపూర్ పాత్ర ఎంత పవర్‌ఫుల్‌గా ఇంటెన్స్‌గా ఉంటుందో సూచించింది.. తాజాగా కీలకపాత్రలో కన్పించనున్న సీనియర్ స్టార్ హీరోఅనిల్ కపూర్ ఫస్ట్‌లుక్‌ను విడుదలచేశారు.. బల్బీర్ సింగ్‌గా అనిల్‌కపూర్ ఫస్ట్‌లుక్ టెర్రిఫిక్‌గా ఉంది. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లోఅతని ఛాతిపై బ్యాండేజ్‌నుకూడ గమనించవచ్చు.. ఈ గ్రాండ్ వెంచర్ వెనుక ప్రముఖ నిర్మాత భూషణ్ కుమార్ ఉన్నారు. రష్మిక మందన్న, బాబీ డియోల్, త్రిప్తిడిమ్రీ. ఈ సినిమాటిక్ మాస్టర్ పీస్‌లోఉంది. ఈచిత్రాన్ని భూషణ్ కుమార్, క్రిషన్ కుమార్‌ల టిసిరీస్ ,మురాద్ ఖేతాని సినీ1 స్టూడియోస్, ప్రణయ్ రెడ్డి వంగా భద్రకాళి పిక్చర్స్ నిర్మించాయి.. ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా డిసెంబర్1న హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది.



# హ్యాపీగా ఉంది: నవీన్ పోలిశెట్టి

యంగ్ హీరో నవీన్ పోలిశెట్టి తాజాగా 'మిస్‌శెట్టి-మిస్టర్ పోలిశెట్టి'తో హ్యాట్రిక్ సూపర్‌హిట్ అందుకున్నారు. అనుష్కశెట్టితో ఆయన కలిసి నటించిన ఈచిత్రం క్లీన్‌ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా విశేష స్పందన అందుకుంటోంది..ఈ నేపథ్యంలో తనకు ఈచిత్రంతో సక్సెస్ అందు కున్న ఆయన మీడియాతో మాట్లాడారు. ఈచిత్రం విడులదయ్యాక వస్తున్నఆదరణ చూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. అన్ని సెంటర్లలోనూ మంచి కలెక్షన్లు రాబట్టుకుం టోందన్నారు. మేంచేసిన మంచి ప్రయత్నాన్ని ఆదరించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు అని తెలిపారు. ఇండస్ట్రీనుంచి ప్రముఖులెందరో ఈచిత్రాన్ని అభినందిస్తూ ఆశీర్వదిస్తున్నారని తెలిపారు. మెగాస్టార్ చిరంజీవిగారు సినిమా చూసి రివ్యూ ఇచ్చారన్నారు. మాతో రెండు గంటలసేపు మాట్లాడరని తెలిపారు. ఆ తర్వాత మహేష్‌బాబు, రవితేజ, రాజమౌళి, చరణ్, సమంత వంటి వార్లు బాగా రియాక్ట్ అయ్యా రన్నారు. ఇప్పటి దాకా నాకు దక్కిన మూడు సక్సెస్‌ఫుల్ మూవీస్ ఒక్కొక్కటీ నా కెరీర్‌కు ఒక్కో రకంగా హెల్ప్‌చేశాయన్నారు.. అన్ని భాషల్లోనూ తనకుఫేవరేట్ యాక్టర్లు ఉన్నారన్నారు. ప్రస్తుతం మూడు సినిమాల్లో నటిస్తున్నానని తెలిపారు.



# అవినాష్ 'ప్రీవెడ్డింగ్ ప్రసాద్' ప్రారంభం

డెక్కన్ టీమ్ వర్క్స్ బ్యానర్‌పై నభీషేక్ నిర్మాణంలో ప్రొడక్షన్ నెం3గా రూపొందుతున్న యూనిక్ ఎంటర్‌టైనర్ ప్రీవెడ్డింగ్ ప్రసాద్..శుక్రవారం పూజాకార్యక్రమాలతో ప్రారంభమైంది.. అవినాష్ ఈచిత్రంతో హీరోగాపరిచయం అవుతున్నారు..రాకేష్ దుబాసి దర్శకత్వంవహిస్తున్నారు. ఈచిత్రంలో సాయికుమార్ ప్రధాన పాత్రలోనటిస్తున్నారు. తొలి సన్నివేశానికి ప్రముఖ దర్శకుడు ఏ.కోదండరామిరెడ్డి క్లాప్ ఇచ్చారు. కోన వెంకట్ కెమెరా స్విచ్చాన్‌చేశారు.. కోదండరామిరెడ్డి, కోన



వెంకట్, సాయి కుమార్ మేకర్స్‌కు స్క్రిప్టును అందజేశారు. చిత్ర దర్శకుడు రాకేష్ దుబాసితొలి సన్నివేశానికి స్వయంగా దర్శకత్వం వహించారు. దర్శకుడు సాయి రాజేష్ సినిమా టైటిల్‌లోగోను లాంచ్ చేశారు. దర్శకుడు వీరభద్రం చౌదరి, నిర్మాత బెక్కం వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో నభిషేక్, వీరభద్రంచౌదరి, అవినాష్, దర్శకుడు రాకేష్‌తదితరులు మాట్లాడారు

# 'కుమారి శ్రీమతి' ట్రైలర్ రిలీజ్

ఓటిటి స్పేస్‌లో హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ కోసం ఎదురుచూస్తున్నారా?.. అయితే స్వప్న సినిమా నిర్మాణంలో అమెజాన్ ప్రైమ్ సిరీస్ కుమారి శ్రీమతి పర్ఫెక్ట్ చాయిస్ అవుతుందనే చెప్పాలి.. అవార్డ్ విన్నింగ్ హీరోయిన్ నిత్యామీనన్ ఈసిరీస్‌లో ప్రధాన పాత్రలో నటిస్తున్నారు.. మోషన్ పోస్టర్‌తోపాట టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.. శుక్రవార నాచురల్ స్టార్ నాని 'కుమారి శ్రీమతి' ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ట్రైలర్‌నుచూస్తుంటే... కుమారి శ్రీమతి తన జీవితంలో ఒక బలమైన ఆశయం కోసం ప్రయత్నించే ధైర్యసాహసాలు కలిగిన మహిళ ప్రయాణంగా తెలుస్తోంది.. జీవితంలో విజయవంతం కావాలనే తన బలమైన ఆశయాన్ని నెరవేర్చుకునే ప్రక్రియలో ఆమె తన కుటుంబం, గ్రామంలోని పడికట్టు ఆలోచనలకు బ్రేక్ చేస్తుంది.. ఇందులో నిత్యామీనన్ ఈ తరానికి చెందిన ఆధునిక మహిళా కన్పించింది. ఆమె నటనచాలా అద్భుతంగా ఉంది.. గౌతమి, నరేష్, తాళ్లూరి రామేశ్వరి, మురళీమోహన్, ప్రణీత పట్నాయక్, తిరువీర్ ప్రముఖ నటీనటులు ఈ సిరీస్‌లో కీలక పాత్రల్లో కన్పించనున్నారు.



అవసరాల శ్రీనివాస్ ఈ వెబ్‌సిరీస్‌కు స్క్రీన్‌ప్లే, డైలాగులుఅందించారు.. గోమటేష్ ఉపా ధ్యాయే దర్శకత్వం వహించారు. 7 ఎపిసోడ్స్‌ల సిరీస్‌గా రూపొందుతోంది.. తెలుగు,తమిళ, మలయాళ, హిందీ భాషల్లో ఈనెల 28న ప్రైమ్‌వీడియో ఓటిటిలో ప్రసారం కానుంది.

# 'నిదురించు జహాపన'

సూపర్ హిట్ చిత్రాల్లో పాపులర్ చైల్డ్ ఆర్టిస్టుగా నటించిన ఆనంద్ వర్ధన్ ఇపుడు హీరోగా పరిచయం అవుతున్నారు.. ఆయన హీరోగా ప్రసన్నకుమార్ దేవరపల్లి దర్శకత్వంలో ఆర్ ఎంటర్‌టైన్‌మెంట్స్, శ్రీజ మూవీ మేకర్స్ బ్యానర్లపై సామ్.జి.వంశీ కృష్ణవర్మ నిర్మిస్తున్న యూనిక్ ఎంటర్‌టైనర్ 'నిదురించు జహాపన'.. నవమి గయాక్, రోష్ని సాహోతా హీరోయిన్లుగా నటిస్తు



న్నారు. ఇప్పటికే విడుదలైన ఈచిత్రం పోస్టర్‌కు మంచిస్పందన వచినచంది.. తాజాగా మేకర్స్ మ్యూజికల్ జర్నీని స్టార్ట్‌చేశారు.. ఈచిత్రం ఫస్ట్ సింగిల్ హైలెస్సో హైలెస్సా. పాటను తెలంగాణ మంత్రి మల్లారెడ్డి లాంచ్ చేశారు..ఒక అందమైన ప్రేమకథని తెలియజేసే లవ్లీ మెలొడీగా ఈ పాటను స్వరపరిచారు అనూప్‌రూబెన్స్... విజువల్స్ చాల బాగున్నాయి.. రామరాజు, పోసాని కృష్ణమురళి కీలకపాత్రల్లో నటిస్తున్నారు.



# 'తంతిరం' రెడీ

ఇపుడు చిన్న సినిమా, పెద్దసినిమా అని లేకుండా కంటెంట్ ఉంటే చాలు కలకలం సృష్టిస్తున్నాయి.. ఈ క్రమంలోనే రూపొందిన సినిమానే తంతిరం..తాజాగా ఈసినిమా ట్రైలర్ విడుదలైంది.. దీనికి అద్భుతమైన స్పందన వస్తోంది.. హారర్ అంశాలతో కూడిన కుటుంబ కథా చిత్రంగా భార్య,భర్తల మధ్య ఒక ఆత్మ ప్రవేశిస్తే, వారి దాంపత్య జీవితం ఎలా అనేది ఒక అందమైన ప్రేమకథతో తెరకెక్కిన సైకలాజికల్ థ్రిల్లర్ ఇది.. ఆద్యంతం ఉత్కంఠభరితంగా రక్తికట్టిస్తుంది.. థ్రిల్లింగ్ కాన్సెప్ట్‌తో నవతరం నటీనటులతో తీసిన సినిమా ఇది. కంటెంట్ మాత్రమే నమ్మిన నిర్మాత ఈసినిమా కోసం ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా సినిమా బండి బ్యానర్‌పై తెరకెక్కిస్తున్నారు. సెన్సార్ పూర్తి చేసుకుని యుబైఎ సర్టిఫికెట్అందుకుంది.. పాన్ఇండియా స్థాయిలో అయిదు భాషల్లో విడుదల అవుతున్న ఈచిత్రాన్ని రిలయెన్స్ సంస్థ గ్రాండ్‌గా అక్టోబర్ 6న రిలీజ్ చేయటానికి సిద్ధమైంది.

# 'దేఖో ముంబై..'అంటున్న రూల్స్ రంజన్

ప్రముఖ నిర్మాత ఎఎం రత్నం సమర్పణలో స్టార్‌లైట్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై దివ్యాంగ్ లవానియా, మురళీకృష్ణ వేమూరి నిర్మిసునతన్న చిత్రం రూల్స్‌రంజన్.. కిరణ్‌అబ్బవరం, నేహాశెట్టి జంటగా నటిస్తున్నారు. ఈచిత్రానికి రత్నం కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. రింకు కుక్రెజ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. అమ్రిష్ గణేష్ సంగీతం అందిస్తున్నారు. తాజాగా ఈచిత్రం నుంచి నాలుగోపాటను విడుదల చేశారు. దేఖో ముంబై.. అంటూ సాగే ఈ పాట లిరికల్ వీడియో మాస్ మహారాజా రవితేజ చేతుల మీదుగా ఆవిష్కరించారు. పాట బాగుందని, యూనిట్‌ను అభినందించారు.. ఈచిత్రం మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ముంబై నగరాన్ని పరిచయం చేస్తూ సాగింది. పూర్తి వినోదాత్మకంగా ఈచిత్రం రూపొందుతోంది.. అక్టోబర్6న థియేటర్లలోభారీస్థాయిలో విడుదల చేయనున్నారు కుటుంబ ప్రేక్షకులు మెచ్చేలా ఉంటుందని మేకర్స్ తెలిపారు.





# నవరాత్రుల్లో పిల్లలు చలాకీగా..

పిల్లలు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూసే గణేశ్ చతుర్థి వేడుకలు జరుగుతున్నాయి. రోజూ తీరిక లేకుండా గడిపేసే వారిని ఈ తొమ్మిది రోజులూ ఈ కార్యక్రమాల్లో పాలు పంచుకునేలా చేయడం వల్ల కొత్త విషయాలెన్నో తెలుసుకోగలరు. సామాజిక చొరవా అలవడుతుంది అదెలాగంటే..

❖ఇంట్లో మీరు వినాయకుడి ప్రతిమను కొనేటప్పుడూ, లేదా తయారు చేసేటప్పుడు పిల్లల అభిప్రాయాలకు విలువ ఇవ్వండి. గణేశ మండపం అలంకరణలోనూ పాలు పంచుకోనివ్వండి. వీలైతే వారినే నిచ్చనట్లుగా తీర్చిదిద్దమనండి. ఇది వారిలో సృజనాత్మకతనూ, బాధ్యతలనీ అలవాటు చేస్తుంది.

❖ మీ అపార్ట్‌మెంట్‌లోనో, కమ్యూనిటీలోనో నవరాత్రుల వేడుకను ఘనంగా చేస్తున్నారా? అయితే, అంతా పూర్తయ్యాక పిల్లలకు చిన్న చిన్న గణపయ్య కథలు చెప్పండి. అందులోని నీతిని వివరించండి. వీలైతే వారూ చెప్పేలా ప్రోత్సహించండి. చివరి రోజు వీటి నుంచి ప్రశ్నలు అడుగుతామని చెప్పండి. సమాధానాలు చెప్పివారికి చిన్నచిన్న కానుకలు ఇవ్వండి. ఇలా చేయడం వల్ల వారి జ్ఞాపకశక్తి మెరుగు పడుతుంది. పబ్లిక్ స్పీకింగ్ అలవడుతుంది.

❖ చిన్న పిల్లలు కదా వాళ్లేం చేస్తారు అనుకోవద్దు. తోటివారితో కలిసి వచ్చిన వారికి ప్రసాదాలు పంచడం, నీళ్ల పోసివ్వడం, ఇంటింటికి వెళ్లి పెద్దల్ని పూజ సమయానికి పిలుచుకురావడం వంటి పనులు చేయమని ప్రోత్సహించండి. దీనివల్ల బయట ఏం జరుగుతుందో, నలుగురితోనూ ఎలా ఉండాలో వంటివన్నీ తెలుసుకోగలుగుతారు.

❖ పండగల నుంచి మంచిని నేర్చుకోవాలి. నైతిక విలువల్ని అలవరుచుకోవాలి. అందుకే, వాటిని ఈ పిల్లల ఒంటపట్టించుకునేలా ఈ తొమ్మిది రోజుల్లో ఓ రోజుని సేవాకార్యక్రాలకు నిధులు పాత దుస్తులు, వస్తువులు వంటివి సేకరించేందుకు కేటాయించుకోండి. అన్నదాని చేయనివ్వండి దీనివల్ల సేవాగుణం అలవడుతుంది. ఇతరుల కష్టాలు అర్థమవుతాయి.

❖ ఆటలంటే ఇష్టపడని పిల్లలెవరుంటారు. అందుకే, ఈ సమయాన్ని చిన్నారులకు మంచి స్నేహబంధాన్ని అలవరిచే ఆటలకు ప్రాధాన్యం ఇవ్వండి. ఆ స్నేహాలు వారిలో బిడియాన్నీ, భయాల్నీ, దూరం చేస్తాయి. పండగను సంతోషంగా గడిపే ఉత్సాహాన్నిస్తాయి. ❏

# విద్యార్థులకు జీవిత కర్తవ్యాన్ని బోధిస్తూ..

**అమ్మలా పొదువుకుని అక్షరాలు దిద్దిస్తారామె. పాఠాలను కథలా చెప్పి ఊకొట్టిస్తారు. పేద పిల్లల ఆర్థిక స్థితిని అర్థం చేసుకుని.. వారి చదువులకు ఊతమిస్తున్నారు. క్రమశిక్షణ అలవరుస్తూ విద్యార్థులకు జీవిత కర్తవ్యాన్ని బోధిస్తున్నారు. అందుకే ఈ పంతులమ్మ అందరికీ ఆదర్శమయ్యారు. తాజాగా జాతీయ ఉత్తమ ఉపాధ్యా యురాలిగా ఎంపికయ్యారు. ఆమే మంచిర్యాల జిల్లా రెబ్బనపల్లి మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నూగూరి అర్చన.**

కేవలం పాఠాలు చెప్పి పనైపోయిందనుకునేవారే కాదు. పాఠశాల అభివృద్ధికి, పిల్లల భవిష్యత్తుకి బంగారు బాటలు వేసేందుకు నిరంతరం తపించే కొందరు టీచర్లూ ఉంటారు. వారిలో అర్చన కూడా ఒకరు. ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక .. అన్న కాళోజీ మాటలు నాకెంతో స్ఫూర్తి అనే ఆమె.. పిల్లలకు పాఠాలు చెప్పడంతోనే నా పని పూర్తయ్యింది అనుకోను. వారి అనుమానలను గమనించుకుంటా, వ్యవహారశైలిపై కూడా ఓ కన్ను వేస్తా. క్రమశిక్షణ అలవరుచుకునేలా దగ్గరుండి అడుగులు వేయిస్తా అని చెబుతారు. అందుకేనేమో, పదేళ్ల కిందట రెబ్బనపల్లి మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా అర్చన బాధ్యతలు తీసుకునే సమయానికి 34 మందిగా ఉన్న విద్యార్థుల సంఖ్య ప్రస్తుతం 270కి చేరుకుంది. ఈ స్థాయికి చేరడానికి ఎన్నో ఆటంకాలను ఎదుర్కొన్నారామె. సరిపడా వసతులు లేక ఇబ్బందులు పడుతున్న సమయంలో దాతల సహకారం కోరారు. ఎన్ఆర్ఐ రాజేంద్రపసాద్‌తో పాటు మరికొంతమంది సహకారంతో అవసరమైన బెంచీలు, కంప్యూటర్లూ, రక్షిత మంచినీరు, గ్రంథాలయం వంటివి ఏర్పాటు చేశారు. విద్యార్థులున్నా ఉపాధ్యాయుల కొరత ఏర్పడింది.





దాంతో నలుగురు విద్యా వాలంటీర్లను నియమించారు. వారిలో ఇద్దరికి గ్రామస్థులు జీతమిస్తుంటే, మరో ఇద్దరికి ఆమె సొంత డబ్బులను ఇస్తూ పాఠాలు చెప్పిస్తున్నారు. దీంతో ఈ బడి ఓ గాడిన పడింది. ప్రస్తుతం ఇక్కడికి చుట్టు పక్కల ఉన్న ఎనిమిది గ్రామాలకు చెందిన చిన్నారులు వచ్చి చదువుకోగలుగుతున్నారు. కొవిడ్ సమయంలో పిల్లలు బడికి రాలేక చదువుల్లో వెనకబడతారని.. రెండు మూడు రోజులకు ఆయా ఊళ్లకు వెళ్లి స్టడీ మెటీరియల్ ఇచ్చి వచ్చేవారు. పల్లెకో వాలంటీర్‌ని నియమించి పాఠాలు బోధించేవారు. ఇవన్నీ పిల్లల్లో పురోగతికి కారణమయ్యాయి.

**వినూత్నంగా....** సాధారణ బోధనకు భిన్నంగా పిల్లలు ఎప్పటికీ పాఠాలను మరిచిపోకుండా వీడియోలు, చిత్రాలూ, ప్రజెంటేషన్ల ద్వారా బోధిస్తూ వారికి ఆసక్తిని పెంచుతారు. కథల రూపంలో కొత్త విషయాలెన్నో నేర్పిస్తారు. క్షేత్ర పర్యటనలు, ప్రయోగాలతో. విద్యార్థుల్లో ఉత్సుకతను పెంచుతున్నారు. ఇప్పటికే ఈ సేవలను గుర్తించి జిల్లా, రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా పురస్కారాన్ని అందుకున్న అర్చన తాజాగా జాతీయ స్థాయిలోనూ గుర్తింపు పొందారు. మా గురువు పర్వతి సత్యనారాయణ స్ఫూర్తితో ఉపాధ్యాయ వృత్తిలో అడుగుపెట్టా. ఈ అవార్డు నా బాధ్యతను మరింత పెంచింది. మరెంతో మంది విద్యార్థులకు దారి చూపే ప్రోత్సాహాన్నిచ్చింది అంటారామె. ❏

# మెడలో ముత్యాల గణపతి

విజయాలను
ఇచ్చే గణేశుడి ప్రతిమను సెంటిమెంట్‌గా
భావించేవారంతా ఇప్పుడు ఆ
రూపుని ఆభరణాల్లో చేర్చుకుని ఆరాధిస్తున్నారు.
ముత్యాలు, పచ్చలు, పగడాలు, బంగారు పూసలు..
ఒకటేమిటి ఏ నగలోనైనా ఇట్టే ఒదిగిపోతోంది.
వీటిని ధరించిన వారిఅందాన్ని రెట్టింపు చేస్తోంది.
అలాంటి డిజైన్లే ఇవన్నీ..
















# ఆరోగ్య భాగ్యం

# పిల్లల్లో ఆకలి- 2





డాక్టర్. కె.ఉమాదేవి,
తిరుపతి

**హోమియో చికిత్స:**

కాల్కేరియాఫాస్: తిగిన పాలు కక్కడం, రక్తహీనత, కృశించిపోయి చిరాకుతో కాళ్ళు, చేతులు లాగుతుండే పిల్లలకిది మంచి మందు.

**ఆర్స్ ఆల్బ్ :** కాలి ఉండదు. నీరసం, దాహం ఎక్కువ, తిన్నది జీర్ణం కాక విరేచనంలో వెళ్ళిపోతుంది. బలవంతంగా పెడితే వాంతి అవుతుంది. ఆహారం సహించదు. ఆహారం పేరు చెబితేనే వికారం అవుతుంది.

**కాల్కేరియా కార్బ్:** పిల్లలు బొద్దుగా ఉన్నా ఆకలి సరిగా ఉండదు. పాలు జీర్ణం కాక వాంతి చేసుకుంటారు. చల్లటి ఆహారం, ఐస్‌క్రీమ్స్ ఇష్టం. తింటే కడుపునొప్పి, జలుబు, టాన్సిల్స్‌వాపు, మలబద్ధకం వస్తుంది.

**పల్సటిల్లా :** జింక్‌ఫుడ్, నూనె పదార్థాలు, ఐస్‌క్రీమ్స్, బిర్యానీలు తింటే జీర్ణం గాక విరేచనాలు కావడం, అజార్తి చేయడం ఆకలి లేకపోవడం ఉంటుంది. నాలుక మీద మందం ఉంటుంది.

**బైరాటాకార్బ్:** తిన్న తర్వాత పొట్ట ముందుకు పొడుచుకొని వచ్చినట్లుండి నడి విరుచుకొని నడుస్తారు. తరుచు జలుబు, గొంతు నొప్పి, జలుబు, గ్రంధులవాపుతో కోలుకోకుండా సరిగా తినక చిక్కిపోతుంటే ఈ మందు వాడుకోవచ్చు.

**కేమోమిల్లా :** కోపం, చిరాకు ఏమిచ్చినా తినరు. ఊరికే ఏడుస్తుంటారు. దంతాలు వచ్చే సమయంలో ఆకలి ఉండక విరేచనాలవుతాయి. పొట్ట ఉబ్బరం, నరాల బలహీనత ఉండి వ్యాధి చిన్నదైనా నీరసించిపోతారు.

**లైకోపొడియా :** కొంచెం తినగానే పొట్ట నిండినట్లుంటుంది. చిప్స్ జింక్‌ఫుడ్, తీపి పదార్థాలు తింటే గ్యాస్ ట్రబుల్, మలబద్ధకం ఉంటుంది. పిల్లలు సన్నగా ఉండి నీరసంగా ఉంటారు. లివర్ ప్రాబ్లమ్స్ వల్ల అజీర్తి, ఆకలి ఉండక కుషించిపోయి ఉంటారు.

**ఆంటి వెరానియం క్రూడమ్:** దీర్ఘ వ్యాధుల వల్ల ఆకలి ఉండదు జీర్ణశక్తి తక్కువ. నాలుక మీద తెల్లటి పూత, త్రేన్పులుంటాయి. తిన్న తర్వాత బాధలు ఎక్కువవుతాయి. పులుపు ఇష్టం నీరసంగా డోకులు, విరేచనాలతో బాదపడే మొండి తనం ఉన్న పిల్లలకిది మంచి మందు.

ఇవేగాక లక్షణాల్ని బట్టి, ఆల్‌పాల్‌ఫా , సల్ఫర్, ఆర్జెంటం నైట్రికం, నేట్రంమూర్, సోరినం, సైలీగియా మందుల్ని వాడుకోవచ్చు. ❏

# కంటి ఒత్తిడికి దూరంగా..



ఈ రోజుల్లో మహిళలకు మల్టీటాస్కింగ్ తప్పడం లేదు. పిని ఒత్తిడి, టివిలు, ఫోనులను ఎక్కువగా చూడటం, ఉద్యోగం చేసేవారైతే కంప్యూటర్ స్క్రీన్‌ల ముందు గంటల తరబడి కూర్చోవటం వల్ల నేత్ర సంబంధిత సమస్యలు పెరిగిపోతున్నాయి. తలనొప్పి, నీరు కారటం, ఎర్రబడటం, పొడిబారడం వంటి ఇబ్బందులు తలెత్తుతుంటాయి. ఇలాంటి పరిస్థితిని అధిగమించడానికి ఈ చిట్కాలు పాటించి చూడండి..

**మర్దనా:** చేతులను బాగా శుభ్రం చేసుకొని, రెండు వేళ్లతో నెమ్మదిగా మర్దన చేసుకోవాలి. ఇది కళ్లకు రక్తప్రసరణను అందించడమే కాదు, కండరాలకు సాంత్వన కలిగిస్తుంది.

**చల్లటి నీళ్లతో :** కళ్లు బాగా ఒత్తిడికి గురైనప్పుడు చల్లటి నీటితో కడిగి చూడండి. రక్త ప్రసరణ మెరుగై, తక్షణ ఉపశమనం కూడా లభిస్తుంది. కళ్ల కింద వాపుని తగ్గించడానికి ఐస్‌ముక్కలు చక్కగా ఉపయోగపడతాయి.


**విశ్రాంతి ...** ఇంట్లో, ఆఫీసులో రోజంతా పనులు చేసేసరికే సమయం సరిపోతుంది. ఆరేడు గంటల నిద్ర సమయం దొరకడం లేదంటారు చాలామంది. ఇతర పనుల ప్రణాళికతో పాటు నిద్రకూ కచ్చితమైన సమయం ఉండాల్సిందే. అప్పుడే కళ్లకు విశ్రాంతి దొరుకుతుంది. ఇక, నయనాలు ఆరోగ్యంగా ఉండాలంటే క్యారెట్, గుడ్లు, చేపలు, బాదం, ఆకుకూరల్ని తరచూ తీసుకోవాలి. ❏

**రెప్పలకు వ్యాయామం :** సాధారణంగా నిమిషానికి 20సార్లు కళ్లు మూసి తెరవాలి. కానీ, కంప్యూటర్ ముందు పని చేసేటప్పుడు, ఇంట్లో టివి చూస్తున్నప్పుడూ కేవలం 7 సార్లు మాత్రమే రెప్పలను మూస్తుంటామంటున్నాయి అధ్యనాలు. తేమని కోల్పోకుండా ఉండాలన్నా, కళ్లు పొడిబారకూడదన్నా.. ప్రతి ఐదు సెకన్లకు ఒకసారి రెప్పలను ఆడిస్తూ కసరత్తు చేస్తే సరి.

# తిరుమల శ్రీవారి వైభవం!

ఆధ్యాత్మికం

సకల కోటి భక్త జనావళికి తిరుమల తిరుపతి శ్రీవారి ఆలయదర్శనం మహా పుణ్యప్రదం. ఏడు కొండలలోనెలొకని వున్న పరమ పవిత్ర ఆలయం తిరుపతి తిరుమల శ్రీవారి ఆలయం. అందరికీ నిత్యం కనిపించే బంగారు గోపురం ఒక అపురూపం ఏడు కొండల స్వామి వారి దర్శనం ఒక మహాభాగ్యంగా ప్రతీ ఒక్కరూ భావించాలి. సప్తగిరి వాసుని లీలలు మరుపురానివి. తిరుపతి తిరుమల పవిత్ర క్షేత్రం ప్రపంచ స్థాయిలో గొప్ప పుణ్యక్షేత్రం. ఈ ఆలయానికి ప్రతి నిత్యం అనేకమంది భక్తులు దర్శించుకోవడానికి విశేషంగా విచ్చేస్తారు. నిత్య కళ్యాణం పచ్చ తోరణంగా విలసిల్లే తిరుపతి తిరుమల శ్రీవారి ఆలయం మహావైభవం వర్ణింపశక్యం కానిది. ప్రతి రోజూ మధ్యాహ్నం 12 గంటల నుండి 1 గంట వరకూ ఎస్వీబిసి ఛానెల్ కళ్యాణోత్సవం అందరూ తిలకించడం పుణ్యప్రదం కన్నుల పండుగగా జరిగే ఈ కళ్యాణ ఉత్సవం ప్రతీ రోజూ తిరుమలలో జరుగుతుంది. ప్రతినెలా తిరుపతి దేవస్థానం వారు ప్రముఖ భారతీయ భాషలలో 'సప్తగిరి' ఆధ్యాత్మిక మాసపత్రిక ప్రచురిస్తున్నారు. హిందూ ధార్మిక సంస్కృతి కళా వికాసం కోసం కృషి చేసే ఈ పత్రిక అందరూ చదవదగ్గది. టిటిడి వారు చేస్తున్న సేవా కార్యక్రమాలలో అనేకమందికి లబ్ది చేకూరుతోంది. తిరుమల శ్రీవారి వైభవం ప్రతి నిత్యం మనకు కనిపిస్తుంది. ఏడు కొండల వాడి దర్శనం కోసం ఎందరో భక్తులు కోట్లాది మంది తిరుమలకు రావడం విశేషం. తెల్లవారు జామునే శ్రీవారి దర్శనం ప్రారంభం అవుతుంది. 'కో' అని అనిపిలిస్తే 'ఆ' అని పలికే కలియుగ దైవం తిరుమల శ్రీవారు కోటాను కోట్ల భక్తుల కొంగు బంగారం, అయిన కలియుగ దైవం శ్రీవెంకటేశ్వర స్వామి వారికి వందనం! అభివందనం!



**- ఎల్. ప్రఫుల్ల చంద్ర**

# గుడ్డుతో బాదం బర్ఫీ



**కావలసినవి :** గుడ్లు-7, పంచదార, కోవా-250 గ్రాముల చొప్పున, ఏలకుల పొడి, కుంకుమ పువ్వు, బటర్-4 టేబుల్ స్పూన్లు (కరిగించాలి), బాదం-40పై (మిక్సీలో పొడి చేసుకోవాలి), నెయ్యి-కొద్దిగా

**తయారీ విధానమిలా:** ముందుగా గుడ్లను మిక్సీలో పగలగొట్టి వేసుకుని.. బాగా మిక్సీ పట్టుకోవాలి. అందులో పంచదార, కోవా, ఏలకుల పొడి, కుంకుమ పువ్వు, కరిగించిన బటర్, బాదం పొడి అన్నీ ఒకదాని తర్వాత ఒకటి వేసుకుని బాగా మిక్సీ పట్టుకోవాలి. అనంతరం బౌల్ తీసుకుని.. దాని అడుగున బాగా నెయ్యి రాసి.. గుడ్లు-పంచదార మిశ్రమం వేసుకుని.. ఓవెన్‌లో పెట్టుకోవాలి, సుమారు 170 డిగ్రీల సెల్సియస్‌లో 45 నిమిషాల పాటు బేక్ చేసుకోవాలి. నచ్చిన షేప్‌లో కట్ చేసుకుని మీ అభిరుచిని బట్టి డ్రై ఫ్రైట్స్‌తో గార్నిష్ చేసుకుని సర్వ్ చేసుకుంటే సరిపోతుంది. ❏

# వన్డే వరల్డ్‌కప్‌కు పాక్ జట్టు రెడీ




**కరాచి:** ప్రపంచకప్ ఆడే టీమ్‌ను పాకిస్థాన్‌బోర్డుప్రకటించింది ఆసియాకప్ ఆడిన టీమ్‌లో పలు మార్పులు చేసిన బోర్డు ప్రపంచకప్ టీమ్‌ను కొంత సవరించింది. ఆసియాకప్‌లో భారత్, శ్రీలంకచేతిలో ఓడిన పాకిస్థాన్ ఫైనల్‌చేరకుండానే ఇంటిదారిపట్టింది. ఈక్రమంలో ప్రపంచకప్‌లోకూడా ఇదే టీమ్ ఆడుతుందా అన్న ప్రశ్నలు వచ్చాయి. పాకిస్థాన్ చీఫ్ సెలక్టర్ ఇంజమామ్ ఉల్ హక్ అనేక కసరత్తులుచేసి పాక్ జట్టుపై నిర్ణయం ప్రకటించారు. గాయపడిన యంగ్‌పేసర్ నసీమ్‌షాను పక్కనపెట్టారు. ఆతని స్థానంలో వెటరన్ పేసర్ హాసన్ ఆలీని పిసిబి ఎంపికచేసింది. పాకిస్థాన్ 15 మంది బృందంతోపాటు అదనంగా ముగ్గురుట్రావెలింగ్ రిజర్వులనుప్రకటించింది. ఈ ముగ్గురుకూడా జట్టుతోపాటు ప్రపంచకప్‌కోసం భారత్‌కు ప్రయాణం అవుతారు. నసీమ్‌మా ప్రధానబౌలర్ ఆతడు గాయపడటం దురదృష్టమని హాసన్ నయిన్, ఇహ్‌సనుల్లాలు కూడా గాయాలతో ఉన్నారని, లంక ప్రీమియర్‌లీగ్‌సహా ఆతడు ఆడిన ప్రతిచోటా హాసన్ ఆలీ రాణించినట్లుచెప్పాడు. పాక్ తరపున బడా టోర్నీల్లో బాగానే ఆడినట్లు ఇంజమామ్ చెప్పాడు. నసీమ్‌కు గాయం కావడంతో కొత్త బంతితో బౌలింగ్‌చేసే బౌలర్ అవసరమని కొత్తబంతితోనేకాకుండా పాతబంతితో కూడి హాసన్ ఆలీ రాణిస్తాడనిందువల్లనే ఎంపికచేసినట్లు తెలిపాడు.

ఇక జట్టులో ఫకర్‌జమాన్, ఇమామ్ ఉల్ హక్, అబ్దుల్లా షఫీఖ్, బాబర్ ఆజమ్, మహ్మద్ రిజ్వాన్, సౌద్‌షకీల్, ఇఫ్తికర్ అహ్మద్; సల్మాన్ ఆఘా, షాదాబ్‌ఖాన్, ఉసామా మిర్, మహ్మద్:నవాజ్, షహీన్‌షా ఆఫ్రిది,హారిస్ రవూఫ్, మహ్మద్ వసీం జూనియర్, హాసన్ ఆలీలు ఉంటారు. రిజర్వులుగా మహ్మద్ హ్యారిస్, అబ్రార్ అహ్మద్, జమాన్‌ఖాన్‌లు ఎంపికయ్యారు.




# అండర్20 రెజ్లింగ్‌లో అంతిమ్ పంఘాల్ సంచలనం

**బెల్‌గ్రేడ్:** భారత్‌కు చెందిన మహిళా టీనేజ్ రెజ్లర్ అంతిమ్ పంఘాల్ సంచలనం నమోదుచేసింది. హరియాణాకు చెందిన 19 ఏళ్ల అంతిమ్ ప్రపంచ సీనియర్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యపతకం సాధించింది. 53కిలోల మహిళల విభాగం కాంస్యపతక బౌట్‌లో అండర్20 డబుల్‌ప్రపంచ ఛాంపియన్, అంతిమ్ 16-6 పాయింట్ల తేడాతోప్రపంచ మూడోర్యాంకర్ యూరోపియన్ ఛాంపియన్ ఎమ్మాజోనా డెనిస్ మాల్మ్‌గ్రెన్‌పై విజయం సాధించింది. ఈ గెలుపుతో అంతిమ్ వచ్చే ఏడాది జరిగే పారిస్ ఒలింపిక్స్‌కు కూడా అర్హత సాధించింది. భారత్ రెజ్లింగ్ సమాఖ్యపై నిషేధం కొనసాగుతున్న నేపత్యంలో ఈమెగా టోర్నీలో భారతరెజ్లర్లు యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ పతాకంపై పోటీపడుతున్నారు. అంతిమ్ 2022, 2023 ప్రపంచ అండర్20 ఛాంపియన్‌షిప్‌లో 53 కిలోల విభాగంలో స్వర్ణం సాధించింది. 2023 ఆసియా సీనియర్‌ఛాంపియన్‌షిప్‌లో రజతం కూడా సాధించింది.

# వరల్డ్ కప్ ప్రైజ్ మనీ రూ.83 కోట్లు




**న్యూఢిల్లీ:** వన్డే వరల్డ్‌కప్ 2023 ప్రైజ్‌మనీ వివరాలను ఐసిసి శుక్రవారం ప్రకటించింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఐసిసి ఈసారి భారీ ప్రైజ్‌మనీని ప్రకటించింది. మొత్తంప్రైజ్‌మనీ రికార్డుస్థాయిలో పది మిలియన్ యుఎస్ డాలర్లుగా నిర్ణయించారు. ఇండియన్ కరెన్సీలో ఈ మనీ విలువ సుమారు 83 కోట్లు. 82 కోట్ల 93 లక్షల 57వేల 500 రూపాయలుగా ఉంది. ఈ ప్రైజ్‌మనీని విజేత, రన్నరప్, సెమీఫైనలిస్టులు,గ్రూప్‌స్టేజ్‌లో విరమించిన జట్లమధ్య విభజిస్తారు. ప్రపంచకప్ విజేతకు 40 లక్షల యుఎస్ డాలర్లు అందుతాయి. 33కోట్ల 17 లక్షల 8వేల రూపాయలువస్తుంది. రన్నరప్‌కు 20 లక్షల యుఎస్ డాలర్లు 16 కోట్ల 58 లక్షల 54 వేలరూపాయలుగా ఉంది. సెమీఫైనలిస్టులకు 8 లక్షల యుఎస్ డాలర్లు అంటే ఆరుకోట్ల 63 లక్షల 43వేల 600 రూపాయలుగా ఉంటుంది.

గ్రూప్‌స్టేజిలో విరమించినజట్లకు లక్ష యుఎస్ డాలర్లు అంటే 82 లక్షల 92 వేల 950 రూపాయలుగా ఉంది. గ్రూప్‌స్టేజిలో మ్యాచ్ గెలిచిన జట్టుకు 40 వేల యుఎస్ డాలర్లు 33 లక్షల 17 వేల 668 రూపాయలుగా ప్రైజ్‌మనీ అందుతుంది. ఇక ఐసిసి వన్డేప్రపంచకప్ భారత్ వేదికగా పది నగరాల్లోని స్టేడియాల్లోప్రారంభం అవుతోంది. ఇంగ్లండ్, గత రన్నరప్ మ్యాచ్ న్యూజిలాండ్ జట్ల మ్యాచ్‌తోటోర్నీ ప్రారంభం అవుతుంది. ఈటోర్నీలో భారత్ తొలిమ్యాచ్8వ తేదీ ఆస్ట్రేలియాతో ఆడుతుంది. టీమిండియా తన ప్రత్యర్థి పాక్‌ను 14వ తేదీ గుజరాత్ మోడీస్టేడియంలో తలపడుతోంది. నవంబరు 19న జరిగే ఫైనల్‌తో మెగాటోర్నీ ముగుస్తుంది.

## ఇండోపాక్ మ్యాచ్ రోజు చుక్కలంటిన

# విమాన టిక్కెట్ ధరలు



**న్యూఢిల్లీ:** వన్డే వరల్డ్‌కప్‌లో భారత్ ప్యాక్ మ్యాచ్ పుణ్యమా అని అహ్మదాబాద్‌కువెళ్లే విమాన టికెట్లు భారీగా పెరిగిపోయాయి. నెలరోజులక్రితం టికెట్ బుక్ చేస్తే ఐదునుంచి 12వేల రూపాయలు మధ్య ఉన్న టికెట్లు ఇపుడు 84 వేలరూపాయల వరకూ పెరిగాయి. అంటే 600శాతంపెరిగినాయి. భారత్ పాక్ మ్యాచ్‌కోసం దేశం నలుమూలలనుంచి ఫ్యాన్స్ ఇక్కడకురావడమే ఇందుకు కారణం. కొన్ని రోజులక్రితం ఈ మ్యాచ్‌టికెట్లను సెకండ్ సెల్లింగ్‌లో సేల్‌చేస్తే ఏకంగా రూ.57 లక్షల ధరపలికింది. ఇదంతా గమనించిన నిపుణులు ఈఒక్క మ్యాచ్ అహ్మదాబాద్ హోటల్స్ తదితరరంగాలు ఎంతో వృద్ధిచెందుతాయని అంటున్నారు. మ్యాచ్ రోజుల్లో అహ్మదాబాద్‌కు రానుపోను విమాన సర్వీసులు మరిన్ని కేటాయిస్తే ఈసమస్యలు రావని అంటున్నారు. ట్రావెల్‌కంపెనీలు ఎలాంటి నిర్ణ యాలు తీసుకుంటారో చూడాలి. అలాగే అహ్మదాబాద్‌లో హోటల్ ధరలు కూడా ఆకాశాన్ని తాకుతున్నాయి. కేవలం అక్టోబరు 14వ తేదీనే ఈ మ్యాచ్ టికెట్ల ధరలు అత్యంత ఎక్కువ ఉన్నట్లు సమాచారం.

## అండర్19 ప్రపంచకప్‌కు ఐసిసి షెడ్యూల్

**న్యూఢిల్లీ:** సీనియర్ల వన్డే ప్రపంచకప్‌ముగిసిన రెండునెలల్లోనే మరో టోర్నీ అభిమానునలకోసం సిద్ధం అవుతోంది. జనవరి 13నుంచి ఫిబ్రవరి 4వరకూ అండర్19 ప్రపంచకప్ జరగనుంది. తాజాగా ఐసిసి ఈ షెడ్యూలును విడుదలచేసింది. పదిహేనో ఎడిషన్‌కు శ్రీలంక ఆతిథ్యం ఇవ్వనుంది. శ్రీలంక జింబాబ్వే జట్ల మధ్య తొలిమ్యాచ్‌తో టోర్నీ ప్రారంభం అవుతుంది. డిఫెండింగ్ ఛాంపియన్ అయిన భారత్ తొలిమ్యాచ్‌లో బంగ్లాదేశ్‌తో జనవరి14న తలపడుతుంది. మొత్తం 16 జట్లు నాలుగు గ్రూపులుగా విడిపోయి టైటిల్‌కోసం పోరాడుతున్నాయి. గ్రూప్ ఎ లో యువభారత్ ఆడుతుంది. లీగ్‌దశలో బంగ్లాదేశ్ జనవరి 14, యుఎస్ 189, ఐర్లాండ్ జనవరి 20న టీమిండియా మ్యాచ్‌లు ఉంటాయి. నాలుగుగ్రూప్‌లనుంచి టాప్‌మూడు జట్లు సూపర్‌సిక్స్‌కు అర్హత సాధిస్తాయి. మళ్లీ రెండు గ్రూపులుగా విడిపోయి తలపడతాయి. ఆయా గ్రూప్‌ల్లో తొలి రెండుస్థానాల్లో నిలిచిన నాలుగుజట్లు సెమీస్‌కు చేరుకుంటాయి. ఆ తర్వాత ఫైనల్‌కుచేరే జట్లేవో తేలతాయి.

# ఆరోప్లేస్‌లో సూర్యే సరైనోడు

## - రాహుల్‌ద్రవిడ్



**ముంబయి:** వన్డే వరల్డ్‌కప్‌లో సూర్య కుమార్‌యాదవ్‌కు చోటు దక్కింది. వన్డేల్లో పెద్దగా రాణించని సూర్యను ఎంపికచేయడంపై సర్వత్రా విమర్శలు వచ్చాయి. ఆతనికంటే సంజూశాంసన్‌కు మెరుగైన రికార్డు ఉందని నెటిజన్లు సెలక్టర్లపై మండిపడుతున్నారు. ఈ క్రమంలోనే సూర్యనుతప్పించి సంజూను తీసుకోవాలన్న డిమాండ్ వచ్చింది. ఆసీస్‌తో వన్డేకు ముందు మీడియాతో రాహుల్‌ద్రవిడ్ మాట్లాడుతూ సూర్యపై చేసిన విమర్శలు తిప్పికొట్టాడు. ఆరోస్థానానికి సూర్య ఒక్కడే సరైనోడు అని అన్నాడు. ప్రపంచకప్‌లో చోటుపై సూర్య దిగులుపడాల్సిన అవసరం లేదు. ఇప్పటికే జట్టును ఎంపికచేసాం. అందులో సూర్య ఉన్నాడు. ఆతనికి పూర్తిగా మద్దతిస్తాం. టి20ల్లో ఆతని సత్తా అందరికి తెలుసునని, వన్డేల్లో ఆరోప్లేస్‌లో సూర్య బ్యాటింగ్ చేస్తాడని, ఒంటిచేత్తో మ్యాచ్ గెలిపిస్తాడని అన్నాడు. అందుకే ఆతడికి మద్దతిస్తున్నామని, ఆసీస్‌తో వన్డే సిరీస్‌ల్లో కూడా ఆతడు సత్తా చాటతాడనే ఆశిస్తున్నట్లు రాహుల్‌ద్రావిడ్ అన్నాడు. ద్రవిడ్ వ్యాఖ్యలతో ఇక సంజుకు చోటులేదన్న అంశం స్పష్టం అయింది. ఎస్కేవై ఇప్పటివరకూ 28 వన్డేల్లో 24.41 సగటుతో 537 పరుగులుచేసాడు. సంజూశాంసన్ 13 వన్డేల్లో 55.71 సగటుతో 390 పరుగులు చేసాడు. ఇందుకు మూడు అర్థశతకాలున్నాయి.

# సూచీలకు తప్పని నష్టాలు

**ముంబై, సెప్టెంబరు 22:** ఉదయం బుల్స్ జోరుతో తేరుకున్నట్లు కనిపించినా దేశీయ స్టాక్ మార్కెట్లలో మధ్యాహ్నానికి లాభాలు ఆవిరయ్యాయి. దీంతో వారాంతాన్ని వరుసగా నాలుగో రోజు నష్టాలతో మార్కెట్లు ముగించాయి. బెంచ్ మార్క్ సూచి సెన్సెక్స్ 221 పాయింట్లు క్షీణించి 66,009 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 68 పాయింట్లు కోల్పోయి19,674 పాయింట్ల వద్ద నిలిచింది. ఇదే క్రమంలో నిఫ్టీ బ్యాంకు సూచి చివరి క్షణాల్లో ఒడుదుడుకులతో స్వల్పంగా 12 పాయింట్లు క్షీణించగా, మిడ్‌క్యాప్ సూచి 46 పాయింట్లు కోల్పోయాయి. కొద్ది రోజులుగా విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు 12,140 కోట్ల రూపాయల విలువైన ఈక్విటీలను డంప్ చేశారు. ఎన్ఎస్ఇలో ఇండస్ ఇండ్ బ్యాంకు, మారుతి సుజుకి, ఎస్‌బిఐ, మహీంద్రా అండ్ మహీంద్రా, ఏసియన్ పెయింట్స్, టెక్ మహీంద్రా, బజాజ్ ఫిన్



సర్వ్, ఎల్అండ్‌టి, కోల్ ఇండియా, హీరో మోటార్స్, టాటా కన్జూమర్, ఎల్‌టిఐఎం, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, టిసిఎస్, యాక్సిస్ బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, కోటాక్ మహీంద్రా, నెస్లే ఇండియా, బ్రిటానియా, గ్రాసిమ్ ఇండియా వంటి కంపెనీల షేర్లు లాభాల్లో ముగిసాయి. విప్రో, డాక్టర్ రెడ్డీస్, యుపిఎల్, సిప్లా, బజాజ్ ఆటో, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, దివీస్ ల్యాబ్, ఐటిసి, సన్‌ఫార్మా, ఎస్‌బిఐ లైఫ్, టాటా మోటార్స్, బిపిసిఎల్, అదానీ పోర్ట్స్, ఒఎన్‌జిసి, ఐసిఐసిఐ బ్యాంకు, అదానీ ఎంటర్ ప్రైజెస్, భారతీ ఎయిర్‌టెల్, టైటాన్ కంపెనీల షేర్లు నష్టాల్లో ముగిసాయి.

## సంహి హోటల్స్ ఐపిఒ ర్యాలీ

**ముంబై, సెప్టెంబరు 22:** సంహి హోటల్స్ ఐపిఒ శుక్రవారం మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ కంపెనీ షేర్లు 3.61 శాతం ప్రీమియం ధరకు బిఎస్ఇలో రూ.130.55 వద్ద జాబితా చేయబడ్డాయి. ఆ తర్వాత మరింతగా లాభపడి ఇంట్రాడేలో గరిష్టస్థాయి రూ.133కి చేరాయి. ఇదే క్రమంలో ఎన్ఎస్ఇలో షేరు ధర రూ.134.50 వద్ద లిస్ట్ అయ్యాయి. దీంతో లిస్టింగ్ రోజునే ఇన్వెస్టర్లు లాభాలను పొందారు. ఈ ఐపిఒ ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం సెప్టెంబరు 14-18 వరకు తెరిచి ఉంది. కంపెనీ ఒక్కోషేరును రూ.1 ఫేస్ వాల్యూతో రూ.119-126గా ప్రైస్ బ్యాంక్ నిర్ణయించింది. పెట్టుబడిదారులు కనీసం ఒక లాట్ షేర్లను కొనుగోలు చేయాలంటే కనీసం రూ.14,994 పెట్టుబడి పెట్టారు. గురు గావ్ కేంద్రంగా పనిచేస్తున్న కంపెనీ వ్యాపారాన్ని ప్రారంభించిన 13యేళ్లకు తన ఐపిఒను ప్రకటించింది. సబ్‌స్క్రిప్షన్ చివరి రోజున 5.57 రెట్లు ఐపిఒ స్పందనను పొందింది. మొదటి రోజు 0.07శాతం సబ్‌స్క్రిప్షన్ రాగా, రెండో రోజు 0.13 శాతం సబ్‌స్క్రిప్షన్ వచ్చింది. ఐపిఒ ఓపెనింగ్ చివరి రోజున అర్హత కలిగిన సంస్థాగత కొనుగోలుదారులు అత్యధిక ఆసక్తిని కనబరిచారు. చివరి రోజున ఈ విభాగం 9.18 రెట్లు సభ్యత్వాన్ని పొందింది. అలాగే యాంకర్ ఇన్వె స్టర్ల ద్వారా కంపెనీ రూ.616.55 కోట్లను సమీకరించింది. 2019లో ఐపిఒకు అనుమతులు పొందిన ప్పటికీ కంపెనీ దానిని ముందుకు తీసుకెళ్లలేదు. తాజా ఐపిఒ ద్వారా వచ్చే ఆదాయంలో 750 కోట్ల రూపాయలను రుణాల చెల్లింపులకు, కార్పొరేట్ ప్రయోజనాల కోసం వినియోగించాలని కంపెనీ నిర్ణయించింది.




## 'లక్స్ ఆఫీసులపై ఐటి దాడులు..

**ముంబై, సెప్టెంబరు 22:** దేశంలోనే అతిపెద్ద టెక్స్‌టైల్స్ అండ్ ఇన్నర్ వేర్ తయారీ కంపెనీ లక్స్‌కు చెందిన పలు ప్రాంతాల్లో ఆదాయపు పన్ను శాఖ అధికారులు దాడులు చేశారు. ఈ క్రమంలో పశ్చిమ బెంగాల్, తమిళనాడు, ఢిల్లీ కార్యాలయాలు, తయారీ ప్లాంట్లపై ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. కోల్‌కతా కేంద్రంగా పనిచేస్తున్న కంపెనీ ప్రమోటర్ల ఇళ్లపై కూడా ఐటి దాడులు కొనసాగాయి. రూ.200 కోట్ల మేర పన్ను ఎగవేత జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వార్తలతో కంపెనీ షేర్లు మార్కెట్లో 3శాతానికిపైగా క్షీణించి రూ.1,465.75 వద్ద ఎన్ఎస్ఇలో కొనసాగుతోంది. యేడాది వ్యవధిలో 20శాతానికిపైగా స్టాక్ పడిపోయింది. ఈ కంపెనీని ముందుగా బిస్వనాథ్ హోసీరీ మిల్స్ అని పిలిచేవారు. ఇది దేశంలోని ప్రముఖ లోదుస్తుల తయారీ సంస్థగా గుర్తింపు పొందింది. వ్యాపారంలో ఒత్తిడి కారణంగా లక్స్ కంపెనీ లాభాలపై ప్రభావం పడింది. జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో గత యేడాదితో పోలిస్తే లాభం 57 శాతం మేర పడిపోయింది. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో కంపెనీ నికర లాభం యేడాది ప్రాతిపదికన 57శాతం తగ్గి రూ.44 కోట్లకు చేరుకుంది. అదే కాలంలో కంపెనీకి వచ్చే ఆదాయం 23శాతం పెరిగి రూ.715 కోట్లకు చేరుకుంది. లక్స్ ఇండస్ట్రీస్ ఇన్నర్‌వేర్, హోజరీ సంబంధిత దుస్తుల ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్ వ్యాపారంలో నిమగ్నమై ఉంది. లక్స్ కోజీ, లక్స్ వీనస్, లక్స్ కాట్స్ వూల్ వంటి వివిధ బ్రాండ్ పేర్లతో లోదుస్తులు, చొక్కాలు, బ్రీఫ్‌లు, థర్మల్ వేర్ వంటి అనేకరకాల ఉత్పత్తులను కంపెనీ విక్రయిస్తోంది.



# గ్లెన్ మార్క్‌లో నిర్మా 75% వాటా

**ముంబై, సెప్టెంబరు 22:** రుణభారంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్లెన్ మార్క్ కీలక నిర్ణయం తీసుకుంది. తన ఫార్మా విభాగం గ్లెన్ మార్క్ లైఫ్ సైన్సెస్‌లో 75 శాతం వాటాను నిర్మాకు విక్రయించింది. ఈ డీల్ విలువ 5,651 కోట్లు కాగా, డాక్టర్ కర్సన్ భాయ్ పటేల్ స్థాపించిన నిర్మా గ్రూప్ దీని ద్వారా ఎపిఐ విభాగంలోకి ప్రవేశించింది. ఈ మొత్తాన్ని తన రుణాల తిరిగి చెల్లింపునకు గ్లెన్ మార్క్ ఉపయోగించనుంది. ఈ డీల్ తర్వాత గ్లెన్ మార్క్ లైఫ్ సైన్సెస్‌లో తన మాతృసంస్థ గ్లెన్ మార్క్ ఫార్మా 7.84 శాతం వాటా కలిగి ఉంటుంది. దాదాపు 7,500 కోట్ల ఎంటర్ ప్రైజ్ విలువతో ఒప్పందం కుదరగా, సెబి నిబంధనల ప్రకారం పబ్లిక్ షేర్ హోల్డర్స్‌కు త్వరలోనే ఓపెన్ ఆఫర్ చేసే అవకాశం ఉంది. ఫార్మా రంగంలో మరింత ముందుకు సాగేందుకు ఈ డీల్ ఎంతగానో ఉపయోగపడుతుందని నిర్మా భావిస్తోంది.

'గ్లెన్‌మార్క్‌ను మరింత వృద్ధి పథంలో నడిపించడానికి నిర్మాతో కుదుర్చుకున్న ఈ వ్యూహాత్మక భాగస్వామ్యానికి సంతోషిస్తున్నాము. సైన్సెస్, డెర్మటాలజీ, రెస్పిరేటరీ, ఆంకాలజీ వంటి ప్రధాన చికిత్సా రంగాలపై నిరంతరం




దృష్టిపెడుతూ, లీడ్ ఆర్గనైజేషన్‌గా ఎదిగేందుకు ఈ ఒప్పందం ఎంతగానో ఉపయోగపడుతుందని భావిస్తున్నాం' అని గ్లెన్‌మార్క్ ఫార్మా చైర్మన్, ఎండి గ్లెన్ సల్దాన్హా అధికారికంగా ప్రకటించారు.

# వాణిజ్యం

### భారత్‌లో 'బ్యాటరీ స్టోరేజీ ఫ్యాక్టరీ' ఏర్పాటుకు టెస్లా ప్రయత్నాలు!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 22:** గ్లోబల్ ఎలక్ట్రిక్ వాహనాల దిగ్గజం టెస్లా భారత మార్కెట్లో సరికొత్త వ్యూహంతో రాణించాలని ప్రయత్నిస్తోంది. దీని కోసం కంపెనీ 'బ్యాటరీ స్టోరేజీ ఫ్యాక్టరీ' ని ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతోంది. ఈ మేరకు ప్రభుత్వానికి ఫ్యాక్టరీ నిర్మాణం కోసం ప్రోత్సాహకాలు కోరుతూ ప్రతిపాదనలు చేసింది. సోలార్ ప్యానెల్స్, గ్రిడ్ నుంచి విద్యుత్‌ను స్టోర్ చేసుకుని రాత్రి లేదా అంతరాయం కలిగినప్పుడు ఉపయోగించుకునే విధంగా బ్యాటరీలను వినియోగించాలని కంపెనీ భావిస్తోంది. టెస్లా ప్రతిపాదనను ప్రభుత్వం సానుకూలంగా స్పందించే అవకాశం ఉంది. అయితే ప్రోత్సాహకాలు ఉండక పోవచ్చని అధికారులు తెలిపారు. ఈ ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లుతెలిసింది. దేశంలో విద్యుత్ సరఫరాకు సంబంధించి బొగ్గు ఆధారితం కావడంతో టెస్లా పవర్‌వాల్ ప్రతిపాదనను తీసుకొచ్చింది.

# 'మహీంద్రా' రెస్సన్ ఏరోస్పేస్ మూసివేత!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 22:** మహీంద్రా అండ్ మహీంద్రా గ్రూప్‌నకు కెనడాలో అనుబంధంగా పనిచేస్తున్న 'రెస్సన్ ఏరోస్పేస్ కార్పొరేషన్' తమ కార్యకలాపాలను మూసివేసింది. ఈ విషయాన్ని ఎంఅండ్ఎం రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వెల్లడించింది. భారత్, కెనడా మధ్య దౌత్యపరమైన ఇబ్బందులు కొనసాగుతున్న తరుణంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ముంబై కేంద్రంగా పనిచేస్తున్న ఎంఅండ్ఎంకు రెస్సన్‌లో 11.18 శాతం వాటాలున్నాయి. 'రెస్సన్ ఏరోస్పేస్ కార్పొరేషన్' స్వచ్ఛందంగా తమ కార్యకలాపాలను మూసివేస్తున్నట్లు పేర్కొంటూ కెనడా కార్పొరేషన్స్‌కు దరఖాస్తు చేసుకుంది. అందుకు సెప్టెంబరు 20న ఆమోదం లభించింది. దీంతో కంపెనీ మూతపడింది. ఫలితంగా ఆ సంస్థతో తమ అనుబంధం కూడా ముగిసినట్లు ఎంఅండ్ఎం ఫైలింగ్‌లో తెలిపింది. మూసివేతకు కారణాలను మాత్రం ఎక్కడా వెల్లడించలేదు. కానీ ప్రస్తుతం ఇరుదేశాల మధ్య నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ఈ పరిణామానికి ప్రాధాన్యం ఏర్పడింది. రెస్సన్ మూసివేత వల్ల ఎంఅండ్ఎంకు 4.7 మిలియన్ కెనడా డాలర్లు లభించనున్నాయి. 'క్లాస్ సి ప్రిఫర్డ్ షేర్ల' కింద ఈ మొత్తం తమకు అందనున్నట్లు ఎంఅండ్ఎం తెలిపింది. స్టాక్ మార్కెట్లో ఎంఅండ్ఎం షేరు 1.45శాతం క్షీణించి 1,606.70 రూపాయల వద్ద స్థిరపడింది.

## ఇండియా-కెనడా ఉద్రిక్తతలతో ఆ షేర్లలో భారీ క్షీణత..

**ముంబై, సెప్టెంబరు 22:** ఖలిస్థాన్ వేర్పాటువాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యతో భారత్-కెనడా సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఆ దేశ ప్రధాని జస్టిస్ ట్రూడో ఆరోపణలను భారత్ నిర్ద్వంధంగా తోసిపుచ్చినా, పదే పదే అవే నిందలు వేస్తూ మన సహనాన్ని పరీక్షిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఇండియన్ స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడుదుడుకులకు లోనవుతున్నాయి. దౌత్య సంబంధాలు తీవ్రంగా క్షీణించిన ప్రస్తుత సమయంలో ఇరు దేశ మార్కెట్లలో ఇన్వెస్ట్ చేసిన పెట్టుబడిదారులు ఆందోళన చెందుతున్నారు. కెనడా పెన్షన్ ప్లాన్ ఇన్వెస్ట్‌మెంట్ బోర్డ్, కెనడా పెన్షన్ ప్లాన్‌లు మన మార్కెట్ల లో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టాయి. అక్కో, జొమాటో, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు సహా ఐటి దిగ్గజాలు ఇన్ఫోసిస్, విప్రో వంటి పలు భారతీయ సంస్థల్లో ఇన్వెస్ట్ చేశాయి. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య నెలకొన్న ప్రతిష్టంభనతో సిపిపిఐబి హోల్డ్ చేస్తున్న స్టాక్స్ వాల్యూ ఇప్పటికే దెబ్బతిన్నది. ఇండియన్ మార్కెట్లలో మొత్తం 21 బిలియన్ డాలర్లు తాము పెట్టుబడిపెట్టినట్లు యేడాది క్రితమే సిపిపిఐబి నివేదించింది. దీంతో అది ఇన్వెస్ట్‌చేసిన ఇండస్‌టవర్స్, నైకా,జొమాటో, పేటిఎం, డెల్లి వరీ షేర్లు నష్టాల్లో ట్రేడయ్యాయి.



## టెక్ కంపెనీలకు వీసా సమస్యలు

**ముంబై, సెప్టెంబరు 22:** భారత ఐటి కంపెనీలకు అమెరికా వ్యాపారం చాలా కీలకమైనదని తెలిసిందే. అయితే ఇండియా నుంచి అవసరమైన సిబ్బందిని తీసుకురావడంలో అనేక సవాళ్లు ఉన్నాయి. ట్రంప్ హయాంలో భారతీయులకు ఎక్కువగా వీసాల నిరాకరణ జరిగిన విషయం విదితమే. ఈ క్రమంలో దిగ్గజ టెక్ కంపెనీలైన టిసిఎస్, ఇన్ఫోసిస్, విప్రోలు తమ వ్యాపార విస్తరణకు కెనడాను కేంద్రంగా ఎంచుకున్నాయి. ఈ యేడాది జులైలో ఇన్ఫోసిస్ ఉత్తర అమెరికా అనుబంధ సంస్థ ఇన్ఫోసిస్ పబ్లిక్ సర్వీసెస్ కెనడాలో ఐపిఎస్ కెనడా ఐఎన్‌సి అనే అనుబంధ సంస్థను సృష్టించింది. డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌పై దృష్టిసారించి కెనడాలో ఉన్న కంపెనీలకు సేవలను అందించాలని ప్లాన్‌చేసింది. దీని కోసం 2024 నాటికి 8వేల మందిని నియమించుకోవాలని భావించింది

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Sy.No. 195-E, Edulapuram, Khammam- 507003. Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. RNI No.APTEL/2002/10685